
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు : ఓరుగంటి మల్లిక్    విడిప్రతి : రూ. 15/-

మే 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-





13 సం॥రాల " యజ్ఞోపవీతం " సేవలకు గుర్తింపుగా
మద్రాస్ తెలుగు బ్రాహ్మణ మహాసభ వారు ఇచ్చిన
" విశిష్ట పురస్కారం "




మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



మయూర్
టాయ్‌క్లీన్
45-00 రూ॥
ఉచితం




శ్రీ దుర్ముఖినామ సం॥ర ఉగాది మహోత్సవం సందర్భముగా
కుమారి సహనా గారికి " అభినయ కళా ప్రవీణ ", బ్రహ్మశ్రీ సుసర్ల కుటుంబశాస్త్రి గారికి " వేద విద్యా ప్రవీణ "
కుమారి ప్రియంవద గారికి " సమాచార ప్రచార ప్రవీణ ", శ్రీ ఓరుగంటి మల్లిక్ గారికి " సమాజ సేవా రత్న "
శ్రీ గరిమెళ్ళ బాలక్రిష్ణ ప్రసాద్ గారికి " గాన కళా ప్రవీణ " బిరుదులని
మద్రాస్ తెలుగు బ్రాహ్మణ మహాసభ వారు తమిళనాడు ప్రభుత్వ అడ్వకేట్ జనరల్
శ్రీ A.L. సోమయాజి గారి చేతుల మీదుగా ఇచ్చి సత్కరించిన దృశ్యం.

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**

**3సం॥లకు రు. 580/-**

**5సం॥లకు రు. 950/-**

**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను.** S.B.I.Online A/C No:
నెం:**30186257961**For NETT BANKING
I.F.S.Code: S.B.I.N0012918
**SYNDICATE BANK.**Online A/C No:
నెం:**36673070001720,**
I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.
**డి.డి.లు యజ్ఞోపవీతం,**మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి
2.హిందుత్వం
3.ఆస్తికత్వం
4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ
6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100


**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు** P.D.F **లేదా** COLADRA **లో చేసి లేదా** PAGEMAKER (6.5), ANU (7)**లో** C.D. **ని 20వతేదీలోగా పంపాలి.** C.D.**తో పాటు** D.D.లేదా CHEQUE **ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 14 (9) మే 2016 సంచిక : 2**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించు కోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| శుక్రమూఢము-మౌఢ్యమి గురించి- | :6 |
| యజ్ఞోపవీతంకు లభించిన పురస్కారం | |
| పాఠక దేవుళ్ళకే అంకితం | :7 |
| చెన్నైయ్ తెలుగు బ్రాహ్మణ మహాసభ కార్యక్రమాలు చూసి | |
| మన తెలుగు రాష్ట్రావారు సిగ్గుపడాలి | : 8 |
| **ధారావాహికం:** బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు | : 9 |
| అర్చకుల వృత్తి-ఇతర కులస్థులు | :10 |
| తమిళ రాష్ట్రీయులు మల్లిక్‌ను గుర్తించి గౌరవించడం | |
| మన రాష్ట్రీయులకే గర్వకారణం | :11 |
| **ధారావాహికం:** ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | :12,13 |
| మనం తెలుసుకోవలసిన విషయాలు | :14,15,16 |
| బ్రాహ్మణులందరూ చేయవలసిన అనుష్టానము-శ్రీతెలకపల్లి | :17 |
| **ధారావాహికం:** రామాయణం మళ్ళీ మళ్ళీ ఎందుకు చదవాలి?-శ్రీలక్కరాజు | :18 |
| వార్తలు | :19 |
| కాలగమనం - శ్రీఅన్నవరం సత్యనారాయణరావు | :20 |
| అమెరికాలో నెలనెలాతెలుగు వెన్నెల ఉగాది కార్యక్రమం | :21 |
| **ధారావాహికం:** పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు | :22,23 |
| బ్రాహ్మణ కార్పోరేషన్ వార్తలు | :24 |
| వార్తలు | :25 |
| హనుమాన్‌చాలీసా ఎలా పుట్టింది?ఎందుకోసం | :26 |
| కృష్ణకు గోదావరి నీటి మళ్ళింపు యొక్క ఖ్యాతికి కారకులెవరు? | :27 |
| సాంప్రదాయమా?రాజ్యాంగమా? | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| మహిళాపేజి -బ్రాహ్మణత్వం కాపాడగలిగేది బ్రాహ్మణమహిళదే! | :30 |
| వార్తలు | :31 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-పద్మపాద బయన్నకథ | :32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- ఆరోగ్య చిట్కాలు | :33 |
| మే నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| రాగిపాత్రవలన ఉపయోగం | :37 |
| ఉగాది కవిత | :38 |


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమర్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.(తొలగించాం)
శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.(తొలగించాం)
శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.
శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.
శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

**గమనిక:ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది.ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు,ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలుపంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్‌చేయ వచ్చును.**

## పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావం దనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండి కేట్ బ్యాంకు అకైంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.
**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.
**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.
**4.**పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.
**5.**సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్**9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.- సంపాదకులు.

## ఏప్రెల్ నెలలో చేర్పించిన
### యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -5 వార్షిక చందాలు.
మా ధర్మవరం ప్రతినిధి శ్రీకె.కృష్ణకిషోర్,- - 4 వార్షికచందాలు
మా విజయనగరం ప్రతినిధి- శ్రీడి.శ్రీనివాస్ ,- 3 వార్షిక చందాలు.
మా ఉండి ప్రతినిధి శ్రీ కొండూరి వెంకటసుబ్రహ్మణ్యం,- 2 వార్షిక చందాలు.
మా ఆత్మీయులు శ్రీసిహెచ్.శ్రీరామమూర్తి,ఖమ్మం- 1వార్షిక చందా.
త్రిపురాంతకం అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం- 2 వార్షిక చందాలు
వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!




ఒంగ్లాదేశ్‌లో ఐదు వేల సంవత్సరాల క్రితం నాటి మహావిష్ణువు దేవాలయం ఇటీవల సముద్రంలో వున్నట్లు బయల్పడింది.దీన్నిబట్టి 12వేల సంవత్సరాల క్రితమే సనాతన ధర్మం ప్రపంచ వ్యాప్తంగా వున్నదనడానికి ఆధారం దొరికింది.



మసీదును పగులగొడుతుంటే హిందూ దేవాలయం బయల్పడింది.

## గాయత్రి యంత్రం







# సంపాదకీయం

## అర్చకత్వానికి బ్రాహ్మణులే కానవసరం లేదట
## ఆంధ్రరాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఉవాచ

ఆంధ్రరాష్ట్రంలో మంత్రులకు దిక్కుమాలిన ఆలోచనలు వస్తూంటాయనేందుకు ఇదో ఉదాహరణ. అర్చకత్వ శిక్షణ పొందేందుకు బ్రాహ్మణులే కానక్కరలేదని, బ్రాహ్మణ ఆచార వ్యవహారాలు అవలంభిస్తే చాలట ఇది ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖామాత్యులుగా వున్న పైడికొండల మాణిక్యాలరావు ఇటీవల ఒక సభలో వెల్లడిస్తూ, తన తెలివితేటలకు ఆయనకు ఆయనే కితాబిచ్చుకుంటూ ఈ విషయాన్ని ప్రధాని మోడీకి వివరించారు. దేశవ్యాప్తంగా ఈ పద్దతిని అవలంభిస్తామని ప్రధాని చెప్పారని ఆయన వెల్లడించారు. అర్చకత్వం వంశపారంపర్యంగానూ,సాంప్రదాయబద్ధంగానూ వ్యవహరించే పద్ధతులు బహుశా మంత్రిగారు ఫోటోగ్రాఫర్ లాంటి పని అనుకుంటున్నారేమో, ఏ కులం మతం వారైనా ఫోటోలు తీయడం నేర్చుకోవడంలేదా! అలాంటిదే అర్చకత్వం కూడా అనుకుంటున్నట్లున్నది. మంత్రిగారికి వచ్చిన ఈ దిక్కుమాలిన ఆలోచన ప్రధానికి చెప్పి దేశవ్యాప్తంగా అమలు చేస్తామని,అందుకాయన అంగీకరిచారని చెప్పడం మంత్రి తెలివితేటలకు నిదర్శనమని చెప్పక తప్పదు.ఒక రాష్ట్ర మంత్రి చెప్పినదానికి తందాన అంటే తానతందాన అంటే ఆయన ప్రధాని స్థాయికి తగినట్లుగా గోచరించదు. పాపం మన మంత్రిగారే తన ఆలోచన గొప్పదని భావించి,ఆయన ప్రధానికి చెప్పడం ఆయన అంగీకరించాడని చెప్పడం అంటే ప్రజల్లో తనకు మోడీకి సన్నిహిత సంభందాలు వున్నట్లు **బిల్డప్** కోసమే అనేది తేటతెల్లమవుతుంది.


దేశంలో ఎవరు లోకువ అంటే బ్రాహ్మణులే! అన్నట్లు సాగుతున్నది. ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్రంలో.దీనిపై మన జాతీయ,రాష్ట్రనాయకులమన్నవారు ఒక్కరూ స్పంధించలేదే.వారి లెటర్ ప్యాడ్‌లకు,విజిటింగ్ కార్డులకు,సన్మానాలకు మాత్రమే డిజిగ్నేషన్‌లు కావాలి కాబోలు.

అన్యకులస్తులకు ఇచ్చినన్ని పదవులు లేవు. అర్చకులకు తగిన జీతభత్యాలు లేవు.అయినా అర్చకుల వ్యవస్థపై ఇలాంటి వారికి ఎక్కడలేని అక్కసు అనడానికి ఇది ఒక ఉదాహరణ. ఈ వృత్తికి మీరు అన్యమతస్థులను తీసుకుని వచ్చి శిక్షణ ఇచ్చినా స్వీకరించడానికి మా మాదిరి వంశ పారం,సాంప్రదాయాలనే ఆస్తులుగా భావించే **వెర్రి వెంగళప్పలు** కాదు మహాశయా? అథవా ఒకవేళ అన్యులు శిక్షణ పూర్తి చేసిన తర్వాతైనా ఈ అర్చకత్వం మాకెందుకు అని చెప్పాపెట్టకుండా ఫలాయనం చిత్తగిస్తారు మంత్రివర్యా.భగవంతుడు మీకు దేవాదాయమంత్రి పదవికి అవకాశం కల్పించాడు.ఆ అవకాశాన్ని మీ అతితెలివికి వినియోగించకుండా ఆస్థికత్వస్థితిని పెంపొందించేందుకు కృషిచేస్తే అందరూ హర్షిస్తారు.గుర్తించండి మహాప్రభూ!



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# శుక్ర మూఢం- మౌఢ్యమి



**ఏ**ప్రెల్ 30వతేదీ రాత్రి గం॥11.26ని॥లకు ప్రాగసమిత శుక్ర మూఢమి ప్రారంభమయ్యింది. ఈ శుక్రమూఢం జులై 13వతేదీ ఉదయం గం॥7.40 వరకు వుంటుంది. అనగా 75రోజులు శుక్ర తార పడమ దిక్కున ఉదయించును. దీనినే **"శుక్రమూఢము లేదా మౌఢ్యమి"** అని చెప్పుకోవచ్చునని వేదపండితులు,అవధానులు చెప్పారు. శుక్రమూఢమి కాలంలో ఎలాంటి శుభకార్యములు చేయుటకు నిషిద్ధము. అందుకే మన పెద్దలు కళ్యాణం తంతుకు ఆరునెలలు ఆగాలని తెలిపి యున్నారు. శుక్రమూఢమి ఎలా ఏర్పడుతుంది? దానివలన జరుగు అశుభ,శుభ ఫలితాలు ఏమి? అని గురువులను విచారించగా బుధుడు,శుక్రుడు భూకక్ష్యకు లోపలవుండి సూర్యుని చుట్టూ తిరుగుతూ బుధశుక్రులు భూమికంటే వేగంగా తిరుగుతూ,సూర్యుని యొక్క అవతలవైపుకి వెళ్ళినపుడు భూమిపైన వున్న మనకు గురు,శుక్రులు కనిపించరు. అట్టి సమయాన్నే బుధ హస్తంగత్వం,శుక్ర అస్తంగత్వం అంటారు**శుక్రుడు అస్తంగత్వం అయినపుడు శుక్రమూఢం అంటారు.** శుక్రుడు సూర్యుని అవతలవైపుకి వెళ్ళినపుడు ప్రాక్ అస్తంగత్వం అని శుక్రుడు సూర్యునికి భూమికి మధ్య పశ్చాదగత్వం అంటారు.మౌఢ్యకాలంలో గ్రహకిరణాలు భూమిపై ప్రసరించుటకు సూర్యుడు అడ్డంగా వుంటారు. అందువల్లమౌఢ్యకాలంలో గ్రహాలు బలహీనంగా వుంటాయి. గ్రహాలు వక్రించినపుడు కంటే అస్తంగత్వం చెందినపుడే బలహీనంగా వుంటాయి.

శుభ గ్రహమైన శుక్రునకు మౌఢ్యమి వచ్చినపుడు సమస్త శుభకార్యములు నిషిద్ధము. మౌఢ్యమిని మూఢముగా వాడుక భాషలో పిలుస్తారు. ఈ మూఢమి సమయంలో నూతన కార్యక్రమాలు చేయకూడదు. మూఢమి అంటే చీకటి. శుక్రుడు సూర్యగ్రహమునకు ముందు వెనుక 10డిగ్రీల దూరంలోపు శుక్రుడున్నట్లయితే అస్తంగత్వంకు గురి అగును. అనగా శుక్రుడు తన తేజస్సును,ప్రభావాన్ని శుభత్వాన్ని కోల్పోవును. అందువలన ఆ కాలంలో చేసే శుభకార్యములకు శుభగ్రహమైన శుక్ర బలం వుండదు. కాబట్టి **శుభ కార్యాలు చేయరాదు.** కాబట్టి నిషేద కాలముగా పరిగణించారు.అలాగే **ముఖ్యముగా పెళ్ళి చూపులు,వివాహం,నూతన వాహనం కొనుగోలు చేయరాదు.**శుక్ర మూఢ్యమి ఏర్పడినపుడు సమస్త జీవకోటి శృంగార సంబంధమైన విషయాలలో బలహీనత ఏర్పడుతుంది. వీర్య కణాలలో జీవత్వం,పటుత్వం వుండదు. ఈ మూఢమి కాలంలో ప్రసవం జరిగినపుడు శుక్ర గ్రహ, రవి గ్రహ శాంతి చేయాలి. శుక్ర దశ మహాదశ మరియు శుక్రుని అంతర్ధశ నడుస్తున్నవారు చాలా జాగ్రుతులై వుండాలి. శుక్రమూఢమి కాలంలో ప్రకృతి సంపద క్షీణిస్తుంది. సముద్రం ఆటుపోటులలో మార్పులు వుంటాయి.

శుక్ర గ్రహ పాలిట ద్వీపాలకు,ప్రదేశాలకు భూకంప ప్రమాదాలు పొంయి వుంటాయి. స్త్రీలమీద అత్యధికంగా అత్యాచారాలు జరిగే అవకాశాలు వుంటాయి. శుక్రుడు సంసార జీవితానికి శృంగార జీవితానికి కారకుడు. జాతకంలో శుక్రుడు బలహీనముగా వుంటే సంసార జీవితం సజావుగా సాగదు. ఈ జన్మకు ఇంతే అని సరిపెట్టుకోవాలి. ఇలాంటి వారు **"ఇంద్రాణి దేవి"** స్తోత్రం పారాయణం చేయండి. మూఢమి అన్ని గ్రహాలకు వున్నా గురు,శుక్ర మూఢ్యమి మాత్రమే మానవులపై ప్రభావం చూపుతుంది. ఈ మూఢమిలో జప,హెూమాది శాంతులు గ్రహశాంతికి అభిషేకాలు.గండ నక్షత్ర శాంతులు అన్ని రకాలు చేయవచ్చును.

**కత్తరి :–** కత్తరి మే నెల 4 వతేదీ నుంచి మే 29 వరకు ఉంటుంది.దీనినే వాస్తు కత్తరి అంటారు.మే 4వతేదీ మ॥ 12గం॥ 22నిముషాలకు సూర్యుడు భరణి నక్షత్రం 3వపాదం లోకి ప్రవేశించడంతో కత్తరి ప్రారంభమయ్యింది. మే 29వతేదీ ఉ॥గం॥7.13ని॥7లకు రోహిణి నక్షత్రం 2వ పాదంలోకి సూర్యుడు ప్రవేశించడంతో కత్తరి త్యాగమౌతుంది.అలాగే మే 12వతేదీనుండి 15వతేదీ వరకు అగ్నివాస్తు కత్తరి వుంటుంది. ఈ సమయంలో శంకుస్థాపనలు చేయకూడదు. కత్తరినే కత్తిరి అని కూడా అంటారు.

<u>**కత్తరి కథ:**</u> 27నక్షత్రాలు,12రాశులు ఉన్నవి. ఒక్క నక్షత్రానికి 4పాదాలు మొత్తం 27×4=108పాదాలు.12రాశులతో భాగిస్తే ఒక్కోరాశికి 9పాదాలు వస్తాయి. మొదటిది మేషం.సాధారణంగా ఒకరోజు తేడాలో ఏప్రెల్ 14నసూర్యుడు ఈ రాశిలో ప్రవేశించాడు.దీనినే సూర్యసంక్రమణం అంటారు.**తమిళలకు ఇది నూతన సంవత్సర ఆరంభం.**సూర్యుడు భరణి నక్షత్రంలో 3,4పాదాలలో ఉన్నప్పుడు డొల్లుకత్తరి అని,కృత్తికా నక్షత్రంలో వుండగా అగ్నివాస్తుకత్తరి అని అంటారు.కృత్తికా 4పాదాలలో అగ్నిలేక పెద్దకత్తరి నడిచేటప్పుడు రోహిణీ కార్తె ప్రారంభమవుతుంది. **కత్తరి అంటే కర్త+అరి=కత్తరి అని అర్ధం.**పనిచేసేవారికి శత్రువు అని అర్ధం.**ఈకత్తరి సమయంలో సుడి గాలులు,ఎండ భీభత్సం ఎక్కువగా వుంటుంది. అగ్నికత్తరి వచ్చేసరికి ఎండలు ముదిరిపోతాయి. దాంతో అగ్ని ప్రమాదాల బెడద వుంటుంది.ఇలాంటి సమయాల్లో స్వతహాగా నీటి ఎద్దడి వుంటుంది. సుడిగాలుల తాకిడికి నిర్మాణాలు పడిపోవచ్చు.అందుకే మన పెద్దలు ఆంక్షలు పెట్టారు. ఏపనులు చేయవద్దన్నారు.మే25వతేదీ నాటికి రోహిణీకార్తె వచ్చేస్తుంది.భరించలేని వేడి వుంటుంది.అందుకు ఈ15రోజులు కూడా పైన చెప్పిన పనులు వద్దన్నాడు.**

ఒక వ్యక్తిని త్వరగా అర్ధం చేసుకోకపోయినా ఫరవాలేదు.కానీ అతి త్వరగా అపార్ధం మాత్రం చేసుకోకూడదు.

# "యజ్ఞోపవీతం"కు లభించిన పురస్కారం పాఠక దేవుళ్ళకే అంకితం

**య**జ్ఞోపవీతం బ్రాహ్మణచైతన్య మాసపత్రికను గత 13సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహించడం ఈ దుర్ముఖినామ సంవత్సరం ఉగాది రోజు **"మద్రాస్‌లోని తెలుగు బ్రాహ్మణ మహాసభ"** వారు ఇచ్చిన పురస్కారం మా పాఠకుల దేవుళ్ళకే దక్కుతుంది.

గత 13సంవత్సరాల క్రితం 2పేజీలతో 0.25 పైసల ధరతో ప్రారంభించిన **"యజ్ఞోపవీతం"** అనతి కాలంలోనే మల్టీకలర్ కవర్‌పేజీతో అందంగా రూపుదిద్దుకుంది. గత 13సంవత్సరాల నుండి పత్రికను కంటిన్యూ చందాదారులుగా వున్నవారులనేకులు. వారి ప్రోత్సాహం, ఆదరణే కష్టనష్టాలను మరిచిపోయేలా చేసాయి.

భగవంతుడు నాకు బ్రాహ్మణ జన్మ ప్రసాదించినందుకు నాపరంగా నాకు తెలిసిన జర్నలిజం ద్వారా నా జాతికి ఇతోధిక సేవ చేయాలనే ఈ పత్రికను ప్రారంభించాను.

పత్రిక ప్రారంభంలో అనేక కష్టనష్టాలు అనుభవించాను. **"యజ్ఞోపవీతం"** బ్రాహ్మణ చైతన్యమాసపత్రిక అన్నారు. బ్రాహ్మణులకే **"యజ్ఞోపవీతం"**(జంధ్యం) హక్కా అని నన్ను జంధ్యవేసుకునే ఇతరులు ప్రశ్నించారు. హిందూచాలించిన సాంప్రదాయంలో స్త్రీకి మంగళసూత్రం ఎంత ప్రధానమైనదో, మరి బ్రాహ్మణ మగవారికి ఈ జంధ్యం (యజ్ఞోపవీతం) అంతటి ప్రాధాన్యత వుంది.

పత్రికకు చందాలు కట్టస్తామని రసీదు పుస్తకాలు కొరియర్‌లో పంపితే వారి చందా కూడా చెల్లించనివారు వున్నారు. మరికొందరు చందాలు వసూలు చేసుకొని డబ్బు పంపనివారూ వున్నారు. వీరంతా వివిధ స్థాయిలో రాష్ట్ర,జిల్లా,గ్రామలకు స్థాయిలో హోదాలు వున్నవారే.

ఇక పత్రికకు ప్రకటనలు ఇచ్చి డబ్బు ఎగ్గొట్టిన వారూ వున్నారు. వీరిలో **"ఆనందసిద్ధి"**కార్యక్రమం టి.వి.లో నిర్వహించే వై.వి.శాస్త్రి,గాయత్రి పేరుతో వృద్ధాశ్రమాలు పెట్టి సొమ్ముచేసుకుంటున్న హైదరాబాద్‌కు చెందిన కొప్పరపు పద్మనాభరావు,ఇలా అనేకులు తోటి బ్రాహ్మణుడ్ని మోసం చేయడం వారికి పరిపాటి అయినవారు వున్నారు. దేవాదాయధర్మాదాయ శాఖవారు కూడా దీనిలో తీసిపోలేదు. శ్రీకాళహస్తి దేవస్థానం,వల్లూరమ్మ దేవస్థానం వంటి వారూ ప్రకటనలు వేసిన తర్వాత పైకం పంపని మహానుభావులు వున్నారు.

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణసేవా సంఘాల సమాఖ్య (కోట శంకరశర్మ వర్గం) వారు రూ.10వేల ప్రకటనచార్జీలకు వారి వద్ద రూ.7వేలు వసూలు చేయడం గగనమైంది. ఇలా రాష్ట్రస్థాయి నాయకులనేవారే ఇలా చేస్తే వారికి తోటి బ్రాహ్మణులకు సేవ చేయగలరా? షేవ్ చేయగలరా? చెప్పండి.

పత్రిక నిర్వహణ ఎంతటి కష్టమైనదో దాన్ని నిర్వహించే వాడికే తెలుస్తుంది. **"యజ్ఞోపవీతం"** పత్రిక ద్వారా ప్రతి సంచిక ద్వారా తమకు తెలియని ఒక కొత్త విషయాన్ని తెలుసుకున్నానన్న తృప్తి పొందుతేనే మా ఆశయం నెరవేరినట్లు. అందుకోసమే అహర్నిశలు పత్రిక కోసం తపన పడుతూనే వుంటాం.

ఈ పత్రిక నిర్వహణ కోసం కేవలం మా కుటుంబ సభ్యులే కష్టపడుతున్నాం. జీతభత్యాలతో ఆఫీసు ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులతోను, లాభనష్టాల లెక్కలతోనూ నిర్వహిస్తే ఈపాటికి పత్రిక 13సంవత్సరాల వసంతాలను చవి చూచేది కాదు. పత్రికా రంగంలో ఎస్టాబ్లిష్‌మెంట్‌తోనే కళ్ళు బైర్లుకమ్మి పత్రికలెన్నో కలవు. **"ఇష్టపడి చేస్తే ఎంతటి కష్టమైనా ఇష్టంగానే వుంటుందని" -బి.వి.పట్టాభిరామన్** చెప్పిన విషయంలో మా కుటుంబసభ్యులే అందుకు నిదర్శనం.

దేశవ్యాప్తంగా ఈరోజు **"యజ్ఞోపవీతం"** పత్రిక అంటే తెలియని బ్రాహ్మణులు లేరు అంటే అతిశయోక్తి కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు,తెలుగు రాష్ట్రాల్లోని చిన్న చిన్న గ్రామలకు సైతం ఇపుడు చేరుకుంటుంది. మాకు ఈ పత్రిక ద్వారా లక్షలు ఆర్జించడం కాదు. ప్రతి బ్రాహ్మణుడికి అన్నిరకాల సమాచార మాలికగా ఉపయోగపడాలని. తద్వారా వారు వినియోగించుకోవాలని కోరుకుంటున్నాం. ఇదే మాకు తృప్తి.

- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

# చెన్నైయ్ తెలుగుబ్రాహ్మణ మహాసభ కార్యక్రమాలుచూసి మన తెలుగు రాష్ట్ర సంఘాలు సిగ్గుపడాలి!

ఇదేంటి! మీకు వారు ఉగాది పురస్కారం చేసారని, మీరు తెలుగు రాష్ట్రాల్లో జీవిస్తూ ,ఇలాంటి పెద్ద ఆరోపణ చేయడం పట్ల నన్ను తప్పుగా మీరు భావించవచ్చు. నిజంగామనం సిగ్గుపడాలి.అరే! మళ్ళీ అదేమాట. మన తెలుగు రాష్ట్రాల వారు ఇతర రాష్ట్రాల్లో వున్న తెలుగువారై వివిధ రంగాల్లో పేరు ప్రఖ్యాతులు ఆర్జినవారిని **"మన తెలుగు వాడు"**అని ఆప్యాయతతో మనం గౌరవించాలి. అలాంటిది మన తెలుగు రాష్ట్రాలవారిని ఇతర రాష్ట్రాలలోని బ్రాహ్మణ సంఘాలవారు ఇక్కడ నివసిస్తున్న వారిని గుర్తించి సన్మానించడంలో మనం నిజంగా సిగ్గుపడాల్సిన విషయం కాదంటారా? చెప్పండి.

మనకు ఇరు తెలుగు రాష్ట్రాల్లో నాయకత్వ పోరు మినహా మనవారికి ఏవిధంగా సహాయం చేయగలమన్న ఆలోచనలేదు. ఈ డిజిగ్నేషన్‌తో పొలిటికల్ పార్టీలవారివద్ద జాతిని తాకట్టుపెట్టడానికి వినియోగించుకొని వారు ప్రభుత్వ పరంగా పదవులు పొందుతున్నారు.

మనం ఇలా కొనసాగితే భావితరాల మన జాతికి ఏ సమాధానం ఇవ్వగలం? ఎవరికైనా ఈ ఆలోచన వుందా? ఇపుడు ఏదో పబ్బం గడిపితే చాలు అనుకుంటే ఎలా?

చెన్నైయ్‌లోని తెలుగు బ్రాహ్మణ మహాసభలో 3వేల 500మంది సభ్యులు వున్నారు.ఎడ్యుకేషనల్ ఫండ్ రైజ్‌చేశారు. తద్వారా చెన్నైయ్‌లోని తెలుగు బ్రాహ్మణులకు ఫీజులు చెల్లిస్తున్నారు. అంతేకాదు కార్పోరేట్ స్కూళ్ళల్లో, కాలేజిల్లో మన తెలుగు బ్రాహ్మణులకు ఫీజు లేకుండా, కొందరికి ఫీజు కన్సేషన్‌తో విద్యార్థులను చదివిస్తున్నారు.

ఉపాధి క్రింద తమకు ఉద్యోగం కావాలన్న తెలుగు బ్రాహ్మణులకు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించారు.ఇంకా ఇప్పించ గలుగుతున్నారు.

ఏడాదికి మూడు సార్లు వివాహపరిచయ వేదికలు ఈ మహాసభ ద్వారానే జరుపుతూ పెళ్ళిళ్ళు చేస్తున్నారు. ఇది అంతా కేవలం తెలుగు బ్రాహ్మణులకే.

తెలుగు సంస్కృతి,సాంప్రదాయలు మరిచి పోకుండా వుండేందుకు వారి సభలు,సమావేశాల్లో ప్రోత్సాహపరుస్తున్నారు.



వసతి:చెన్నైయ్‌లో నివసించే తెలుగువారి వినియోగార్థం కళ్యాణ మండపం,మీటింగ్ హాలు లాంటిది నిర్మించేదిశగా స్థల సేకరణ జరిగింది. అతిత్వరలో భవననిర్మాణం చేపట్టనున్నట్లు మహాసభ కార్యదర్శి శ్రీగోటేటి వెంకటేశ్వరరావు తెలిపారు.

తమ మహాసభ విద్యా,ఉపాధి,వివాహం,వసతి,సంస్కృతి సాంప్రదాయాలను చెన్నైయ్‌లోని తెలుగువారికి (ఈ ఐదు అంశాలకు)ఆసరాగా నిలుస్తున్నదని ఆయన అన్నారు. భవిష్యత్తులో నిధుల సమీకరణతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శ్రీగోటేటి అన్నారు.

చెన్నైయ్ తెలుగు బ్రాహ్మణ మహాసభవారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఎవరైనా అభినందించక తప్పదు. కార్యవర్గ సామూహిక నిర్ణయాలు,సామూహిక సహకారం అభిస్తున్నందున ఈ కార్యవర్గంను చెన్నైయ్ సోదరులు సహకరిస్తున్నారు.

వీరి కార్యక్రమాలకు అతిథిగా వచ్చిన తమిళనాడు ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సోమయాజి సభావేదికపైనే రూ.లక్ష రూపాలయ విరాళం ప్రకటించడం జరిగింది. అంతేకాదు గోపాలుని వారు ఇదే వేదికపై రూ.57వేలను విరాళంగా ప్రకటించారు.

మంచి పనులు చేస్తుంటే మంచివారే సహకరిస్తారు అనేందుకు ఇదే ఉదాహరణ. చెన్నైయ్‌లోని తెలుగు బ్రాహ్మణ మహాసభ మాదిరిగా మన ఆంధ్ర,తెలంగాణలలో కూడా బ్రాహ్మణ జాతికి వినియోగపడాలని ఆశపడుతున్నాం. మా ఆశ నెరవేరు తుందో,లేదో మరి!

– ఓరుగంటి మల్లిక్, సంపాదకులు

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.

ధారా వాహికం

# బ్రాహ్మణులలో వున్న రుగ్మతలు

ప్రతి వారిలో రుగ్మతలు వుంటాయి.మరీ ప్రత్యేకంగా బ్రాహ్మణులలో రుగ్మతలు అని చెప్పేందుకు చాలా వున్నాయి. ఈ రుగ్మతల కారణంగా బ్రాహ్మణులు సమాజంలో ఎదగలేక పోతున్నారని నా వ్యక్తిగత భావన. మరి ఈ రుగ్మతల నుండి మనవారు బయటపడితే అన్నిరంగాలూ మనవే.అదేంటి అలా ఎలా అనగలుగుతారు? అంటారా?

ఒక్కసారి ఈ రుగ్మతలు ఎవరికి వారు మనలో వున్నాయా? అని ప్రశ్నించుకొని సరిచేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇది మీ కోసం-నాకోసం కాదు,మనందరి కోసం ఇది అవసరం. అలా చేయకపోతే మన భావితరాలవారికి మనం ద్రోహం చేసినట్లే.

మనలోపాలను మనం చర్చించుకుని సరిచేసుకోలేక పోవడం వల్లే మనం వెనుకబడి వున్నామనడంలో ఎలాంటి సందేహం లేదు.

మనవారు బ్రాహ్మణుడైవుండీ ఈ పని చేయవచ్చా? ఆపని చేయవచ్చా? అంటూ రెండడుగులు ముందుకు వేసే మన యువతరాన్ని నాలుగడుగులు వెనక్కులాగడంతో మనవారు చాలా రంగాల్లో లేకుండా పోయారు. సాంప్రదాయం,కట్టుబాట్లను మనం గౌరవించాల్సిందే. అయితే మన చాదస్తంతో అన్నీ కోల్పోయి అనాధలుగా మిగిలిపోకూడదు. ఇపుడు ఇదే మనకు జరుగుతున్నది.చదువు,చదువు,చదువు అంటూ ఆ ఒక్కటే మన సాధనమని ముందుకు పోయాం. గత 40,30ఏళ్ళలో అలాంటి వారే ప్రభుత్వ ఉద్యోగాలు చేశారు. ఆ తర్వాత జనరేషన్‌కు వారు ఉద్యోగాలుపొందలేని స్థితి ఏర్పడింది. చదువు గత ముఫైఏళ్ళగా **కొనుక్కొని** చదువుకోవాల్సి వచ్చింది. అలాగే ఉద్యోగాలు **కొనుక్కోవాల్సి** వచ్చింది. అంతేకాదు రికమండేషన్‌లు అవసరమయ్యాయి. మనకు తగు శిఫారసు చేసేవారే కరువయ్యారు. ఎందుకంటే ప్రతి కులానికి సంఘాలు ఏర్పడ్డాయి. అధికారులు తమవారికి ఉద్యోగాలు ఇవ్వాలని,అలాగే రాజకీయనాయకులు తమవారికే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని గట్టిగా కృషిచేయడంతో బ్రాహ్మణులు దిక్కులేని వారయ్యారు. బ్రాహ్మణుడు అధికారిగా వుంటే వారికి అధికారం వున్నంత వరకు ఎంతో రిజర్వుడుగా వుంటూ, తమ కులస్థునికి సహాయం చేస్తే బయటికి తెలుస్తుందని భయపడి కొందరు,మనం ఎందుకు సహాయం చేయాలి? మేము కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకున్నాం,వారు కూడా అలాగే కష్టపడి సంపాదించుకోవాలన్న అక్కసుతో వ్యవహరించడంవల్ల చాలా మంది ఉద్యోగాలను కోల్పోయారు. అధికారిగా ఉన్న తండ్రి తన కుమారుడికి కూడా ఉద్యోగం ఇప్పించుకోలేక పోయిన వారు అనేకులున్నారు.

మేథస్సుకు కాలం చెల్లింది. రిజర్వేషన్ల విధానంతో విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకపడిపోయాం.నీ కన్నా తక్కువ మార్కులు వచ్చి, రిజర్వేషన్ కలిగిన వ్యక్తి ఆఫీసర్లుగా పని చేస్తున్న వారి క్రింద బ్రాహ్మణులు అటెండర్లగా,గుమాస్తాలుగా పనిచేస్తున్నవారు కొందరైతే, కొందరు రిజర్వేషన్ల కారణంగా బ్రాహ్మణులు వారికి వచ్చే ప్రమోషన్లను కూడా రాకుండా రిటైరైనవారు మరికొందరు.ఇది ఎంతటి అన్యాయం. దీన్ని అనుభవించిన వారికి ఆ కడుపుకోత తెలుస్తుంది.

విద్యా,ఉద్యోగం పట్ల ధ్యాస తప్ప మనవారికి మరొకటి లేదు.కానీ రెండూ మనకు అందని ద్రాక్షగానే వుండిపోయాయి.పూర్వం మేథస్సుకు ప్రాథాన్యత ఇచ్చే రోజులు. ఇపుడు రిజర్వేషన్లకు, శిఫారసులకు,లంచాలకు ప్రాధాన్యమైన రోజులు.

మనపెద్దవారకి వున్న రుగ్మతల కారణంగా నిన్నటి యువత నేడు భవిష్యత్తు అంధకారమైందని చెప్పక తప్పదు.

బ్రాహ్మణుడంటే గౌరవింపబడే వాడేగాని. గతంలోగానీ, ఇపుడు గానీ ద్వేషింపబడేవాడు కాదు. కాకపోతే అగ్రవర్ణాల వారిలో ప్రథములం అయినందున అగ్రవర్ణాలవారినందరినీ ఒకే గాడిన కట్టి అన్యులు విమర్శించినపుడు మనం కూడా బాధపడక తప్పడంలేదు. అయితే బడుగు బలహీన వర్గాలవారికి,యస్.సి.యస్.టిలవారికి బ్రాహ్మణులంటే ప్రత్యేకమైన ద్వేషం లేదు. అలా అని గౌరవం కూడా లేదు. మనలాగే వారు అంతే అని వారూ మనపై జాలితో వ్యవహరించేవారే.కాకపోతే ప్రొ॥ఐలయ్య లాంటి బ్రాహ్మణ ద్వేషులు కలుపు మొక్కల్లా అక్కడక్కడా వుంటారు.వారిని గురించి మనం ప్రత్యేకంగా పట్టించుకోవలసిన అవసరం లేదు.


ఏరంగంలోననైనా మనవారు శ్రీకారం చుట్టినవారే. అయితే మనవారు బ్రాడ్ మైండ్‌తో అందరూ మనవారే అని అందరికీ అన్నిరంగాల్లో శిక్షణ ఇవ్వడంతో మనవారం వెనుకబడిపోయాం. ఇతరులు మనముందు ముందుకు వెళ్ళి ఆయా రంగాల్లో ఖ్యాతి గడించారు.అయితే కొన్నిరంగాలు మన వారి చేతుల్లోనే వున్నాయి. అంటే వాటిని వారు తగినంత శ్రద్ధ కనపర్చకపోవడం వలననే మనం కొన్ని రంగాల్లో మనకే స్థానం చిరస్థాయిలో నిలిచిపోయింది.

**అందుకే ప్రతినెలా మనవారికి వున్న రుగ్మతలలో నొకదాని గురించి చర్చించుకొని తద్వారా ఆ రుగ్మతలను మన నుండి దూరం చేసుకొనేందుకు ఈ శీర్షికను ప్రారంభిస్తున్నాను. ఎవరినీ విమర్శించడానికి కాదు.**

**ప్రతివారు ఈ రుగ్మతలు మనలో వున్నాయా?అని ప్రశ్నించుకొని సరిదిద్దుకుంటే అంతకంటే ఆనందం ఇంకోటి లేదు.**

– ఓరుగంటి మల్లిక్, సంపాదకులు

# అర్చకుల వృత్తి-ఇతర కులస్థులు



మన ధర్మాలు సనాతనమైనవి కాబట్టి వాటిని సనాతన ధర్మాలన్నారు. ఈ ధర్మంలో ఎవరు ఏది చేయాలని నిర్ణయింపబడి వున్నదో, ఏవి చేయడంవల్ల ఆ జీవుడు ఉద్ధరింపబడతాడో, సుస్పష్టంగా చెప్పబడినది.

మొన్న జరిగిన బహిరంగ సభలో ఒకానొక మంత్రిగారు అర్చక వృత్తిని ఒక్క బ్రాహ్మణులే చేయించ నక్కరలేదు. ఎవరికైనా నేర్పించవచ్చు అని బహిరంగంగా సెలవిచ్చారు. అది ఎలా సాధ్య పడుతుంది?దీనికి సంబంధించిన ఒక్క మూడు ఉదాహరణలు మనం ఇక్కడ చెప్పుకుంటే రహస్యం గోచరమవుతుంది.

**1.**ఒక మంత్రిగారు నిర్వర్తించే బాధ్యతలను, ఇంకో శాఖకు చెందిన మంత్రివర్యులు చేస్తే అది పనికి వస్తుందా? అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీరు ఎందుకు లేండి,వుండండి,నేను సంతకం పెడతాను అని వేరే శాఖకు చెందిన సంతకం పెడితే ఆయన కిమ్మ కుండా వుండగలరా? ఆ బిల్లు సభలో చెల్లుతుందా? మనం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగంలోనే వున్న ఈ ఐదు సంవత్సరాల పదవవీకాలంలోనే మనం ఇంకొకరి సంతకాన్ని ఒప్పుకోనప్పుడు,ఎప్పటి నుండో వున్న మన ధర్మాన్ని కాదు అని తిరిగి వేరే వారికి ఇవ్వడంలో ఉద్దేశ్యం ఏమిటి?

**2.**మనకి మామూలు జ్వరం వస్తే ఒక జనరల్ ఫిజిషియన్ దగ్గరకి వెళ్ళి ఔషధం సేవిస్తాము. అలాగే ఇంకో రోగం వస్తే దానికి సంబంధించిన స్పెషలిస్టుని సంప్రదిస్తాము. అయ్యో ఈయన కూడా డాక్టరే కదా! అని జ్వరం వస్తే క్యాన్సర్ స్పెషలిస్టుని కనసల్ట్ చేయముకదా! ఎవరు చేయవలసిన వృత్తికి సంబంధించిన వారిని మనం గౌరవిస్తున్నప్పుడు ఇంకొకరు జోక్యం చేసుకుని వేరే కులస్థులకి అర్చక వృత్తిని ఆపాదించడానికి అధికారం ఈమంత్రి వర్యులకు ఎక్కడిది?

**3.**ఒక ముద్దాయికి సుప్రీంకోర్టులో ఉరిశిక్ష ఖరారైంది. రాష్ట్రపతి అనుమతి కోసం వేచి చూస్తున్నారు. రాష్ట్రపతి ఆ ఉరి శిక్షను ఒక సంతకంతో రద్దుచేసి, ఆ ముద్దాయిని విడుదల చేస్తున్నాడు. ఆ రాష్ట్రపతి కూడా మనం ఎన్నుకున్న మనిషే! మనం ఆ తీర్పుని ఖండించడం లేదే? మనం నియమించుకున్న ఈ వ్యవస్థకి మనం కట్టుబడి వున్నప్పుడు ఒక సామాన్యమైన మంత్రివర్యులు మనం ఎన్నుకున్న మంత్రివర్యులు మన సనాతన ధర్మాన్ని ధిక్కరించి ఎలా బహిరంగంగా అనగలుగుతున్నారు?

బ్రాహ్మణులు మంత్రోచ్చారణ చేసి భగవంతుని పిలిస్తే ఆ దేవాలయంలోని భగవంతుడు మన అందరి కోరికలు తీరుస్తారు. పైగా భగవంతుని అర్చన చేయడమన్నది బ్రాహ్మణుడై పుట్టిన వాడికి చిన్నతనం నుండి కూడా అలవడి వుంటుంది. ఎలా ఆరాధన చేయాలో కూడా తెలిసి వుంటుంది. మరి ఇతరులకు తెలుస్తుందా?అసలు ఎంగిలి,మంగళం తెలుస్తాయా? మనం కాఫీ గానీ,టీ కానీ తీసుకున్న వెంటనే పెదవులు తడుపుకుని, చేతులు కడుక్కున్నాకే ఏదైనా ముట్టుకుంటాము. అది ద్రవ పదార్థమే అయినా అది సేవించడం వలన అది ఎంగిలి అయ్యింది. కాబట్టి పవిత్ర వస్తువులు ముట్టుకోవాలంటే ఒక్కసారి చేతులు కడుక్కుంటాము.అది వాళ్ళకు తెలుస్తుందా? వారు కుడి చేయి,ఎడమ చేతి అనే బేధం లేకుండా నిలబడి మంచంలో కూడా ఆహారం పుచ్చుకుంటారు. అలాంటి వారు భగవదారాధన ఎలా చేస్తారు? అలా చేస్తే భగవంతుని శక్తి సన్నగిల్లుతుంది కదా! మనల్ని మునుపటిలా అనుగ్రహించదు కదా! మరి ఎవరూ మాట్లాడకుండా మిన్నకుండి పోయారేమిటి? మన ఉనికే ప్రశ్నార్ధకమయినప్పుడు కనీసం పీఠాధిపతులు,ప్రవచ కర్తలు ఈ విషయంపై చర్చించాలి కదా? చర్చించకపోబట్టే టి.టి.డిలో వేదాధ్యయనానికి ఇతర కులస్థులకు కూడా తీసుకుంటున్నది. కాబట్టి ఈ విషయంలోనైనా మనమందరం ఏకం కావాలి.ఎవరికి వారమే నాయకుల లాగా కాక, ఒక నాయకుడిని నిర్దేశించుకుని. ఇపుడు ప్రశ్నించక పోతే అర్చక వృత్తి ఇతర కులస్థుల పాలవుతుంది.

<u>**ఒక చిన్న ఉదాహరణ:-**</u> ఇతర కులస్థుల స్త్రీలు బ్రాహ్మణ స్త్రీలచేత పసుపు రాయించుకుంటారా? అలాంటిది.మరి మనము వారి పురుషుల చేత శఠగోపం ఎలా పెట్టించుకుంటాము. అందరం ఏకమై ఈ సమస్యను పరిష్కరించుకుందాం. మనం మన సనాతన ధర్మాలను వేదం మనకు ఏమి చెప్పిందో దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత, కర్తవ్యం అందరి భుజస్కంధాలపై వున్నది. అని గుర్తించండి. ***సర్వేజనా సుఖినోభవంతు.***

**బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.**
**అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.**
**- యజ్ఞోపవీతం**

**చందాదరులకు గమనిక: ప్రతినెల 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

# తమిళనాడులో తెలుగువారు మల్లిక్‌ను గుర్తించి గౌరవించడం మన రాష్ట్రీయులకే గర్వకారణం-జంకె



ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ మరియు యజ్ఞోపవీతం, సాయిసన్నిధి పత్రికల సంపాదకులు ఓరుగంటి మల్లిక్‌కు తమిళనాడులోని తెలుగు బ్రాహ్మణ మహాసభవారు గుర్తించి ఆయనకు పురస్కారంతో పాటు,**"సమాజసేవారత్న"** అను బిరుదు ప్రధానం చేయడం మన తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ ఆనందించతగ్గ విషయమని **మార్కాపురం శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి అన్నారు.** మల్లిక్‌కు ఇచ్చిన పురస్కారం తనకు వచ్చినట్లుగా తాను భావిస్తున్నానని,ఇది మార్కాపురం నియోజక వర్గ ప్రజలందరికీ కూడా గర్వకారణమని జంకె అన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికే గాక,వినియోగదారుల సంఘ రాష్ట్ర నాయకునిగా వివిధ సంఘాల ద్వారా సమాజ హితవుకోసం మల్లిక్ అహర్నిశలు కృషిచేస్తున్నారని జంకె, మల్లిక్ సేవలను కొనియాడారు.మల్లిక్ నా శ్రేయోభిలాషియని,వారి తండ్రి హయాంలో తన తండ్రిగారు,అలాగే తాను,మల్లిక్ సోదరులుగా మెలుగుతున్నామని, ఆయన నుండి సలహాలను అందుకుంటూ రాజకీయంగా ముందడుగు వేస్తున్నాని ఆయన అన్నారు. **ఈ సభకు వెలుగొండ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పావులూరి కొండయ్య అధ్యక్షత వహించారు.**

**కొండయ్య ప్రసంగిస్తూ** తాను ఈ ప్రాంతానికి ఉద్యోగరీత్యా వచ్చానని, గత ఉగాది కార్యక్రమంలో ఒకసారి మల్లిక్ చేత వారి గురువు ప్రత్తిపాటి వారికి సన్మానించడం జరిగిందని,తనకు ఆ చిన్నపాటి పరిచయమే ఉన్నదని,ఒక సాహితీవేత్తను, ఒక సీనియర్ జర్నలిస్ట్,ఒక సామజిక స్పృహ కలిగిన వ్యక్తిగా సమాజానికి వినియోగపడుతున్న మల్లిక్ అభినందన సభకు తాను అధ్యక్షత వహించేందుకు అవకాశం రావడం చాలా సంతోషపడుతున్నాని ఆయన అన్నారు.

**ప్రముఖ విద్యావేత్త డా॥ అన్నపురెడ్డి మాట్లాడుతూ** మల్లిక్ తన శిష్యుడని,సాహిత్య,పత్రికా,సామాజిక రంగాల్లో మల్లిక్ కృషి అభినందించ దగినదని ఆయన అన్నారు.

**నెలనెలా వెన్నెల కోఆర్డినేటర్ మరియు సాధనా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥కప్పగంతుల మధుసూధనశాస్త్రి** మాట్లాడుతూ ఈ పట్టణంలో తాను ప్రిన్సిపాల్‌గా కళాశాలలో జాయిన్ అయిన తర్వాత తాను పరిచయం చేసుకున్న తొలివ్యక్తి మల్లిక్ అని,ఆయనను నెలనెలా వెన్నెల సాహితీవేదకకు అధ్యక్షునిగా వుండమని అభ్యర్థించి,ఆయన నేతృత్వంలో అనేక సాహిత్యసభలను మార్కాపురంలో నిర్వహించగలిగామని,మల్లిక్‌కు మద్రాసులో జరిగిన పురస్కారం మా వేదికకు దక్కిన పురస్కారంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.

**జాతీయ సాహిత్య అవార్డు గ్రహీత మంత్రి కృష్ణ మోహన్** మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం మల్లిక్ గురించి పత్రికల్లో చూచానని, తనకు పరిచయంలేదని నెలనెలా వెన్నెల ప్రాంభించిన తర్వాత రెగ్యులర్‌గా పరిచయం ఏర్పడిందని, దగ్గర నుండి ఆయనను చూడగలిగి వారి వ్యకిత్త్వం గురించి తెలుసుకో గలిగానని ఆయన అన్నారు.

**ఆ.టా అవార్డు గ్రహీత కొణతం రమణారెడ్డి మాట్లాడుతూ** మార్కాపురం సాహితీ ప్రపంచంలో మల్లిక్ ఒక పేజీలో ఆవిష్కరింపబడినారని,యువజన సాహితీ సమాఖ్య,చైతన్యస్రవంతి,ఇప్పటి నెలనెలా వెన్నెల సాహితీ సభలకు ఆయనే కేరాఫ్ అని,పలు రంగాల్లో ఆయన అహర్నిశలు కృషి అభినందించదగినదని ఆయన అన్నారు.

**ఆథ్యాత్మిక ప్రవచకులు సత్యసాయి బాబా సేవా కార్యకర్త దుర్గా వెంకటేశ్వరరావు ప్రసింగిస్తూ** పలు రంగాల్లో మల్లిక్ ప్రత్యేక ముద్ర కలిగియున్నారని,ఇలాంటి అవార్డు,పురస్కారం ఎప్పుడో వారికి లభించాలని,మల్లిక్ చేసిన సేవలను కొనియాడారు.

**ప్రముఖ కవి,వెలుగొండ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ డా॥ కొండెపోగు డేవిడ్ లివింగ్‌స్టన్** తన వ్యాపకాలతోపాటు, రెండు పత్రికలను సమర్ధవంతంగా నడుపుతున్న మల్లిక్ అభినందనీయులని,పత్రిక నిర్వహణకు అయ్యే ఖర్చు గురించి ఆయనను కలిసి ప్రశ్నిస్తే, ఆ జమా ఖర్చులు చూచుకుంటే రెండవ సంచికను కూడా వెలువడించలేనని ఆయన అన్నారని,సేవాదృక్పథంతో పత్రికను నడపడం చాలా సాహసో పేతమైనదని ఆయన అన్నారు.

**రెవిన్యూ డిపార్టుమెంటు ఉద్యోగి అన్నంరాజు నరసింహం** మాట్లాడుతూ మల్లిక్ జర్నలిజంలో వుంటూ ఎన్నో ఆటుపోట్లు అనుభవించి, తద్వారా అనుభవంతో రెండు పత్రికలను నిర్వహిస్తూ, త్రిపురాంతక క్షేత్రంలో నిత్యాన్నదాన సత్రాన్ని గత ఆరెళ్ళగా నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు.

**దక్షిణమధ్యరైల్వే గుంటూరు డివిజన్ రైల్వే యూజర్స్‌కమిటీ సభ్యులు ఆర్.కె.జి.నరసింహం మాట్లాడుతూ** మల్లిక్ సలహామేరకు ప్రయాణీకుల సంఘం ద్వారా ప్రయాణీకులకు పలు సౌకర్యాలు చేయడానికి కృషిచేసామని, మల్లిక్‌కు మద్రాస్ వారు పురస్కారం అందించడం అభినందనీయమని అన్నారు.

**కోడిరామమూర్తి మెమోరియల్ వేదిక అధ్యక్షులు కాళంగి సభ్యులు వేణు, మాజీ పాత్రికేయులు వెన్నా వెంకటేశ్వరెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.** ***మల్లిక్ ను మార్కాపురం శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి,వెలుగొండప్రాజెక్టు డిప్యూటి కలెక్టర్ కొండయ్య,సాధనా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥మధుసూధనశాస్త్రి,నెలనెలావెన్నెల కార్యదర్శి కొణతం రమణారెడ్డి మెమొంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు.అభినందన సభ ఏప్రిల్ 25వతేదీన శ్రీసాధనా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నెలనెలా వెన్నెల సాహితీ వేదిక ఆధ్వర్యంలో జరిగింది.***


వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం







# ఆధ్యాత్మ రామాయణం





-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

## రాముని రాక-సీతాపహరణం



ఆ అవకాశం కొరకే ఎదురు చూచుచున్న రావణుడు భిక్షుక విషమున సీతాదేవి వద్దకు వచ్చెను.సీత ఆ భిక్షకుడిని చూచి నమస్కరించి, పూజించి కందమూల ఫలాలను సమర్పించి స్వాగతించెను. మునివర్యా! ఈ ఫలమును భుజియించి విశ్రమింపుము. ఇపుడే నా భర్త రాగలడు. విశేషముగా సత్కరించగలడు. ఇష్టమున్నదేని ఇక్కడ కూర్చుండవచ్చు ననగా,నీ వెవరవు? కమలనేత్రి? నీ భర్త ఎవరు? ఈ రాక్షస గణము గల వనములో ఎందులకుంటివి? దేవీ చెప్పుము. పిమ్మట నా చరితము చెప్పెదనని,భిక్షకుడిగా రావణుడు ప్రశ్నించెను.

మహాత్ముడు,సత్యశీలుడైన అయోధ్యాపతి దశరథమహారాజు జ్యేష్ఠపుత్రుడు నా భర్త. మిధులాపుర చక్రవర్తి జనకుని కుమార్తెయగు సీను నేను. భాతృప్రేమ కలిగిన అతని తమ్ముడు లక్ష్మణునితో కూడా ఇక్కడ ఉన్నారము. రాముని తన తండ్రి ఆజ్ఞను పురస్కరించుకుని 14సంవత్సరములు దండకారణ్యములో వుండుటకు నిశ్చయించి వచ్చినారము. ఇహ మీ చరితము తెలపుడు అనెను సీత.

భిక్షకుడిట్లు చెప్పసాగెను. కులస్త్యుని తనయుడగు విశ్రవసుని కుమారుడను రావణుడను. రాక్షస రాజును నేను. నిన్ను పొందవలననె కోరికతో తపించుచూ,నిన్ను నా నగరమునకు కొనిపోవుటకు వచ్చినాను. ముని వేషము గాంచిన రామునితో నీవేమి సుఖించగలవు? నన్ను సేవించుము. నాతో కూడి భోగములు అనుభవించుము. వనవాన జీవనము విడిచి పెట్టుము అని రావణుడు తాను వచ్చిన కారణము తెలిపెను. సీత ఒకింత భీతఅయి నీవు ఇటుల మాట్లాడిన రాముండు నిన్ను నాశనము చేయగలడు.క్షణ కాలము నిలుపుము. లక్ష్మణ సమేతుడై రాముడు రాగలడు.ఆడ సింహమును చెవుల పిల్లి ఏమి చేయగలదు? నీవు రామశరఘాతముచే భూమిని కూలగలవు అనంగానే రావణుడు క్రోధాగ్నితో మహాపర్వతాకారమగు పది ముఖములు,ఇరవై చేతులతో నిజ రూపము ప్రకటించగా,సకల భైతములు,వన దేవతలు సహితము భీతిల్లిరి. రావణుడు భూమిని గోళ్ళతో చీల్చి,బాహువులతో పెకలించి, సీతను రథమున వుంచుకొని ఆకాశమార్గమున వెడలుచుండెను.

హా రామా! హా లక్ష్మణా! అంటూ దు:ఖించుతూ కేకలు వేయుచూ,దీనముగా భూమి వంక చూస్తూండగా జఠాయువు కొండ శిఖరమున విని సీతను కొని పోవుచున్న రావణునిగని నిలు నిలు అంటూ నిలదీస్తూ, శూన్యమైన ఆశ్రమము నుంచి లోకనాధుడగు భగవానుని భార్యను మా యెదుటనే అపహరించుకొని పోవు వాడవెవడవు నీవు. అంటూ తన వాడియైన ముక్కు పుటలచే రావణుని రథమును ముక్కలు చేసెను. పాదములతో అశ్వములను చీల్చెను. అతని ధనస్సును ఖండించి వేసెను. అంతట రావణుడు తన ఖడ్గమును తీసి పక్షిరాజు రెక్కలను నరికివేసెను. రెక్కలు విరిగిన జఠాయువు నేల కూలగా, మరొక రథముపై రావణుడు సీతను తీసుకుని బయలు దేరెను.వేరు రక్షకులు లేని సీత రామా! రామా! నాకు దిక్కెవరు? నన్ను చూడ రమ్ము! రాక్షసునిచే కొని పోబడుచున్న నన్ను రక్షింపుము. మహాభాగ్యశీల లక్ష్మణా! అపరాధియైన నన్ను రక్షింపుము. చరములకన్నా సూటి ఐన మాటలతో నీ హృదయమున తూట్లు పరిచిన నన్ను క్షమింపుము అనుచూ ఆక్రోసించుచున్న సీత ఆక్రనాధాలు విని రాముడు తిరిగి వచ్చునని సంశయముతో రావణుడు వడి వడిగా రథమును పోనిచ్చెను.

ఆకాశమార్గమున రావణుని రథములో పోవుచున్న సీత ఓ పర్వతాగ్రముపై నిలిచియున్న వానరులను చూచి తన చీర కొంగుని త్రుంచి వంటిపైనున్న ఆభరణములన్నియునూ వలిచి,మూట గట్టి మీరు రామునికి సమాచారము అందజేయుదురు గాక అంటూ మూటను పడవేచెను. రావణుడు వేగ వేగముగా రథమును నడుపుచూ,ఆగరమును దాటి లంకకు పోయి,తన అంత:పుర ప్రాంగణము నందు గల అశోక వనమున సీతను ఉంచి,రాక్షస స్త్రీలను కాపలా వుంచెను.

ఈ అశో వృక్ష నీడను ధీనురాలైన సీత హా రామా! హా రామా! అంటూ రాక్షసబృంధం నడుమ శోకించసాగెను.

మాయావి యగు మారీచుని వధించి ఆశ్రమమునకు మరలి వచ్చుచున్న రాముడు ఎదురుగా దైన్యముక్తుడై శుష్కించిన వానివలె వచ్చుచున్న లక్ష్మణుని అనతి దూరములోనే చూచెను. విషయము చెప్పకనే లక్ష్మణుని ముఖము చెప్పుచున్నది. రాఘవుడు తనలో ఇలా అనుకొనుచున్నాను. నేను మాయా సీతను కల్పించితినని లక్ష్మణుడు ఎరుంగడు .నేను ఎరింగియూ ఇతనికి తెలుపకుండగా సామాన్యమానవుని వలె శోకింతును. నేను ఆమెకొరకు దు:ఖింతునేని క్రమమముగా సీతను వెతకు మార్గము కొనసాగును. రావణుని జాడ నెరుంగు ప్రయత్నము చేసి,వానిని కులముతో సహా సర్వ నాశనము చేసి,అగ్నియందుంచబడిన నాసీతను కొని అయోధ్యకు మరలెదను.బ్రహ్మచేత అర్ధింపబడి మానవునిగా జన్మించిన నేను భువి యందు కొంత కాలము మనుష్యరూవముతోనే చరించెదను. అందువలన మాయీ మానుషవేషినైన నా చరిత్ర శీఘ్రముగా ముక్తి లభించగలదు. ఇట్లు రాముడు మనసున తలబోయుచూ లక్ష్మణా! నా సతీమణి సీతను విడిచి ఎందుల

మిగతా ప్రక్కపేజీలో . . .

12వ పేజీ తరువాయి. . .



కిటుల వచ్చితివి.రాక్షసులామెను అపహరించైనా యుందురు. లేదా భక్షించినా భక్షించుదురు అని ప్రశ్నించిన సజల నేత్రుడైన లక్ష్మణుడు హా లక్ష్మణా! అని రాక్షసుడు పలికిన పలుకులను విని నన్ను త్వరగా వెళ్లమని వదినగారు పలికినది. అమ్మా! ఇది రాక్షస భాషితము గానీ,రాముని భాషితము కాదు. స్వస్థురాలవగు అని చెప్పిననూ ఆమె వినలేదు. నీ ఎదురుగా చెప్పలేని, చెప్పరాని దుర్వాక్యములు ఆమె పలికినది. చెవులు మూసుకుని హరి హరీ! అంటూ నిన్ను దర్శించుటకు బయలు దేరితిని అన్నా అనిన లక్ష్మణుని మాటలు వినిన రాముడు దు:ఖాతిసయుడు అగుతూ, అయిననూ నీవు అనుచిత కార్యమే చేసితివి. స్త్రీ వచనములను విశ్వసించి ఆమెను విడిచి వచ్చితివి. ఆమెను ఆసరికి రాక్షసులు అపహరించియైనా ఉందురు లేదా భక్షించియైనా వుందురు ఇది నిక్కము అంటూ సీతా! సీతా! అని రాముడు దు:ఖింపతొడగెను. ఆ ప్రియా ఎటు కేగితివి? ఇత:పూర్వమువలనే నేను రాగానే నీవు కనిపింపవుగా నన్ను మోహింప చేయుటకు పరిహాసమునకో ఎచటనైనా దాగి యుంటివా? ఇవ్విధముగా రాముడు విలపించు చూ ఆశ్రమము, వనమంతయూ కలియతిరిగెను.వన దేవతలారా! పక్షులారా! సుఖములారా! వృక్షములారా! నా సీత జాడను చూపించుడు. వికల మనస్కుడై అటూ ఇటూ తిరగాడెను. నా భార్య,నా సీత అంటూ మానవుని వలె విలపించెను.

ఇవ్విధముగా రాముడు మాయను అనుసరించువారికి అనాశక్తుడుగానూ,సాధారణులకు ఆశక్తి కలవారిగానూ శోకించు చూ వనమున వెతకుచూ,పరితపించుచూ విరిగిన రథము ఛత్ర చాపములను చూచి లక్ష్మణునికి చూపిస్తూ లక్ష్మణా! ఇటు చూడుము. ఒకనితో గొని పోబడుచున్న సీతను మరియొకడు యుద్ధమున గెలిచి అపహరించుకొని పోయినట్లున్నది అనుచూ,మరి కొంత సేపు పోయిన పిదప పర్వతాకారముగను,రక్తసిక్తమైనదిగా వున్న ఒక ప్రాణిని చూచి లక్ష్మణా! ఈ ప్రాణియే సీతను భక్షించి,భుక్తాయాసముతో నిద్రించుచున్నట్లున్నది. లక్ష్మణా! వెంటనే నా బాణము,శరములను తెమ్ము అని,ఇప్పుడే ఈ నిశాచరుడిని వధించెదను అని అనగానే జటాయువు కొంచెం కదిలి రాముడు నిజముగా చంపునేమో యని భీతిల్లితూ రామా! నన్ను చంపవద్దు. నీకు శుభమగుగాక. నేను నేనొర్చిన కర్మముచే మరణించు చున్నాను. నేను జటాయువును. నీ భార్యను అపహరించిన రావణుడను రాక్షసుని వెండిస్తూ,ఘోరముగా పోరాడి వాని రథమును,అశ్వములను కూల్చివేసితిని.వానితో పెద్ద యుద్ధము చేసితిని. వాడు నా రెక్కలను ఖడ్గముతో చీల్చివేసిన తర్వాత తీవ్రంగా గాయపడి నేలపడి యున్నాను. శ్రీరామా! నేను అవధ్ధుడనయ్యాను. ప్రాణములు విడుచుచున్నాను. నన్ను దయగనుము. వేడుచున్న జటాయువును గని తన మృధుహస్తాలతో సృసించుచూ,దు:ఖలోలుడై జటాయువు నాప్రియ సఖిని ఎవరు కొని పోయిరి చెప్పుము. నా సతిని రక్షించుటకై నీవు విహ హితుడవైతివా? ఈ కారణమున నీవు నా ప్రియ బంధువు నైతివి అని దు:ఖిస్తూ అడుగుతుండగా –

జటాయువు ముక్కునుండి వరదలై పారుచుండగా రామా! భీమవిక్రముడగు రాక్షసరాజు రావణుడు.సీతమ్మ తల్లిని దక్షిణ దిశగా కొనిపోయాడు. ఇక మాటలాడు శక్తి పోయినది. నీ ఎదుట ప్రాణములు విడుచుచున్నాను. అదృష్ట వశమున నేను మరణించు సమయమున నిన్ను చూచు అదృష్టము కలిగినది. నిన్ను చూడగలిగితిని.నీవు పరమాత్ముడవు.మాయా మానుషవేషము ధరించిన పరంధాముడవు. సాక్షాత్తు నారాయణుడవు.అంత్య కాలమున నిన్ను చూచుటవలన ముక్తుడనైతిని. నీ కరకమలములతో నన్ను శృసించుము. పిదపనే పరమపదము నొందెదను.

మిగతా వచ్చే సంచికలో.. .

## కుసుమ కుమారికి ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ప్రకాశంజిల్లా కో ఆర్డినేటర్‌గా నియామకం



ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ప్రకాశంజిల్లా కో ఆర్డినేటర్‌గా ఒంగోలు నివాసి,తెలుగు దేశం మహిళానాయకురాలు మరియు బ్రాహ్మణ సంఘ రాష్ట్ర మహిళానాయకురాలు శ్రీమతి కాట్రగడ్డ కుసుమకుమారిని కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంగవెల్లి వెంకట్ ప్రకాశంజిల్లా కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా ఏప్రిల్ 30వ తేదీన నియామకపు ఉత్తర్వులను పంపారు.ఈ జిల్లా కో ఆర్డినేటర్ పదవి మే 2016 నుండి 2017 ఎప్రిల్ వరకు వుంటుందని వెంకట్ ఆ ఉత్తర్వుల్లో వెల్లడించారు.

జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో కార్పొరేషన్ నిర్వహించే పథకాలపై అవగాహన కల్పించాలని తద్వారా బ్రాహ్మణులకు తగు సేవలందించాలని ఆయన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కార్పొరేషన్ కో ఆర్డినేటర్‌గా నియమించేందుకు సహకరించిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌కు కుసుమకుమారి కృతజ్ఞతలు తెలిపారు.

# మనం తెలుసుకోవలసిన విషయాలు

1.తల్లిదండ్రులను పూజించాలి. ఏ స్థితిలోనూ దూషించరాదు.
2.మంత్రోపదేశం చేసినవారు మాత్రమే గురువు. (తక్కిన విద్యలు నేర్పినవారు అధ్యాపకులు మాత్రమే) అట్టి గురువును ఏ పరిస్థితిలోనూ నిందించరాదు. ఆయన ఎదురుగా కాళ్ళుచాపి కూర్చోరాదు.
3.భోజనం తూర్పు, ఉత్తర దిక్కులవైపు కూర్చొని చేయాలి.
4.నడుస్తూ కాని, నిలబడి కాని మలమూత్రాదులు విడువరాదు.
5.బట్టలు ధరించకుండా నదులలో స్నానం చేయరాదు.
6.దేవాలయాల్లోనూ, గోశాలలోను మలమూత్రాదులు విడువరాదు.
7.మలమూత్ర విసర్జన ఉత్తర, దక్షిణ దిశలుగా మాత్రమే చేయాలి.
8.తూర్పు, దక్షిణ దిక్కున తలపెట్టి నిద్రపోవాలి, ఉత్తర పశ్చిమాల వైపు తల పెట్టి నిద్రిస్తే వారు ప్రమాదాల పాలౌతారని మార్కేండేయ పురాణం చెబుతుంది.
9.ఇంటికి గురువు వస్తే టక్కున లేచి నిలబడి ఎదురుగా వెళ్ళి లోపలికి గౌరవంగా తీసుకొని వచ్చి ఆసనం వేసి కూర్చోబెట్టకుండా మాట్లాడరాదు. సాగనంపేటపుడు బయటకు వచ్చి గురువుని కొంచెం దూరం అనుసరించాలి.
10.పైన అనగా భుజాలమీదుగా వస్త్రం లేకుండా దైవపూజ చేయరాదు. భోజనం చేయకూడదు.
11.రెండు చేతులతో ఎప్పుడూ తల గోక్కోరాదు.
12.గరుపాపం ఎవరికీ చెప్పరాదు. గురువునకు కోపం వస్తే తక్షణం ప్రసన్నం చేసుకోవాలి.
13.ఇతరుల చెప్పులు, వస్త్రాలు ధరించకూడదు.
14.చతుర్ధశి, అష్టమి దినాలలో తలంటు పనికిరాదు. స్త్రీ సంగమం పనికిరాదు.
15.అన్నము తిన్నాక కంచంలో చేయి కడుక్కోరాదు. చేయి కడిగిన తరువాత ఆ చేతిని విదల్చరాదు.
16.గురువు కోరిక ఏదైనా ఇమ్మని శాస్త్ర వచనం. అటువంటి గురువును ఏ పనిస్థితిలోను అసహ్యించుకొనరాదు. 10వేల యజ్ఞాల ఫలితం కూడా ఈ ఒక్క కార్యంతో నశించిపోతుంది. కనుక గురుధిక్కారం పనికిరాదు.
17.పిసినిగొట్టుతో, శత్రువుతో, అసత్యం, పలికే వాడితో భర్తను తిట్టే స్త్రీతో కలిసి భోజనం చేయటం మహాపాపం.
18.స్నానం చేయకుండా అన్నం వండరాదు. అన్నం తినరాదు.
19.నోటితో అగ్నిని ఆర్పరాదు, ఊదరాదు.
20.పురాణాలు చెప్పేవ్యక్తి సర్వోత్తముడు. అటువంటి వారిని నిందించరాదు.
21.పుణ్యకార్యాల్లో చోళ్ళు, జొన్నలు, వెల్లుల్లి, ఉల్లి, చద్ది పదార్థాలు తినరాదు. ఉపయోగించరాదు.
22.ప్రయాణం మధ్యలో భోజనాదులకు నియమంలేదు.
23.తడిసిన బట్టల నీళ్ళు ఇతరులపై పడేటట్లు విదిలించరాదు.
24.ఎట్టి పరిస్థితులలోను ఆత్మహత్య చేసుకోరాదు. అలా చేసుకున్న వారు కొన్ని వేల జన్మలు పిశాచ జన్మలెత్తి వికలాంగులై పుడతారు.
25.తెలిసినవారి మరణ వార్త విన్న వెంటనేగాని, పురిటి వార్త విన్న వెంటనే గాని కట్టుబట్టలతో స్నానం చేయాలి.
26.పుష్కర స్నానాదులలో చొక్కాతో స్నానం చేయరాదు. కండువా మాత్రమే ఉండవలెను.
27.ఏకాదశి నాడు ఎన్ని అన్నం మెతుకులు తింటే అన్ని పురుగులు తిన్నట్లు లెక్క అని శాస్త్ర వచనం. కావున అన్నం భిన్నం చేసుకొని తినాలి. ఒక్క నిర్జలైకాదశి అనగా జేష్ఠ శుద్ధ ఏకాదశి నాడు మాత్రం ఫలహారం కూడా పనికి రాదు. 60 సం.లు దాటిన వారికి, 11 సం.లు.లోపు వారికి ఈ నియమం వర్తించదు. అనారోగ్య వంతులకు ఈపై నియమాలు లేవు.
28.కూర్చొని తొడలు, కాళ్ళు ఊపరాదు. అలా ఊపినవాడు వచ్చే జన్మలో కుంటివాడై పుడతాడు.
29.తూర్పు, ఉత్తరముఖంగా దంతధావనం చేయాలి. పడమర, దక్షిణ దిక్కుగా నిలబడి చేయకూడదు.
30.ఉమ్ము మాత్రం తూర్పు, పడమరగా వేయరాదు.
31.శివపూజకు మొగిలిపువ్వు పనికిరాదు.
32.ఒకేసారి నీరు, నిప్పు రెండు చేతులతో గాని, ఒకే చేత్తోగాని పట్టుకెళ్ళరాదు.
33.నిద్రపోతున్న వారిని అనవసరంగా లేపుట, పురాణ కథలు జరుగుతున్నపుడు విఘ్నం కలుగ చేయుట, భార్యాభర్తలను విడదీయుట, తల్లిని బిడ్డను విడదీయుట బ్రహ్మహత్యాపాతకాలతో సమానం. (వేళాపాళా లేకుండా నిద్రించేవారి విషయంలో వర్తించదు.)
34.చిన్నపిల్లల్ని చూడ్డానికి వెళ్లేటప్పుడు, అనారోగ్యవంతుల దగ్గరికి వెళ్లేటప్పుడు, గుడికి వెళ్ళేటప్పుడు, గురుదర్శనానికి వెళ్ళేటప్పుడు, పురాణం వినటానికి వెళ్ళేటప్పుడు ఒట్టి చేతులతో వెళ్ళరాదు. ఏదో ఒకటి సమర్పించుకోవాలి.
35.ఎంగిలి నోటితో గురువుతో మాట్లాడరాదు. ఎంగిలి చేత్తో ఏ పదార్థాన్ని చూపించరాదు.
36.పురాణాలు దానం చేస్తే గొప్ప విద్యావంతులు అవుతారు.
37.గొడుగు, చెప్పుడు కలిపి కాని, గోవును గాని దానం చేస్తే భయంకర యమమార్గం సులభంగా దాటగలరు.

మిగతా ప్రక్కపేజీలో...


14వ పేజీ తరువాయి...
38.అన్నదానం జలదానం చేసేవారు సుఖమైన మరణం పొందుతారు.
39.సువర్ణదానం చేసేవారు ఐశ్వర్యవంతుల ఇళ్ళలో పుడతారు.
40.కాశీలో గురుపూజ చేసిన వారిని కైలాసవాస సౌఖ్యం లభిస్తుంది.
41.ఒకరి బట్టలు మరొకరు కట్టరాదు. ఒకరు తీసివేసిన జందెం మరొకరు ధరించరాదు.
42.సంకల్పం చెప్పకుండా నదీస్నానం పనికిరాదు.ఒకవేళ చేస్తే ఇంటిలో స్నానం చేసినట్లే నదీస్నాన ఫలితం రాదు.
43.ఉమ్మితో వేళ్ళు తడిపి పుస్తకంలో పుటలు తిప్పరాదు.
44.వ్యసనపరులతో, మూర్ఖులతో వాదోపవాదనలు చేయరాదు.
45.విష్ణు ఆలయంలో 4 ప్రదక్షిణలు, అమ్మవారి గుడిలోనూ, శివాలయంలోనూ 3 ప్రదక్షిణలు చేయాలి.
46.ఆలయంలో ఆత్మప్రదక్షిణ అనునపుడు తన చుట్టూ తాను తిరగరాదు. నమస్కారం చేస్తే చాలు, గుడి చుట్టూ ప్రదక్షిణం మాత్రమే చేయాలి.
47.నవగ్రహ ప్రదక్షిణ, పూజానంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించవచ్చు.
48.శివాలయంలో కొబ్బరికాయ కొట్టిన తరువాత ఒక చిప్పను మనకిచ్చినా దానిని తీసుకోరాదు. జ్యోతిర్లింగాలు, స్వయంభూలింగాలు, బాణాలింగాలు అయితే మాత్రం స్వీకరించవచ్చు.
49.సంధ్యా సమయంలో నిద్ర, తిండి, మైధునం పనికిరాదు.
50.బహిష్టు కాలంలో పొయ్యి వెలిగించినా, అన్నం వంటివి వండినా పిల్లల వల్ల దు:ఖాల పాలౌతారు.కనుక అవి పనికిరావు.
51. చీటికి మాటికి ప్రతిజ్ఞలు చేయుట, ఒట్టు పెట్టుట దోషం.
52.నిలబడికాని, అటూ ఇటూ తిరుగుతూ కాని అన్నం తినటం వల్ల క్రమంగా దరిద్రుడైతాడు. రాబోయే జన్మలో బిచ్చగాడు అవుతాడు.
53.నోట్లో వ్రేళ్ళు పెట్లుకొనుట, గోళ్ళు కొరుకుట చేయరాదు.
54.దేవాలయం ప్రాంగణంలో ఉమ్మడం, పొగత్రాగడం రెండూ నిషిద్ధాలే.
55.ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం తులసిఆకులు కోయరాదు.
56.చీకటిపడ్డాక పువ్వులు, ఆకులు చెట్లనుండి త్రుంచరాదు.
57.గురువుద్వారా మంత్రోపదేశం పొందనివాడు ఎప్పటికీ తరించలేడు.కనుక ఉపదేశం పొందితీరాలి.
58.చెట్లు, దేవతా విగ్రహాలు ఈశాన్యంలో ఉంటే వాటిని బరువులుగా భావించి తీసివేసేవారు, తీసివేయమని సలహా ఇచ్చేవారు ఏడు జన్మలు ఉబ్బసపు రోగులుగా పుడతారు. ఈ పనులు చేయుట దైవద్రోహం కనుక చేయరాదు.
59.గురువులకు,అర్చకులకు, పౌరాణికులకు సరిగా పారితోషం ఇవ్వక, వారికి ఋణపడేవారు నూరు జన్మలు కుక్కలుగా, చండాలురుగా పుట్టి కష్టనష్టాల పాలవుతారు.
60.శివలింగార్చన ఆడువారు కూడా చేయవచ్చు.
61.ఇంట్లో విగ్రహాలుంటే ఏమీ ప్రమాదం లేదు. పరులకు అపకారం కోరి పూజ చేసేవారికి మాత్రమే నియమాలు. తక్కిన వారికి పూజా విషయాలలో పెద్ద పెద్ద నియమాలు లేవు.
62.నిద్రనుండి లేవగానే ముందుగా అరచేతులను దర్శించి వామన నామస్మరణ చేయాలి.
63.పాచి ముఖంతో అద్దం చూసుకొనరాదు.
64.హారతి ఇచ్చాక దేవునిపై నీరు చల్లాలి. హారతి ఇచ్చే పాత్రపై కాదు.
65.తీర్ధం తీసుకున్నాక, ఆ చేతిని కడుక్కోవాలి తప్ప అరచేతిని తలపై రాసుకొనరాదు.
66.స్నానం చేశాక శరీరం తుడుచుకొని తడి పొడి తువ్వాలు కట్టుకొని పూజ చేయరాదు. పూజా మందిరంలో ప్రవేశించరాదు. పూర్తిగా ఆ తుండును తడిపి నీరు పిండి మాత్రమే కట్టుకోవాలి. లేదా వేరే శుభ్రమైన వస్త్రాలు ధరించాలి.
67.ఉపవాసం ఉన్నపుడు, జాగరణ చేసినపుడు పరులదోషాలు తలుచుకోరాదు.
68.శివాలయంలో నందికి దగ్గరగా దీపారాధన చేయరాదు. కొంచెం దూరం ఉంచాలి.
69.తల వెంట్రుకలతో కూడిన అన్నం పండితులకు గురువులకు పెట్టరాదు. సాధ్యమైనంత జాగ్రత్త వహించాలి.పొరపాటున వెంట్రుకలు వస్తే ఆ అన్నం తీసివేసి మళ్ళీ వడ్డించి నెయ్యి వేయాలి.
70.అన్నం తింటున్న వారెవరినీ తిట్టరాదు, దెప్పిపోడవరాదు.
71.నిజం తెలుసుకోకుండా ఎవరినీ నిందించరాదు. అభాండాలు వేయరాదు. అలా చేస్తే అవతలి వారి పాపాలన్నీ అభాండాలు వేసిన వారి తలకు చుట్టుకుంటాయి.
72.ఇస్తానని వాగ్దానం చేసి దానమివ్వనివాడు వంద జన్మలు దరుద్రుడై పుడతాడు, వాగ్బందం చాలా దోషం.
73.అన్నం తినేటప్పుడు కంచానికి బాగా దగ్గరగా కూరలు, మజ్జిగ మున్నగునవి ఉన్న పాత్రలు పెట్టరాదు. మనం తినేటప్పుడు ఎంగిలి ఆ పాత్రలలోపడితే ఆ పదార్ధాన్ని మరొకరికి వడ్డిస్తే, వాడికి "యముడు" మల ముత్రాదులు ఆహారంగా ఇస్తాడు.
74.తరచుగా కాలినడక పుణ్యక్షేత్రాలు దర్శిస్తే మంచి జన్మలు కలుగుతాయి.దీనిని కాయిక తపస్సు అంటారు.
75.గురువునకు ఉపదేశ సమయాలలో కాని, పురాణాలు వినేటప్పుడు కాని పాదాలు ఒత్తితే 7 జన్మల పాపాలు తొలుగుతాయి.

మిగతా ప్రక్కపేజీలో...

అంధుడికి అద్దం ఇవ్వడం ఎంత నిష్ప్రయోజనమో మూర్ఖునికి మంచిని బోధించడమూ అంతే!

15వ పేజీ తరువాయి...

76.గురువుగారి బట్టలు ఉతికి ఆరవేసిన వారికి 3జన్మల పాపాలు తొలుగుతాయి.
77.మంత్రోపదేశం చేసిన గురువు ఆజ్ఞ పాటించేవారికి ఏ పాపము అంటదు.పుర్వజన్మ ఉండదు.(ఇది తప్పక పాటించవలసిన ముఖ్యపవిత్ర నియమము. దీనికి సాటి మరొకటిలేదు). పరాశర సంహితలో ఈ విషయాలున్నాయి.
78.అష్టమి, పూర్ణిమ, చతుర్ధశి కాలంలో స్వయంపాకం దానం చేస్తే అన్న పానాలకు ఏనాడు లోటుండదు.
79.ఎక్కువ వేడిగా, ఎక్కువ చల్లగా ఉండే పదార్థాలు స్వీకరించరాదు.
80.భోజనం చేసిన వస్త్రాలు ఉతికి ఆరవేయకుండా వాటితో దైవపూజ చేయరాదు.
81.శవాన్ని స్మశానం దాకా మోసినా, శవాన్ని ఇంటిదగ్గర ఉండటానికి అనుమతించిన నరకానికి పోకుండా స్వర్గానికి పోతాము.
82.గృహప్రవేశ కాలంలో గాని, ఏడాదిలోపు గాని ఆ ఇంట మణిద్వీప పారాయణం చేయడం మంచిది. ఇది వాస్తుదోషాలను పరిహరిస్తుంది.
83.భోజనానికి ముందు,అనంతరం కూడా కాళ్ళు కడుక్కోవాలి.
84.సకల పురాణేతిహాస కోవిదుడు కానివానివద్ద మంత్రోపదేశం పొందరాదు.
85.పుట్టిన రోజునాడు దీపాలు కానీ,కొవ్వొత్తులు కానీ ఆర్పరాదు. నోటితో అగ్నిని ఊదుట ఘోరపాపం. అటువంటివారు గ్రహణపు మొర్రితో మళ్ళీ జన్మ మెత్తి దు:ఖాలు పొందుతారు.
86.తలకి నూనె రాసుకొని ఆ చేతులతో పాదాలకు ఆ నూనెజిడ్డు పులమరాదు.
87.శుక్ర, శనివారం వంటి వారి నియమాలు పెట్టుకున్న వారు హొటలు టిఫిన్లు తినుటగానీ, ఆనాటి అల్పహారాదులలో
ఉల్లి వాడుట కాని నిషేదము. ఇది ప్రయాణ మధ్యంలో ఉన్న వారికి వర్తించదు.
88.చీటికి,మాటికి యజ్ఞోపవితం తీసి పక్కనపెట్టడం,తాళి తీసేస్తుండటం రెండూ భయంకర దోషాలే.
89.క్రూరుడు, దుష్టుడు కాని మగనితో తాళికట్టించుకొన్న భార్య, కాపురం చేయక ఏడిపించటం, చెప్పిన మాట వినకపోవటం, తాళి తీసి భర్త చేతిలో పెట్టడం చేయరాదు. ఇలా చేసిన స్త్రీలకి వంద జన్మలలో వైధవ్యం కానీ, అసలు పెళ్లికాకపోవడం జరుగుతుంది.
90.దీపాలు పెట్టేవేళ తలదువ్వుకోరాదు. ఇలా చేసిన స్త్రీలకి వందల జన్మలలో వైధవ్యం కాని, అసలు పెళ్లి జరగకపోవడం వంటివి జరుగుతాయి.
91.దిగంబరంగా నిద్రపోరాదు.
92.కలియుగంలో ఆలయంలో జంతువధ నిషేధం.
93.విజయదశమి, శివరాత్రి దినాలలో మాంసాహారం, ఉల్లి పనికిరాదు.
94.ఆచమనం చేసిన నీటిని దైవనివేదనలకు, అర్చనలకు వాడరాదు, కనుక వేరొక పాత్రలో శుద్ధ జలాన్ని ఈ కార్యాలకు వినియోగించుకోవడానికి తెచ్చుకోవాలి.
95.దీపారాధనకు అగ్గిపెట్టే వాడకూడదని ఏ శాస్త్రాలు చెప్పలేదు. కనుక అగ్గి పెట్టెతో దీపం వెలిగించుకోవచ్చు.
96.దీపారాధనకు ఒక కుంది మాత్రమే వాడినపుడు మూడు వత్తులు వేయాలి.
97.కొబ్బరికాయ కొట్టాక వెనుకవైపు పీచు తీయాలనే నియమం కూడా తప్పనిసరి కాదు.శుభ్రత కోసం పీచు తీయవచ్చు.తీయకపోతే దోషం లేదు.
98.కొబ్బరికాయను నీళ్ళతో కడిగి కొట్టడం చాలా తప్పు,కొబ్బరికాయను పీచు ఒలిచివేశాక నీళ్ళతో కడగరాదు.
99.మాడిన అన్నం, అడుగంటిన పాయసం, కంపు వచ్చే నెయ్యి ఎటువంటి నైవేద్యానికి పనికిరావు.
100.ఆలయ ప్రాంగణంలో అర్చకునిపై కేకలు వేయరాదు. అర్చకునిలో దోషం ఉంటే బయటకు పిలిచి మందలించాలి, లేదా మరింత దుష్టుడైతే అర్చకునినైతే మూడు మాసాల జీతమిచ్చి ఆ పదవినుంచి తొలగించి వేయాలి.



# బ్రాహ్మణులందరూ చేయవలసిన అనుష్టానము

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

బ్రహ్మన్ అనగా వేదము.ఆ బ్రహ్మన్ యొక్క ఉపదేశములను అనుసరించువారు బ్రాహ్మణులు. వేదోపదేశములను తలదాల్చువారు అని భావము. వీరు బ్రాహ్మణ,క్షత్రియ,వైశ్య,శూద్ర అను వర్ణములుగా వుందురు. అందరునూ బ్రహ్మన్ ఉపదేశములను అనుసరించువారు కనుక బ్రాహ్మణులే. ఆ బ్రహ్మన్ (వేదం) ఏమి చెప్పుచున్నది? మహింస్యాత్ సర్వ భూతాని ఏ ప్రాణిని కడకు మొక్కను (ప్రాణియే) కూడా హింసించరాదు. అందువలన బా..బా..అను మొత్తుకొనుచుండు జంతు వులను కోసి తినుట పెద్దపులి గుణము,సింహము గుణమే కానీ మానవ గుణము కాదు. శాఖాహారులు తమ భోజనమునకై ఏ ప్రాణిని 9మొక్కను) చంపుట లేదు.


మాతృదేవోభవ– తల్లిని దేవతగా భావించుము. ఆమె యాజ్ఞలను తూ.చా. తప్పకుండా తక్షణము శిరసావహించవలెనని భావము. శివాజీ ఎన్నో ఇబ్బందులతో సతమతమవుతూ,మంత్రులతో మంతనాలు సాగించునపుడు వారు తల్లి పిలిచి నాకు వెంటనే ఎదురుగా వుండే సింహగడ కోటను సంపాదించి పెట్టవలెనని ఆజ్ఞాపించినది. శివాజీ వెనుకా,ముందు చూడకుండా తానాజీ అను సేనానాయకుని నాయకత్వంలో సైన్యము పంపి ఆ సింహగడను సంపాదించి ఇచ్చెను. కానీ ఆయనకు ప్రాణాధిక ప్రియుడైన తానాజీని కోల్పోయెను.

పితృదేవో భవ– తండ్రిని దేవుని భావింపుము. అనగా పైవలననే తండ్రి యాజ్ఞలను శిరసావహించవలెనని భావము.అట్లే ఆచార్యదోవోభవ–అతిథి దేవో భవ–సత్యం వద(సత్యమునే పలుకుము),మనకు సత్యం చెప్పుటకు రాదు. అసత్యమే ఎప్పటికీ చెప్పుదుము. పవిత్రమైన ఆర్య జాతిలో పుట్టి అనార్యుల మవుతున్నాము. స్వామీ! 25పైసలు సహాయం చేయమని బిచ్చగాడు అడుగును. లేదుపో అని అందుము. మన దగ్గరగా 25పైసలు లేవా? అబద్ధము సత్యమును రక్షించుకునే తెలివే లేదు.నేను ఇవ్వను అనవలెను కానీ,లేదు అనకూడదు. లాకేత్వము ఇవ్వనేరుదు గాకును కొమి ఇవ్వనేరడిట్టి దాతలు కలరే! అని మొన్న మొన్నటి బాచనిరాయుని గురించి కవులు స్తుతించినారు. ధర్మం చర! (వేదం తద్వారా ధర్మ శాస్త్రములలో చెప్పిన ధర్మముల ప్రకారమే నడచుకోవలెనే కానీ ఇతర ఉపదేశముల ప్రకారము ధర్మములను భ్రమ పడి ఆచరించరాదు) .

నీకును–నీతోటి సమాజమునకును కీడు చేయుపనులు మాత్రమే చేయుము. బ్రాహ్మణులందరునూ ప్రతి దినము సంధ్యావందనము,బ్రహ్మయజ్ఞము,దేవర్షి పితృ తర్పణము,బ్రహ్మచారులు సమిధా దానము,గృహస్థులు ఔపాసనము తప్పక తక్కువలో తక్కువగా ఇవి మాత్రమైనా చేయవలెను. అట్లే ఏకాదశి,ప్రతి మాస శివరాత్రి మొదలగు పవిత్ర దినములందు ఉపవాసాదులు చేయవలెను.సంవత్సరమునకు ఒక పర్యాయమైనను కనీసము ఒక పాదకృచ్ఛమైనను చేయవలెను. ఇట్లు చేయుచున్నచో రాగల వంద జన్మలకు మన జ్ఞానమునకును,ధర్మాచరణ శ్రద్ధకును,సుఖమునకును లోపముండదు.



ఇటీవల సింగపూర్ శ్రీరామకృష్ణ మిషన్‌వారు భగవద్గీత శ్లోకాల పోటీలను నిర్వహించగా దక్షిణ సింహపురిబ్రాహ్మణ సేవా సంఘ సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకట్రామన్ మనవరాల్ను చి॥అవ్యకుటకు మెమొంటో ఇచ్చి సత్కరించారు.పాప తల్లి అభిక్త హిందూ సాంప్రదాయాలను నేర్పించింది.




జాతీయస్థాయిలో పద్మశ్రీ కాకర్ల సుబ్బారావు ఉత్తమ సైటిఫిక్ రేడియోగ్రాఫర్ పేపర్ అవార్డుకు 17మంది పాల్గొనగా ఎమినెంట్ జ్యూరి సభ్యులుగా పవన్ కుమార్ పాప్లి, నాసిక్, (ఏ.ఐ.ఐయం.యస్– న్యూఢిల్లీ),వారు,కుమారి రాసగన చలాకు , శ్రీరామచంద్ర మెడికల్ కాలేజి,చెన్నైయ్‌వారు అవార్డును అందజేశారు.ఆమె తండ్రి చల్లా ఆంజనేయప్రసాద్,తల్లి శ్రీమతి చల్లా వాణిలు అభినందించారు.

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే **యజ్ఞోపవీతం**" మీ ఇంట్లో ఉండాల్సిందే!

# మళ్ళీ మళ్ళీ రామాయణం ఎందుకు చదవాలి?

- శ్రీలక్కరాజు శ్రీనివాసరావు,అద్దంకి.సెల్:9847166751.

వేదములచే తెలియబడు పరమపురుషుడు దాసరథి యై అవతరించగా వేదం వాల్మీకి మహర్షి నుండి రామాయణ రూపమున అవతరించినది ఇది భారతీయుల విశ్వాసం.

రామయణ ఒక పారాయణ గ్రంథం. సంసార జలధి నుండి ఆవలకు చేర్చే సాధనం. భక్తిజ్ఞానయోగముల సారం. మానవ వికాశానికి పరాకాష్ఠ నొందిన సాహిత్యం. సమిష్ఠి పాలనకు, కుటుంబ వ్యవస్థకు, పితృవాక్యాపాలనకు, అన్నదమ్ముల యెడల గల అనురాగములకు, భార్యాభర్తల అనుబంధాలు, తల్లితండ్రుల వాస్తల్యము,స్నేహితుల అనుబంధం, పక్షులు, వానరులు సైతం తమలాంటి జీవులుగా గౌరవించి, ఆదరించ డం,సత్యధర్మ పరాక్రమాలకు పరాకాష్ఠ అయిన సాహిత్యము రామాయణము.

చతుర్విధ పురుషార్ధములను బోధించు ఇతిహాసం. నవరసాల్లో కొత్త రకముల పాత్రలను వారినైజాలను తెలియ జేయు మహాకావ్యము రామాయణం.మహత్తర దృశ్యకావ్య మిది.

ఇది లోకోత్తరుడై శ్రీరామచంద్రుని ఆదర్శచరిత్రను చెప్పుచున్నందున రామాయణం అనియు,సకల స్త్రీలోకానికి తలమానికయైన ఆదర్శవంతమగు జీవనం కొనసాగించిన సీతాదేవి చరిత్రయనియు లోక కంఠకుడైన దశ కంఠనుని సంహరించుట వలన పౌలస్త్యవిధి అనే మూడు రకాల పేర్లను కలిగివున్నది. రామాయణం భారతజాతికి శిరోధార్యం. భారతీయ ఔన్నత్యం, వారి జీవితాదర్శములు వారి సభ్యతా సంస్కృతులు ఉదాత్తముగా వర్ణించబడిన కావ్యమిది.

అవతార పురుషుడైన శ్రీరాముడు మానవునిగానే జన్మించి పలు కష్టాలకు గురైనప్పటికీ,స్వధర్మమును వీడక ధర్మపథమలు అనుసరించి,లోకానికి **"రామోవిగ్రహవాన్ ధర్మః:"**అనునట్లు నడుచుకొనెను.వేదహితమైన కర్మలను అనుసరిస్తూ,జ్ఞానయోగ కరణములను సాధించెను. గృహస్థాశ్రమములు నిర్వహించాల్సిన సంధ్యోపాశనలు,గురుశుసృష, మహర్షులను ఆదరించుట,లోక కంఠకులైన రాక్షసులను సంహరించుట,భూతదయ,ప్రియ సంభాషణ,ద్విజదేవ, అతిధి పూజలు చేసెను. మానవులను ధర్మానుష్ఠాణమువైపు మరల్చుటయే మహర్షి ముఖ్యోద్ధేశ్యము.

భరతభూమి కర్మభూమిగా, యజ్ఞభూమిగా పేరుగాంచినది. భారతీయ మహర్షుల ఉదార మానసిక స్థితికి లోక కల్యాణ కాంక్షకు ప్రతీకలు. యజ్ఞశబ్దము,దేవ పూజ,హోమ కర్మ అను అర్ధాలలో ప్రయోగించబడును. ఈ యజ్ఞములందే సమస్తములు ఉత్పన్నమైనట్లు భగవత్‌గీతలో ఆచార్యుడు బోధించెను. అన్ని యజ్ఞములను సుఖభోగములను త్యాగం చేయమని సమాజ హితవును కోరుతున్నాయి.

రామాయణ రచనాకాలం ఏదైనా ధర్మం అనుష్ఠించబడుటకు ఇహపర సుఖములను త్యాగం చేయవలెనని తెలుపుచున్నవి. రాముడు ఎప్పుడు అవతార మహిమలు చూపలేదు. తాను శ్రీమహావిష్ణువు అంశయని కూడా ప్రకటించలేదు. ఒకానొక సాధారణ చక్రవర్తి కుమారుడిగా,నరుడిగా పలు కష్టాలు,ఓదార్పుకొనెను.ధర్మవైభవానికే తోడ్పడెను. అతడి ధర్మమే జీవన విధానం.

ఒకటేమాట,ఒకటే బాణం,ఒకటే సతి యనెడి లోకాన ఆదర్శములను పాటించి కృతార్ధుడయ్యెను.బహు భార్యాతత్వమును విడిచి పెట్టెను. పర స్త్రీల వ్యామోహం వదిలెను.ధర్మమే రూపముగా నిలిచెను. ప్రజలే దేవుళ్ళగా భావించి,వారిమాటే శిరోధార్యంగా పాటించి,నిండు చూలాలైన భార్య సీతమ్మను పరిత్యాగం చేసెను.శీల పరీక్ష చేసెను. మరొకసారి ప్రజలకోసం తన సుఖసంతోషాలు వ్యక్తిగతభోగాలు త్యజించెను. నియమ నిబంధనలు కలిగిన జీవితం గడిపెను. బౌద్ధులు, జైనులు రాముడిని అవతార పురుషుడిగా కొలిచారు. విష్ణువు అవతారంగా భావించారు. పలు రకాల ఆదర్శాలను పాటించి,లోకానికి ఆరాధ్యుడయ్యెను.ఆదర్శమహిళగా సీతాదేవిని కీర్తించారు.వీరి దాంపత్యము మహోదాత్తమైనది. అందుకే రామాయణ పర్వం ఆదర్శమైనది.




**టి.వి9 వారికి చెప్పండి మహాశయా!**

**ప్రతి బ్రేక్‌లో జ్యోతిషం మూడనమ్మకమని ప్రకటిస్తున్నారు..జైలులో కూర్చోబెట్టాలి!**

**జ్యోతిష్యం శాస్త్రీయమైనదే!-బొంబాయి కోర్టు సంచలన తీర్పు**

జ్యోతిషం శాస్త్రబద్ధమైనదే అని భారత ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. 5000సం॥ల క్రితం సైన్స్ అని ఆధారాల తో నిరూపితం. **ఇకపై ఎవడైనా జ్యోతిష్యం మూఢనమ్మకం అంటే నేరస్తులే"బొంబాయి హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది.**

## ఘనంగా శ్రీశైలంలో భాగవత సప్తాహం

స్థానిక శ్రీసదాశివానంద ఆశ్రమ ప్రాంగణంలో హైదరాబాద్ వాస్తవ్యులు నందిరాజు రవీంద్రనాథ్ శర్మ,అంజనీ కుమారీ దంపతులు ఆధ్వర్యంలో ఏప్రిల్ 22నుంచి 28 వతేదీ వరకు భాగవత సప్తాహం వైభవోపేతంగా నిర్వహింపబడింది. ఆచార్య రఘునాథశర్మ వారిచే భాగవత ప్రవచనం చేయబడింది. భాగవతంలోని రమణీయ ఘట్టాలను రఘునాధశర్మ ఉపనిషత్ వేదార్ధ ప్రమాణాలతో వివరించి శ్రోతలను మంత్రముగ్ధులను కావించారు.

రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక ప్రాంతాల నుండి బ్రాహ్మణ బంధువులు కుటుంబ సమేతంగా విచ్చేసి, సప్తాహంలో సమన్వయ సహకార సహృద్భావరీతిలో పాల్గొని భాగవత జ్ఞానాన్ని పొందారు. కె.రామకృష్ణశర్మ,కిరణ్శర్మ సోదరుల అర్చకత్వంలో శ్రీలక్ష్మీగణపతి హోమం,రుద్రహోమం,చండీయాగం నిర్వహించబడినవి.చివరి రోజున శ్రీరుక్మిణీ కళ్యాణం వైభవంగా కన్నుల పండుగలా జరిగినది. ఈ కార్యక్రమాలన్నీ లోక కల్యాణాన్ని,సమాజహితాన్ని ఉద్ధేశించి నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమాలలో సదాశివానంద ట్రష్టు వ్యవస్థాపక అధ్యక్షులు జొన్నలగడ్డ కామేశ్వరశర్మ అందించిన సహకారం మరువలేనిది. కార్యక్రమంలో పంగనామముల సూర్య ప్రకాశరావు,రిటైర్డ్ ఆర్.జె.డి,స్వర్ణ ప్రయాగరావు,సూరి వ్యాసకుమార్,మల్లాది విశ్వనాథన్,మద్దూరి సత్యనారాయణ ప్రసాద శర్మ, శ్రీమతి టి.కృష్ణప్రియ,బూదరాజు నారాయణ మూర్తి పాల్గొన్నారు. **(జే.కె.శర్మ,శ్రీశైలం)**

## యం.టెక్ విద్యార్ధినిని అభినంధించిన నారాయణ యాజమాన్యం




నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తరుపున నెల్లూరు ప్రముఖ వైద్యులు డా॥ సర్వేపల్లి విజయ కుమార్ కుమార్తై కు॥ సర్వేపల్లి స్కందదీక్షిత యం.టెక్ పరీక్షలో ప్రథమస్ధానం లభించినందుకు ఇటీవల అభినందించిన చిత్రం.

**వార్తలు**





## ఒంగోలులో జిల్లా బ్రాహ్మణ సంఘం కార్యాలయం ప్రారంభం

ఒంగోలులో జిల్లా బ్రాహ్మణ సంఘ కార్యాలయమును జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లాపల్లి వెంకట సుబ్బారావు మే నెల 2వ తేదీన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు,కోశాధికారి భండారం సాయికృష్ణ హాజరయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా చాగంటి నియామకం



చాగంటి కోటేశ్వరరావు చాలా బాగా మాట్లాడతారని, మంచి ప్రవచనం ఇస్తారని,అందరినీ స్ఫూర్తిదాయకంగా ముందుకు నడిపిస్తున్నారని ప్రజలు మెచ్చుకునే పరిస్థితిలో ప్రభుత్వం తరుపున ఆయనను ఉపయోగించుకుంటే బాగుంటుందనే ఉద్దేశ్యంతో సమాజ వికాసం కోసం చాగంటిని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.(దుర్ముఖి ఉగాది రోజు-8-4-2016)

***శుభ శకునములు:-***

సుహాసిని,వేశ్య,ఇద్దరు బ్రాహ్మణులు, దండధరుదు అయిన సూద్రుడు, మంగళవాధ్యములు,పుష్పములు,ఫలములు, ఛత్రం,చామరము, అశ్వము, ఏనుగు,వృషభము,పూర్ణకుంభ జల ము,చెరకు,అన్నము, పాలు,పెరుగు, మాంసం, కల్లు కుండ,పొగలేని అగ్ని,తేనె కుండ,చలువ వస్త్రములు, అక్షతలు, వీణ,మద్దెల, శంఖము,వధూవరులు, ఘంటానాధ ము, జయ శబ్దము,మంగళ వస్తువులు, అభిముఖముగా మృధుశీతల వాతము,అనుకూలమగు పశ్చాద్వాతము మొదలగు శకునములు శుభఫలములనిచ్చును.

**అశుభ శకునములు:-**

ఒంటి బ్రాహ్మణుడు,విధవ,కాషాయ వస్త్రధారి,కట్టెలు, పాము,కొత్త కుండ,నూనె కుండ,బిచ్చగాడు,కుంటి కుక్క, ముక్కులేనివాడడు, రోగి. అంధుడు,కుంటివాడు, రజశ్వల, ఒంటితుమ్ము,సకలించుట,వస్త్రాధికము (ఉత్తరియం) జారి పడుట,దురుక్తులు వినుట,భుజించి పొమ్మ నుట, నేను వచ్చెదననుట,ఈపూటవద్దనుట, ప్రధానవస్తువులు మరచుట, వేదికన దొరకక పోవుట,ఎదురుదెబ్బ తగులుట మొదలగు శకునములు అశుభఫలములు ఇచ్చును. ఇప్పటి వారు అవన్నీ పాత చింతకాయ పచ్చడి అనికొట్టి వేయవచ్చు కానీ, కానీ ఒకసారి గమనించి చూస్తే తెలుస్తుంది.

# కాలగమనం

- శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,
నెల్లూరు,సెల్: 9000700063.

కర్ణాటక రాష్ట్రంలో అది ఒక చిన్న కుగ్రామం.శంకరం,మాలతి భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు శంకర్‌,రాఘవన్ వ్యవసాయం వీరి జీవనం. శంకరన్ తల్లితండ్రులకు తోడు నీడగా వుండి,ఇంటిపనులలో విద్యలో దిన దినాభివృద్ధి చెందుతున్నాడు. కానీ రాఘవన్ విద్యలోగానీ,ప్రవర్తనలో గానీ,కుటుంబ విషయాలను పట్టించుకొనక జులాయిగా తిరుగు చుండినాడు. శంకరన్ ఉన్నత విద్య కొరకు వారి తల్లితండ్రులు వారికి వున్న ఆస్థిని అమ్మి ఉన్నత విద్య చదివించి విదేశాలకు పంపించినారు. అచ్చటనే శంకరన్ వివాహం చేసుకుని విదేశాలలో స్థిరపడి తల్లితండ్రుల పోషణ గానీ, ఇంటి బాధ్యతలు గానీ పట్టించుకోలేదు.

ఇలావుండగా వారి తల్లితండ్రులు వృద్ధాప్య దశలో వుండగా వారికి జీవనాధారం లేక ఇబ్బంది పడుచుండినారు. రాఘవన్ కాలగమనంలో తన జీవనశైలిలో మార్పు రాబడి కూలి పనులు చేసి, తన తల్లితండ్రులను పోషించుచూ,గ్రామంలో ప్రతివారికీ తలలో నాలుక ద్వారా సహాయ సహకారములు అందించు చుండినారు. రాఘవన్‌కు గ్రామంలో మంచి పేరు వచ్చినది. భార్య విద్యావతి. ఇద్దరు కుమారులు. కూలిపనులు చేసుకుంటూ,తీరిక సమయంలో గ్రామంలోని విద్యాలయంలో కొంత విద్యను అభ్యసించినది. ఈ పరిస్థితులలో వారి తల్లీ,తండ్రి గతించినారు. గ్రామంలోని పెద్దల సహాయ సహకారములతో అగ్నిమాపక శాఖలో చిరు ఉద్యోగం సంపాదించినాడు. శిక్షణ కూడా పొంది ప్రక్కన గల నగరంలో ఉద్యోగం చేయుచుండినాడు.

సెలవుల కారణంగా రాఘవన్ గ్రామమునకు వచ్చి వుండినాడు. ఒకరోజున ఆ గ్రామంలో 80సం॥ల వృద్ధురాలు ఇంటిలో మంటలలో చిక్కుకుని భయభ్రాంతురాలై అరవసాగినది. గ్రామస్థులు ఆ మంటలకు భయపడి ఏమీ చేయలేని పరిస్థితిలో భయాందోళనలో వుండినారు. ఆమె ఇంటిలో ఎవరూ లేరు. తనకు మరణమే శరణ్యమని తలచినది. ఆమె అరుపులు అరణ్యరోధన అయినది. ఆదారిన పోవుచున్న రాఘవన్ పరిస్థితి గమనించి వెంటనే ఆఇంటిలోనికి కిటికీ గుండా ప్రవేశించి,చాకచక్యముగా ఆ మాతృమూర్తిని రక్షించి వెలుపలకు తీసుకుని వచ్చినారు. ఆమె ప్రాణాపాయం నుండి కాపాడిన రాఘవన్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపినారు. ఆమె పేరు శ్యామలా భాయి. తనకు ఎవరూ లేరని నీ పేరు ఏమని, ఇంత త్వరగా ఎలా కాపాడావని అడిగింది.నా పేరు రాఘవన్,నేను ఈమధ్య అగ్నిమాపక శాఖలో చేరి,శిక్షణ పొందినాను. ఈ దారిన పోతూ సంఘటన గమనించి,వెంటనే నిన్ను రక్షించగలిగానని తెలిపినాడు. నాకు నా అన్నవారు లేరని చెప్పి, ఇంటిలో బీరువాలో వున్న రూ.10వేల నగదు కట్టను వానికి ఇవ్వ ప్రయత్నం చేసినది. కానీ రాఘవన్ డబ్బు తీసుకోవడానికి నిరాకరించాడు.ఆమె అశ్రునయనాలతో నేను నీకు చాలా ఆనందంగా ఇస్తున్నాను, తీసుకోవలసిందిగా కోరింది. గ్రామస్థులు చెప్పిననూ, తాను వృత్తిపరంగా సహాయ సహకారాలు అందించినాను తప్ప ఎలాటి లాభాపేక్షతో చేయలేదని చెప్పినాడు. ఈలోగా గ్రామస్థులు అగ్నిమాపక శాఖ వారికి తెలిపియున్నందున వారుఆ గ్రామమునకు వచ్చి,తమ ఉద్యోగి చేసిన సాహసచర్యకు గుర్తింపుగా అతనికి పదోన్నతిని ఇచ్చి సత్కరించినారు. ఆ సమయమున వృద్ధురాలు తన బాధ్యతగా ప్రభుత్వాధికారుల చేతులమీదుగా ఒక లక్ష రూపాయల చెక్కును బహుకరించినది. చూడండి. కాల గమనంలో వ్యక్తి జీవితము ఎలా మార్పు చెందుతుందో కదా!

# హస్తసాముద్రికం అంటే...

జ్యోతిష్యంలో హస్తసాముద్రికం శాస్త్రం కూడా ఒక భాగం. దీనిలో మనిషి యొక్క అవయవాల పొందికను,తీరును బట్టి అతని జీవితాన్ని చదువవచ్చు. దీనిలో హస్తసాముద్రికం ఒక విశిష్ట విద్య. వేళ్ళ అమరిక మంచి మనస్తత్వాన్ని తెలియజేస్తుంది. హస్తరేఖలు ఇంకా అనేక జీవిత వివరాలను తెలియజేస్తుంది. జ్యోతిషం కంటే ఇది నేర్చుకోవడం తేలిక. కారణమేమంటే దీనిలో విశ్లేషణలు వుండవు. క్లిష్టమైన గ్రహకారకత్వాలు వుండవు. ఉన్నవిషయం కళ్ళకు కట్టినట్టు కన్పిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే ప్రతిమనిషి తన జాతకాన్ని తన చేతులో వుంచుకుని తిరుగుతూ వున్నాడన్నమాట.

***ఉదాహరణకు:*** ఉంగరపు వేలు చూపుడు వేలు కన్నా పొడవుగా వుంటే క్రియాశీలురు,ధనికులు అవుతారు.ఇది హస్తసాముద్రికంలో ఒక సూత్రం. ఒక విదేశీ యూనివర్సిటీలో స్టాటిస్టికల్ స్టడీ చేసి ఇది నిజమేనని తేల్చారు. ఎరదు,ఎలా జరుగుతుందని వారి బుర్రలకు తట్టలేదు. శాస్త్రం దీనిని వివరించి చెప్పింది. ఉంగరం వేలు సూర్యునికి సూచిక. చూపుడు వేలు గురువుగారికి సూచిక. ఉంగరం వేలు పొడవుగా ఉన్నప్పుడు అతనికి ఉత్సాహం,దూసుకునిపోయే తత్వం,క్రియేటివిటీ,ధైర్యం వుంటాయి. తినడం కంటే పనిచేయడంపై ధ్యాస ఎక్కువగా వుంటుంది. వీరు ధనాన్ని,ఇన్‌ఫ్లూయన్స్‌ని సంపాదిస్తారు. ఆయా వ్యక్తిత్వ లక్షణాలు ఈ విధంగా ఆయా శరీర భాగాలలో ప్రతిబింబిస్తుంటాయి.డిఫెక్టివ్,ఇన్‌డిఫెక్ట్ లాజిక్‌లను ఉపయోగించి ఇలాంటి పరిశీలన ద్వారా మనిషి మనస్తత్వాన్ని,అతని అలవాట్లను స్వభావాన్ని దానిబట్టి భవిష్యత్తుని ఊహించవచ్చు. ఇది చాలా వరకు నిజం అవుతుంది.

# అమెరికాలో నెలనెలా తెలుగు వెన్నెల ఉగాది కార్యక్రమం.






ఏప్రెల్ 30వతేదీ దిగ్విజయంగా ఉగాది సాహిత్య సమ్మేళనం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగిన ఈ సుదీర్ఘ సామిత్య కార్యక్రమానికి ఆస్టిన్ శృమ్ ఏంటేనియో,డల్లాస్ టెంపుల్ నగరాల నుండి కూడా 150మంది కి పైగా తెలుగు సాహిత్య అభిమానులు తరలివచ్చారు. దీప్తి పెండ్యాల స్వాగత వచనాలతో చిన్నారులు అలకానంద,గాయత్రి,సంహిత ప్రార్ధనా గీతం శ్రావ్యంగా ఆలపించగా,సభ ప్రారంభం శుభప్రదంగా జరిగింది. వంగూరి చిట్టెన్ రాజు తమ కీలక ఉపన్యాసంలో ఉగాది సాహిత్య సమ్మేళనం విశిష్టతను వివరించారు. ప్రధాన అతిధి సుప్రసిద్ధ కవి అనువాదకులు డాక్టర్ ముకుంద రామారావు(హైదరాబాద్) వారు “వలస వేదన”–“నా కవిత్వం” అనే అంశంమీద సభికులకి ఎంతో ఆశక్తికరమైన ప్రసంగం చేశారు.లబ్ద ప్రశిష్టుడైన ప్రత్యేక ఆహ్వానితులు న్యూ జెర్సీ వాస్తవ్యులు తమ్మినేని యెదుకుల భూషణ్ సి.పి.బ్రౌన్ సేవలు అనే అంశంపై సౌత్ కెరోలైన వాస్తవ్యులు విన్నకోట వి శంకర్ అనువాద కవిత్వం,డాలస్ నివాశి చంద్ర కన్నెగంటి కథ “మారుతుందా” అనే అంశం డాలక్ వాస్తవ్యులు ప్రొఫెసర్ పూదూరు జగదీశ్వరన్ అల్లసాని జిగిబిగిలు,జగదీశ్వరన్ మల్లియలు–అనే అంశం ఆస్టిన్ నుంచి వచ్చిన సత్యం,మందపాటి “కాదేది కథకనర్హం” అనే అంశం కురించి చక్కటి ప్రసంగాలు చేయగా చెన్నైయ్ వాస్తవ్యులు సుప్రసిద్ధ పాత్రికేయులు రేడియోప్రయోక్త డా॥పి.యస్.గోపాలకృష్ణ “ఏఆటకామాట” అనే అంశంపై తెలుగు,తమిళ,కన్నడ,మళయాళి భాషల వున్న మాటల సారూప్యత మీద అద్భుతమైన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. రెండు విడతలుగా జరిగిన స్వీయరచనా విభాగంలో పొన్నపల్లి దేవగుప్తాపు శేషగిరిరావు,ఉమా పోచంపల్లి, ఉమా భారతి,శ్రీదేవి జ్యోశ్యుల, ప్రియా పెండ్యాల ఆంగ్ల కవిత తుమ్మల కుటుంబరావు,రాజేశ్వర్ టేకమల్,నాగ అంజిపూడి,మల్లికార్జున్ పాల్గొన్నారు.

ఈ సాహిత్య సమ్మేళనంలో కవి ముకుందరావు అదే గాలి బృహత్ గ్రంథాన్ని గోపాల కృష్ణ పరిచయం చేయగా,విన్నకోట రవిశంకర్ విశ్లేషించగా,వంగూరి చిట్టెన్‌రాజు ఆవిష్కరిచారు.పద్మదేవ గుప్తాకు విరచిత పద్మపద్యవాహిని అను గ్రంథాన్ని శ్యాంయాంటోనియా నివాశి మాధవరావు,టెంపుల్ నివాశి గిరిజాశంకర్,కే.టీ నివాశి చిలుకూరి సత్యదేవులు పరిచయం చేశారు. తమ్మినేని యదుకుల భూషణ్ గత 10ఏళ్ళగా అనువాదం, కవిత్వం,భాషా సేవలకి గుర్తింపుగా ప్రధానం చేస్తున్న సి.పి.బ్రౌన్ పురస్కార ప్రధానం ఈ యేడు ముకుంద రామారావును ఎంపిక చేయగా ఈ సాహిత్య సమ్మేళణంలో ఆ ప్రతిష్ఠాత్మక పురస్కార జ్ఞాపిక నగదు బహుమతి వంగూరి చిట్టేన్ రాజు విన్నకోట రవి శంకర్ చేతులు మీదుగా ముకుందరామారావు అందుకున్నారు.యదుకుల భూషణ్,మధు పెమ్మరాజు కవిని సత్కరించారు.తుపరి అంశంగా వంగూరి ఫౌడేషన్ ఆఫ్ అమెరికావారి 21వ ఉగాది ఉత్తమ రచనల పోటీలో విజేతలైన స్ధానిక రచయిత్రులు ఉమాభారతి,శ్రీదేవి జ్యోశ్యుల,ప్రశంసాపత్ర బహుకరణ ,సాయాచకొండ చేతులమీదుగా జరిగింది. సభకి ఉగాది సాహిత్య సమ్మేళణ సాంప్రదాయాన్ని పాటిస్తూ,ఆహ్వానిత అతిధులు అందరికీ వేదిక మీద పారితోషికాలతో చిరు సత్కారం జరిగింది.

ఈ కార్యమాలను చిలుకూరి సత్యదేవ్,మధు పెమ్మరాజు అత్యంత సమర్ధవంతంగా నిర్వహించి,అందరి ప్రశంసలు అందుకున్నారు. శ్రీనివాస పెండ్యాల సముచితంగా చేసిన వందనసమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

## బాలాజీ నగర్ బ్రాహ్మణ సంఘ భవనములో ప్రారంభించిన ఆధ్యాత్మిక గ్రంధాలయం

నెల్లూరు నగరంలో స్వంత భవనము మరియు కళ్యాణమండపము కలిగిన బ్రాహ్మణ సేవా సంఘం బాలాజీనగరు వారు తమ సభ్యుల కోరిక మేరకు మే 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు స్వయంపాకుల శ్రీనివాసుల గారిచే కళ్యాణమంపంలో గ్రంథాలయం ప్రారంభించినారు. ఆదే రోజు వార్షిక సర్వసభ్యసమావేశమునకు విచ్చేసిన అధిక సంఖ్యలో సభ్యులు మరియు స్ధానిక బ్రాహ్మణులు ఈ గ్రంధాలయం సేవలను ఉపయోగించుకోవలసిందిగా అధ్యక్షులు శనగవరపు సత్యనారాయణ కోరారు. పుస్తకములను దాతలు విరాళంగా అందజేశారు. కార్యదర్శి మామిళ్ళపల్లి కాంతారావు వందన సమర్పణేశారు. సంఘంయొక్క మాంధ్యమిక విధ్యానిధికి రూ. 3లక్షలు విరాళాలు అందాయి. **(వంకా శ్రీహరి ప్రసాదరావు)**



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

*గత సంచిక తరువాయి . . .*

***ప్రశ్న: వేదధర్మాన్ని ఆచరించే వ్యక్తులకు జీవనం విషయంలో లోటు రాదంటారు. ఎందుకు?***

**జవాబు:** వేదం ద్వారా శాస్త్రాలలో చెప్పబడిన ధర్మాలు పాటించేవారికి కష్టాలు వుండవు. **ఉదాహరణ:-** ప్రతి మనిషి అనుబంధానికి లోనై కష్టాలు పొందుతాడు. ప్రతి మనిషికీ విద్యా,భోజనం అవసరం. భోజనం సంపాదించుకోవడం అలవాటైతే వారికి సామాన్యంగా ఇక సమస్యలు వుండవు. అలా భోజనం సంపాదించుకోవడం కూడా చిన్న నాటినుండే అలవాటు చేస్తుంది వైదిక ధర్మం. **"భిక్షాచర్యం చర ఆచార్య ధినోభవ"** అని వేదం తెలిపింది.**"గర్భాష్ట మేష బ్రాహ్మణముపన యీస"** 8వ సంవత్సరంలో ఉపనయనం చేసి ఆచార్యుని ఆధీనంలో విజ్ఞాన ఆర్జన చేయుటకు వెళ్ళిన వ్యక్తి అనుబంధాలకు లొంగడం జరుగదు. అలాగే అతడు భిక్షాటన ద్వారా ఆహార సంపాదన అలవాటు పడి జీవనం భయం లేకుండా చేస్తాడు. అందుకే వేద ధర్మాలను ఆచరించేవాడికి లోటురాదు. భయం లేదు. నేటి సమాజంలో సంపాదన కూడా విద్యయే. అనేది తెలియక దానిని చిన్ననాటినుండి అలవాటు చేయక 22సంవత్సరాల నుండి సంపాదన అనే విద్య అలవాటు చేయడం తప్పు అని నా ఉద్దేశ్యం. అందుకే వృత్తి విద్యా కోర్సులు తప్పని సరి చేయాలి. కొంత వయస్సు వచ్చినది మొదలు సంపాదించుకుంటూ చదువుకోవడం అలవాటు చేయడం మంచిది.

***ప్రశ్న: నవగ్రహాలకు గర్భాలయాలు వుండవు. ఎందుకు?***

**జవాబు:** నవగ్రహాలకు విడి విడిగా ఆలయాలు కట్టేటట్లయితే గర్భగుడి కట్టవచ్చు. అరసవిల్లి సూర్యనారాయణుడు అలాగే ఉన్నాడు కదా! తమిళనాడులో వైధీశ్వరన్ కోయల్ దగ్గర నవగ్రహాలకు విడిగా గర్భాలయాలకు ఆలయాలు వున్నాయి. నవగ్రహాలు ఒక పీఠంమీద నిర్మాణం చేసినపుడు ఆ విగ్రహాలు అష్టదిక్కులకు అభిముఖంగా వుంటాయి. అలా వున్నప్పుడు గర్భాలయ నిర్మాణం చేయరాదు. కారణం గర్భాలయంలోని ఏ విగ్రహానైనా సరే భక్తులు ఎదురుగా వుండి చూచునటుల విగ్రహాలు ఏర్పాటు అవుతాయి. అది నవగ్రహాలలో సూర్య,శుక్రులు మాత్రమే భక్తుడికి అభిముఖంగా వుండి, మిగిలినవి వేరు వేరు దిక్కులలో వుంటాయి. కావున వాటిని దర్శించుటకు భక్తుడు విగ్రహం దగ్గరికి వెళ్ళవలసిందే. లేనిదే ఆపీఠం మీద మిగిలిన విగ్రహాలు దర్శనీయం కాదు. అందువలన భక్తులందరూ లోపలకు వెళ్ళాలంటే గర్భాలయం లాగా నిర్మాణం చేస్తే ఆగమ ధర్మాలకు విరోధం అవుతుంది. కావున ఒక పీఠం మీద 9విగ్రహాలు ఉంచినపుడు గర్భాలయాలు నిషేధమే.

***ప్రశ్న: కలిలో సన్యాసాశ్రమం నిషేధమా?***

**జవాబు:** అయ్యా! సన్యాసాశ్రమం నిషేధమైతే శంకరాచార్యుల వారు,విద్యారణ్య స్వామివారు మనకంటే విద్య తక్కువ వారు కాదు కదా? వారు సన్యాసము తీసుకొని, వారి తర్వాత తరాలవారు సన్యాసం వైపు మళ్ళే లాగా చేసారు. అది నేడు కూడా వారి పరం పరలో పీఠాలు,పీఠాధిపతులు వారి శిష్యులుగా సన్యాసులు (యతీశ్వరులు) వస్తున్నారు. మరి మనకంటే వారు ఆర్యవిజ్ఞానం మీద ఎక్కువ జ్ఞానం వున్నవారే కదా. వారు తీసుకువడం తీసుకున్నాక ఇంకా విద్యాశోధన చేయడం అందరికీ వాటిమీద విజ్ఞానం కలిగేలాగా ఉపన్యసించడం కొత్తవారికి సన్యాసదీక్ష ఇవ్వడం చేస్తున్నారంటే కలిలో సన్యాన దీక్ష అవసరం తప్పులేదు అనేటి వంటి వాదన కూడా గ్రంథస్థం కూడా వుండి వుంటుంది. మనకు అంతటి పరిజ్ఞానం కారణంగా మనకు తెలిసిన నాలుగు మాటలే శాస్త్రం అనుకుంటున్నాం. అది తప్పు. ఇంకా శోధిద్దాం,తెలుసుకుందాం. కలిలో సన్యాశాస్త్రమం నిషేదం కాదని శృంగేరి,కంచి వారిని అనుసరించిన యతీశ్వరులను బట్టి తెలియుచున్నది.

***ప్రశ్న: అభాండములు తొలగాలి. అభాండములు రాకూడదు అనుకుంటే ఏ అనుష్ఠానం చేయాలి? మరి ప్రాముఖ్యత పొందాలి అంటే ఏ అనుష్ఠానం చేయాలి?***

**జవాబు:** అభాండమంటేనే ఏ ప్రమేయం లేని విషయంలో మాటపడడం. జరిగిన యథార్థం ఏమిటో తెలియనివారు మరియు యదార్థం గురించి తెలుసుకునే ప్రయత్నం చేయలేని మూర్ఖులు. తెలియక ఏ విషయం గురించి మాట్లాడినా వారిని అజ్ఞాని అంటాము. మరి అజ్ఞానులను,మూర్ఖుల గురించి చింతిస్తే, మనం ఇంకా దిగజారిన వారము అవుతాము. కావున వాటిని పట్టించుకోకూడదు. రామావతారంలో సీతగూర్చి పట్టాభిషేకం తర్వాత జనాపవాదం విని రాముడు సీతను మళ్ళీ అరణ్యాలకు పంపాడు. అయితే అది ధర్మకార్యం. అలాగే కృష్ణావతారంలో శమంతకమణి విషయంలో వచ్చిన అపవాదు గూర్చి కృష్ణుడు జాంబవంతుడతో యుద్ధం చేయలేదా? ఇది విధిలీల. వారికి క్షాత్ర ధర్మం కూడా ముడి పడి వున్నది. అయితే సామాన్య మానవులు అభాండములు,అపవాదులు విని సరిచేసుకోవాలి. అనుకుంటే అధిక శ్రమ పొందుతారు. క్షత్రియ ధర్మం ప్రకారం ప్రభువులు అపవాదులు,అభాంధములు లేకుండా రాకుండా జీవనం చేయాలి. అయితే మానవులందరూ అభాంధము లేని జీవితం గడపాలిజ అంటే సూర్య ఆరాధన చాలా విశేషమైనది. జ్యోతిష శాస్త్ర ప్రకారం సంఘంలో అధిక గౌరవ మర్యాదలను ఇచ్చేవాడు రవి. అందువలన నిత్యం సూర్య ఆరాధన చేస్తూ వంటే అభాంధములు లేకుండా మంచి గౌరవ

మిగతా ప్రక్కపేజీలో . . .

22వ పేజీ తరువాయి . . .

మర్యాదలతో జీవవనం చేయవచ్చు. సూర్య ఆరాధనలో సంవత్సర దీక్ష విశేషం. నాత్యం సూర్యోదయ, అస్తమయ కాలములో నిదురించుట పనికి రాదు. ఆ సమయంలో భుజిం పరాదు. ఇల్లు శుభ్రంగా వుంచాలి. ప్రతి ఆదివారం ఏక భుక్తం, బ్రహ్మచర్యం విశేషం. ఇలా సూర్యుని వ్రత నియమాలు పాటించాలి. అలాగే రోజూ 12సార్లు ఆదిత్య హృదయం పారాయణం చేసిన వారికి ఆరోగ్యము, ఐశ్వర్యం, సంఘంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. నిత్యం శ్రీకృష్ణుని శమంత కోపాఖ్యానం చేయుట వలన అభాంధాలు తొలుగుతాయి.

***ప్రశ్న: శుక్రవారం నిశ్చితార్థం, వివాహం చేయకూడదా?***

**జవాబు:** జ్యోతిష ధర్మశాస్త్రజ్ఞులు ఎవరూ కూడా శుక్రవారం విషయంలో నిషేధం చెప్పలేదు. అంతేకాకుండా శుభగ్రహాధిపత్యం వున్న పూర్ణేందువారం బుధవారం గురువారం శుక్రవారం చాలా విశేషమని చెప్పారు. అందువలన శుక్రవారం గురించిన అపోహ మాత్రమే అప్పగింతలు శుక్రవారం చేయకూడదని కొందరు వాదిస్తారు. అది కూడా సరికాదు. కారణం అనేది వేడుక అంతేకానీ శాస్త్రం కాదు. ఇక వివాహం, నిశ్చితార్థం విషయం కూడా పసుపు, కుంకుమ శుక్రవారం పెట్టవచ్చా? అని కొందరు వాదన. శ్రావణ శుక్రవారం నోములు నోచుకుంటూ పసుపు, కుంకుమలు పెడుతూ వుంటే లేని ఆలోచన శుక్రవారం నిశ్చితార్థ విషయంలో ఎందుకు అక్కర లేని వాదన. మన సంస్కృతిలో మన ఇంటికి వచ్చిన ప్రతి సువాసినీ స్త్రీకి పెట్టి పంపాలి. అది సౌభాగ్య వృద్ధి. మనం ఎవరింటికి వెళ్ళినా పెట్టించుక రావాలి. అలాచేయడం సౌభాగ్యవృద్ధి మరియు మంగళకరము. అయితేవద్దు. శుక్రవారం మాత్రం మన ఇంటికి వచ్చిన ఆడపిల్లలను పంప కూడదు. అంత వరకే పట్టింపు. వివాహమునకు చెప్పబడిన ప్రతి నియమం నిశ్చితార్థమునకు కూడా వర్తి స్తుంది. ఆడపిల్ల ప్రయాణ విషయానికి వున్న శుక్రవార నియమ పట్టింపులను దీనికి వర్తించ కూడదు.

### మే 11న ఒంగోలులో సామూహిక ఉపనయనాలు

ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి వారి నిర్వహణలో అనెల 11వతేదీన ఒంగోలులోని రంగరాయుని చెరువుఉకు సమీపంలోని శుభప్రద కమ్యూనిటీ హాలులో సామూహిక ఉపనయనములు జరుగును. వివరాలకు: 9705456900, 9440266333,9848135643లను సంప్రదించ వచ్చు.

## దుర్మఖ-దుర్ముఖి సంకల్పం ఎలా చెప్పాలి ?

- శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,

***దుర్మఖ - దుర్ముఖి ఈరెంటిలో ఏపదం సరిఅయ్యింది. మనం ఏ పదం వాడుకొని సంకల్పం చెప్పాలి?***

చిన్నతనంలో పెద్దబాలశిక్ష ఆధారంగా పిల్లలకు పాఠం చెబుతూ దుర్ముఖి అని చెప్పారు. గత పంచాంగాలలో పంచాంగకర్తలు దుర్మిఖి అని హెడ్డింగ్ పెట్టారు. కానీ ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోద, ప్రజాపతి అనే శ్లోక ఆధారంగా చూస్తే, **నందనో విజయశ్చైవ జయో మన్మధ దుర్ముఖౌ** అని వినియోగించారు. సంస్కృత వ్యాకరణం ప్రకారం **దుర్ముఖి శబ్దం నిశ్చయమే దుర్ముఖి శబ్దము తప్పు. దుర్ముఖౌ అని అకార పుంలింగ శబ్దం ఉపయోగించారు. దుర్ముఖః, దుర్ముఖౌ, దుర్ముఖాః శబ్దం వలన దుర్ముఖి అనే మారి ఎందుకు వచ్చిందో అని శోధిస్తే తెలుగులో పదంగా వినియోగం చేశారు.** మరి పూజలు, వ్రతములు, యాగములు, యజ్ఞము, దేవాలయ విధి నిర్వహణలు మొదలగునవి చేయు సందర్భంలో సంకల్పం చెప్పవలెను కదా! అపుడు అందరూ సంకల్పములో దుర్ముఖి నామ సంవత్సరం అని చెప్పాలి. అందరికి నానుడి దుర్ముఖి అని వున్నది. పంచాంగములో దుర్ముఖ అని వ్రాసే వారు ఎందుకు ఇలా పెడగా వ్రాసారని అనుమానం వ్యక్తం చేశారు. వక్రభాష్యం చెబుతుంటారు. అందుకే అందరితోపాటు నారాయణ అనే సామెత ఆధారంగా మనవారు ఈ విధానం అమలు చేశారు. ఇక సంకల్పాలు సంస్కృతంలో చెప్పాలి, తెలుగులో చెప్పరాదు. ఇది కారణంగా చెప్పిచూస్తే అన్ని సంకల్పాలలో దుర్ముఖ వాడండి. దుర్ముఖి అనేది తప్పులేదు.

### మార్టూరులో వేదస్మార్తప్రవర్తక పరీక్షాపరిత్ వారి 44వ వార్షిక సభాసమావేశములు

ఒంగోలుకు చెందిన వేదస్మార్తప్రవర్తక పరీక్షాపరిషత్ వారి 44వ వార్షిక సభాసమావేశములు మేనెల 11వతేదీ నుండి 13వతేదీ వరకు మార్టూరు మండలం రాజువారిపాలెంలో శ్రీకోదండ రామస్వామి సన్నిధిలో కీ॥శే॥ ఉప్పలపాటి సరసరాజు, శ్రీమతి రాజ్యలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం తెరుపతిరాజు, అన్నపూర్ణ దంపతులు మరియు కుటుంబ సభ్యుల సహకారంతో **"వేదసభ"**ను నిర్వహించ నున్నట్లు నిర్వాహకులైన నేలభోట్ల సత్యనారాయణ శాస్త్రి మరియు కార్యవర్గ పభ్యులు తెలిపారు. గ్రామ పురోహితులు కోటరాధాకృష్ణమూర్తి సహకారంతో నిర్వహింపబడును.

**బ్రాహ్మణుడిగా గర్వపడు, బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు. ఆదర్శవంతునిగా ప్రవర్తించు . ఇదే మన ఆస్థి.**

# బ్రాహ్మణ కార్పొరేషన్ వార్తలు

## బ్రాహ్మణ మహిళలకు వడ్డీలేని రుణాలు

ఏలూరు,ఏ.పి.బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా స్త్రీశక్తి పథకంలో వడ్డీలేని రుణాలు అందించేందుకు నిర్ణయించినట్లు సొసైటీ డైరెక్టర్ ఎం.బి.ఎస్.శర్మ తెలిపారు. 3నుంచి10మంది మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడి,రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా గ్రూపునకు గరిష్టంగా 10నెలల కాలానికి రూ.25వేలు రుణం అందిస్తామని తెలిపారు. మూడోనెల నుంచి 10వాయిదాల్లో రుణం తిరిగి చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. గ్రూపు సభ్యులకు రూ.120 భీమా వర్తించేలా ఈ పథకాన్ని రూపొందించామని,నెలకు 52గ్రూపులు చొప్పున రూ.14లక్షలను రుణాలు మంజూరు చేస్తామని వివరించారు. బ్రాహ్మణ కుల ధ్రువీకరణ పత్రాలను దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్లు సైతం ఇచ్చేలా జీ.ఓ.తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బ్రాహ్మణ యువతకు మోటార్ సైకిళ్ళ కొనుగోలుకు రుణసౌకర్యం, సొంతంగా చిన్న కమతాల సాగు చేసుకునే వారికి పంట రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని వివరించారు.

### ఇంటర్,డిగ్రీ చదువుతున్న వారికి-

ఇక ఇంటర్,డిగ్రీ చదువుతున్నవారికి రూ.10వేల నుంచి రూ.20వేల స్కాలర్‌షిప్ ఇస్తున్నట్లు తెలిపారు. దీనికోసం 14, 500మంది దరకాస్తు చేసుకుంటే ఇందులో అర్హులుగా గుర్తించిన 11,125మందికి రూ.31కోట్లు ఇచ్చినట్లు చెప్పారు.

### సబ్సిడీ రుణాలు

రూ.3లక్షల లోపు రుణాలకు రూ.50శాతం సబ్సిడి,మిగిలిన సొమ్ము బ్యాంకుల ద్వారా రుణం పొందవచ్చు.ఇలా రుణం సమకూర్చుకోలేని వారికి విజయవాడలోని ఏ.పి.బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా వడ్డీలేని రునం ఇచ్చేలా చర్యలు చేపట్టినట్లు వెంకట్ తెలిపారు.

**యజ్ఞోపవీతం చేతపట్టి బ్రాహ్మణుడిగా గర్వపడండి!**
**బ్రాహ్మణ కార్పొరేషన్ సేవలను వినియోగించుకొని తలెత్తుకు జీవించండి!తోటి బ్రాహ్మణునికి సహాయపడండి!!**

## పేద వృద్ధ బ్రాహ్మణులకోసం పెన్షన్ పథకం

రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా 60 ఏళ్ళు దాటిన పేద వృద్ధ బ్రాహ్మణులకోసం కాశ్యప పథకం ద్వారా నెలకు రూ.వెయ్యి చొప్పున ఇవ్వబడుతుందని కార్పోరేషన్ ఎం.డి. చంగవల్లి వెంకట్ తెలిపారు.60ఏళ్ళు దాటిన భార్యాభర్తలిరు వురికీ ఈ పెన్షన్ అందజేస్తొన్నారు. వార్షిక ఆదాయం 75వేల సంవత్సర ఆదాయ పరిమితికి లోబడినవారే ఈ పథకానికి అర్హులని వారన్నారు. ఆన్‌లైన్ ద్వారా జూన్ 30వ తేదీలోగా దరకాస్తు చేయాలని వారు తెలిపారు.ఈ పెన్షన్ కోసం అభ్యర్థులు ఆధార్,కుల ధ్రువీకరణ సర్టి ఫికెట్, నివాసం,బ్యాంకు ఖాతా జెరాక్సుతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన కోరారు.

### ఉచిత వైద్యపథకం

వార్షిక ఆదాయం రూ.25లక్షల లోపు వుండి 50ఏళ్ళపైబడిన వారికి ఎన్జీఆర్ ఉచిత వైద్య సేవ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు వెంకట్ తెలిపారు.

### శిక్షణా శిబిరాలు


సివిల్‌సర్వీసు ,ప్రొఫెషనల్ కోర్సులకు మాత్రమే ఇస్తున్న ఉచిత శిక్షణను,గ్రూప్-1,2 పోస్టుల అభ్యర్థులకుకూడా ఇవ్వాలని నిర్ణయిం చినట్లు ఆయన తెలిపారు.

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాఫీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ పంపండి.ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన.-సంపాదకులు

వార్తలు

## మధుర కృష్ణమూర్తి శాస్త్రి కన్నుమూత



జ్యోతిషవాస్తు ముహుర్తాలలో పండితుడిగా ఖ్యాతి గడించిన వ్యక్తి. విదేశాలలో జ్యోతిష శాస్త్రంపై ప్రసంగాలు చేశారు. రాజమహేంద్రవరం జ్యోతిషవాస్తుప్రశ్న ముహుర్త విభాగాలలో పండితుడు. మహామహోపాధ్యాయ జ్యోతిష విజ్ఞాన భాస్కర మధుర కృష్ణమూర్తి శాస్త్రి(88) తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆయన స్వగృహంలో కన్ను మూసారు.ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు,నలుగురు కుమారైలు వున్నారు. గత ఏడాది గోదావరి పుష్కరాల తర్వాత వయోభారంతో ఆయన ఇంటికే పరిమితమయ్యారు. 1928, ఫిబ్రవరి 28వతేదీన పశ్చిమ గోదావరి జిల్లా ముక్కామల గ్రామంలో మధుర కృష్ణమూర్తి శాస్త్రి జన్మించారు. 8వ తరగతి వరకే లౌకిక చదువు చదివిన ఆయన కోనసీమకు చెందిన పలువురి పండితుల యొద్ద పంచకావ్యాలు,వ్యాకరణం,రుగ్వేద స్మార్తం,జ్యోతిషభాగంలో హెూరా సంహిత భాగాలు అభ్యసించారు. 1956-57 మధ్యకాలంలో కాశీ క్షేత్రంలో పంచాంగ గణితము,అయా అంశాలపై మహాపండితుల యొద్ద అధ్యయనం చేశారు. 1960 దశకములో రాజమహేంద్రవవరంలో నివాసం ఏర్పరచుకున్నారు. 1970-80మధ్య కాలంలో ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహామండలి వాస్తు విభాగంలో సభ్యులుగా వున్నారు. 1982-85లో కొలకత్తాకు చెందిన ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ అస్ట్రాలజి సంస్థకు అధ్యక్షునిగా సేవలందించారు. 1983 నుంచి రాజమహేంద్ర వరం వేద శాస్త్ర పరిషత్‌లో జ్యోతిష శాస్త్ర పరిక్షాధికారిగా విధులు నిర్వహించారు. జ్యోతిషశాస్త్రజ్ఞుల సంఘం ఆధ్వర్యంలో 1985లో హైదరాబాద్‌లో నాటి బీహార్ గవర్నర్ పెండేకంటి వెంకట సుబ్బయ్య చేతులు మీదుగా కృష్ణమూర్తి శాస్త్రికి కనకాభిషేకం జరిగింది. 1995లో మహర్షి మహేష్ యోగా ఆహ్వానం పై హెూలెండ్,జర్మని తదితర దేశాల్లో పర్యటించి జ్యోతిష శాస్త్రంపై ప్రసంగాలు చేశారు. 2004లో నాటి భారత రాష్ట్రపతి ఏ.పి.జె.అబ్దుల్ కలాం చేతుల మీదుగా సత్కారాన్ని తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం నుంచి **"వాచస్పతి మహామహెూపాధ్యాయ"** బిరుదును అందుకున్నారు. 1989లో విశ్వవిజ్ఞాన ప్రతిష్టానమ్ సంస్థను స్థాపించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పండితులచే రాజమహేంద్రవరంలో ప్రసంగాలు నిర్వహించారు. పంచాంగ విషయంలో చర్చల ద్వారా పండితులను ఏకాభిప్రాయానికి తేవాలని ఆయన ప్రయత్నించారు. దేశ విదేశాలలో ఆయన శిష్యులు వున్నారు.

## కొత్తపట్నంలో జరిగిన బ్రాహ్మణ సంఘ సమావేశం



బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ పథకాలను మండలంలోని అర్హులైన బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని మండల బ్రాహ్మణ సేవా సంఘు అధ్యక్షులు చివుకుల వెంకట సుబ్రహ్మణ్యం కోరారు. ఏప్రిల్ 10వతేదీన కొత్తపట్నంలోని సాయిబాబా మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి చివుకుల అధ్యక్షత వహించారు. మండల కార్యదర్శి భండారం సాయి కృష్ణ మాట్లాడుతూ మండలంలోని అన్ని కుటుంబాలవారు కుల ఆదాయ ధృవీకరణ పత్రాలు సంఘుంకు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాయసం శ్రీనివాసరావు, పర్చూరి ఉమామహేశ్వర రావు,నాదేండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ,రావినూతల భరద్వాజ, జూటూరి కృష్ణమూర్తి,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మహాశివరాత్రి సందర్భంగా త్రిపురాంతక క్షేత్రానికి విరాళాలు వసూలు చేసి పంపిన "యజ్ఞోపవీతం" ఆత్మీయ పాఠకుల జాబితా: రూ.500/-లకు పైగా విరాళాలు పంపిన వారికి స్వామివారి,అమ్మవారి ల్యామినేషన్ ఫోటోను,ప్రసాదం, కుంకుమ,విబూది పంపబడుతుంది.**

| | |
|---|---|
| శ్రీకొండూరి వేంకట సుబ్రహ్మణ్యం,ఉండి | రూ. 1400/- |
| శ్రీఆర్.కె.వెంకటేశ్వర్,చిత్తూరు, | రూ. 1025/- |
| శ్రీవి.రామకృష్ణ,మదనపల్లి. | రూ. 2,200/- |
| శ్రీయస్.వి.యస్.కామేశ్వరరావు,నెల్లూరు | రూ. 2,000/- |
| శ్రీకె.యస్.నాగప్రవాష్,హిందూపూర్. | రూ. 2,100/- |
| శ్రీటి.వి.ఆర్.యస్.శర్మ,సికింద్రాబాద్. | రూ. 2,830/- |
| శ్రీకె.యస్.భాస్కర్,రాజమండ్రి. | రూ. 580/- |

## చేజేతులా చెడ్డపేరు తెచ్చుకుంటున్నాం

"మనం సరైన దారిలో పయనించడం లేదు.ముస్లింలంటే ఉగ్రరూపమున్న భావన సృష్టించింది మనలోని ఒక వర్గమే. ముస్లిం సమాజం మొతాతనికి చెడ్డపేరు తెస్తూ ఇస్లాం ప్రతిష్ఠను మంటగలుపుతున్నది ముస్లీములే. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే భావితరానికి చక్కటి విద్యపై మనం దృష్టి సారించాలి. రానున్న 20ఏళ్ళలో తినడానికి తిండి లేకపోయినా సరే, పిల్లలకు చక్కటి విద్యనందిస్తామని ముస్లింలంతా ప్రతిన బూనాలి. అప్పుడు ముస్లింలు,ఇస్లాంపైన దురభిప్రాయాన్ని మార్చు కోక తప్పదప్పుది తిరుగులేని సత్యం"**-మౌలానా మహమూద్ మదానీ,జమైత్-ఉలేమా-ఏ-హింద్ ప్రధాన కార్యదర్శి**

# హనుమాన్ చాలీసా ఎలా పుట్టింది? ఎందుకోసం?



వారణాసిలో నివసిస్తూవున్న సంత్ తులసీదాస్ రాయ గాననిరతుడయి బ్రహ్మానందములో తేలియాడు తుండేవారు. మహాత్ములయిన వారి సన్నిధిలో మహిమలు వెల్లడవుతుండేవి. వారిప్రభావమువలన ప్రభావితులయిన జనం వారిద్వారా రామనామ దీక్ష తీసుకుని రామసామ రసోపాసనలో తేలియాడు తుండేవారు. ఎంతోమంది ఇతర మతాలకు చెందిన భక్తులు కూడా రామనామ భజనపరులు కావటం జరుగు తున్నది. ఐతే భగవంతుని పట్ల కాక తమ నమ్మకాలపట్ల మాత్రమే మొండి పట్టుదలగల ఆ మతగురువులకు ఇది కంటగింపుగా వున్నది. వారు తులసీదాసు మతమార్పిడులకు పాల్పడుతున్నాడని, మనమతాన్ని కించపరుస్తున్నాడని లేనిపోని అభియోగాలు ఢిల్లీ పాదుషావారికి పంపు తుండేవారు.

ఇదిలా ఉండగా వారణాసిలో వున్న ఒక సదాచారవంత డయిన గృహస్తుడు తన ఏకైక కుమారునకు కుందనపు బొమ్మలాంటి అమ్మాయితో వివాహం చేసాడు. వారిద్దరూ చిలకా గోరింకలులా అన్యోన్యతతో ఆనంద తీరాలు చవిచూస్తున్నారు. కానీ కాలానికి ఈ సుఖదు:ఖాలతో పనిలేదు కదా! విధివక్రించి హఠాత్తుగా ఆ యువకుడు కన్ను మూసాడు. ఆ అమ్మాయి గుండెపగిలి ఘోరంగా విలపిస్తున్నది. తలబాదుకుంటూ విలపిస్తున్న ఆతల్లి శోకానికి అందరి గుండెలూ ద్రవించిపోతున్నాయి. ఎవరెంత భాదపడ్డా జరగవలసినవి ఆగవు కనుక బంధువులు శవయాత్రకు సన్నాహాలు చేశారు. శవాన్ని పాడెమీద పనుకోబెట్టి మోసుకుని వెళుతుండగా ఆ అమ్మాయి తన భర్త శవాన్ని తీసుకు వెళ్ళనీయ కుండా అడ్డంపడి రోదిస్తుండటంతో స్త్రీలు ఆమెను బలవంతంగా పట్టుకుని వుండగా శవ యాత్రసాగిపోతున్నది. శ్మశానానికి వెళ్ళేమార్గం తులసీదాస్ గారి ఆశ్రమం మీదుగానే సాగుతుంది. శవ వాహకులు ఆశ్రమం దాటే సమయానికి అక్కడ ఇంటివద్ద పట్టుకున్న వారిని విదిలించుకుని మృతుని భార్య పరుగుపరుగుప వస్తూ ఆశ్రమం దగ్గరకు రాగానే మనస్సుకు కలిగిన ప్రేరణతో ఆశ్రమములోకి పరుగిడి, ధ్యానస్తులైవున్న తులసీదాసుగారి పాదాలపైనవాలి విలపించటం మొదలుపెట్టింది. గాజులు, కాలి అందెల శబ్ధం విన్న తులసీదాస్ గారు దీర్ఘసుమంగళీభవ అని దీవించాడు. దానితో ఆయువతి మరింత బిగ్గరగా ఏడుస్తుండటంతో కనులుతెరచిన సంత్, అమ్మా! నేను దీవించిన దానిలో తప్పేమున్నది తల్లీ! ఎందుకిలా దు:ఖిస్తున్నావని అడిగారు. అప్పుడామె తండ్రీ! నాలాంటి నిర్భాగ్యురాలిని దీవించి తమలాంటి మహాత్ముల వాక్కు కూడా వ్యర్ధమయినేదని బాధపడుతున్నాను. అని దు:ఖిస్తూ పలికింది. అమ్మా నా నోట రాముడు అసత్యం పలికించడే! ఏమ యిందమ్మా!అని అనునయించాడు. తండ్రీ! ఇంకెక్కడి సౌభాగ్యం, అదిగో నాతలరాత నా పసుపుకుంకుమలను మంటలలో కలిపేందుకు వెళు తున్నదని విలపించుట తట్టుకోలేని ఆయన లేచి వెళ్ళి శవవాహకులతో ఆ శవాన్ని ఆపించాడు. అయ్యా! కొద్దిగా ఆపండి, అని ఆపి ఆశవం కట్టు విప్పి రామనామాన్ని జపించి తన కమండలం జలాన్ని చల్లాడు.

దానితో శవములో చైతన్యం వచ్చి ప్రాణం పోసుకున్నది. అదిచూసిన జనం జేజేలు పలుకుతూ వారికి భక్తిపూర్వకంగా నమస్క రించారు.దీనితో ఆయనగురించి మరింత ప్రాచుర్యం జరిగి, తండోప తండాలుగా జనం వారిని దర్శించి రామనామాన్ని స్వీకరించి జపించ టం ఎక్కువయింది.ఇదే అదునుగా భావించిన ఇతరమత గురువులు ఢిల్లీ పాదుషావారికి స్వయముగా వెళ్ళి, తులసీదాస్ రామ నామము గొప్పదని చెబుతూ మన మతస్తులను, అమాయకులను మోసంచేస్తు న్నా డని, పలుఫిర్యాదులు చేసారు. దానితో ఢిల్లీ పాదుషా విచారణ కోసం సంత్ గారిని ఢిల్లీ దర్బారుకు పిలిపించారు.

తులసీదాస్‌గారూ మీరు రామనామము అన్నింటికన్నా గొప్పదని ప్రచారము చేస్తున్నారట. నిజమేనా? అని పాదుషా ప్రశ్న.

అవును ప్రభూ! సృష్టిలోని సకలానికీ ఆధారమయిన రామనామ మహిమను వర్ణించనెవరితరము?

అలాగా? రామనామముతో దేనినయినా సాధించగలమని చెబుతున్నారట నిజమేనా?

అవును! రామనామముతో సాధించనిదేమున్నది.

మరణాన్ని సహితం జయించకలదని చెప్పారట?

అవును ప్రభూ! రామనామానికి తిరుగేమున్నది.

సరే! మేమిప్పుడొక శవాన్ని తెప్పిస్తాము. దానిని మీ రామనామము ద్వారా బ్రతికించండి అప్పుడు నమ్ముతాము.

క్షమించాలి ప్రభూ! జననమరణాలు జగత్ప్రభువు ఇచ్చాను సారంగా జరుగు తాయి. మనకోరికలతో కాదు.

చూడు తులసీదాస్‌జీ మీరు మీ మాటను నిలుపుకోలేక మీరుచెప్పే అబద్ధాలను నిరూపించుకో లేక ఇలాంటి మాటలు చెబుతున్నారు. మీ రామనామము, మీరు చెప్పినవి అబద్ధాలని చెప్పండి వదలివేస్తాము అని పాదుషా ఆగ్రహిం చాడు.

రామనామము దాని మహిమ సత్యమని పలికిన తులసీదాస్ మోస గాడిగా భావించిన పాదుషా చివరకి తులసీ నీకు చివరి అవకాశం ఇస్తున్నాను. రామనామము మహిమ అబద్ధమని చెప్పి ప్రాణాలు దక్కించుకో లేదా శవాన్ని బ్రతికించు అని మొండిగా ఆజ్ఞాపించాడు. అప్పుడు తులసీదాసు ఈ విపత్కర పరిస్థితిని కల్పించిన నువ్వే పరిష్కరించుకోవాలని మనస్సులో రామునికి మనవి చేసుకుని ధ్యానినిమగ్నుడయ్యాడు. అది తనను ధిక్కరించ టమని భావించిన పాదుషా, తులసీ దాసుని బంధించమని ఆజ్ఞ ఇచ్చాడు. అంతే! ఎక్కడినుండి వచ్చాయో వేలాది కోతులు సభలోకి ప్రవేశించి తులసీ దాసుని బంధించవచ్చే సైనికుల వద్ద, ఇతర సైనికుల వద్ద ఆయుధాలు లాక్కుని వారికి గురిపెట్టి, అందరినీ కదలకుండా చేసాయి. సభికులు. ఏ కోతి మీదపడి కరుస్తుందోనని హడతిపోతూ వున్నారు. ఈ కలకలానికి కనులు విప్పిన తులసీదాస్ గారికి ఆశ్చర్యం కలిగింది. దీనికి కారణ మేమిటాని చుట్టూ చూడగా, సింహద్వారము మీద ఆసీనులైవున్న హను మంతుడు దర్శనమిచ్చాడు. దానితో ఒడలు పులకించిన సంత్..... జయ హనుమాన జ్ఞాన గుణసాగర..................అంటూ 40 శ్లోకాలతో, అశు వుగా వర్ణించాడు.

దానితో ప్రసన్నుడయిన హనుమంతుడు, తులసీ, నీ స్తోత్రం తో మాకు ఆనందమయినది. నీకేమి కావాలో కొరుకో అని అన్నారు. అయితే మహాత్ములెప్పుడూ తమ స్వార్ధం కోసం కాక లోక క్షేమం కోసము మాత్రమే ఆలోచిస్తారు కనుక, తండ్రీ! ఈ స్తోత్రంతో నిన్ను స్తుతించిన వారికి తమరు అభయమివ్వాలని విన్నవించుకున్నాడు.

దానితో మరింత ప్రియం కలిగిన స్వామి, తులసీ మాకు అత్యంత ప్రీతిపాత్రమయిన ఈ స్తోత్రంతో మమ్మెవరు స్తుతించినా వారి రక్షణ భారం మేము వహిస్తామని వాగ్దానం చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు హనుమంతుని చాలీసా భక్తుల అభీష్టాలను కామధేనువై నెర వేరుస్తూనే వున్నాది.

మనుషులు రెండు రకాలు.పనిచేసేవాళ్ళు.గొప్పలు చెప్పుకునే వాళ్లు.మొదటి తరహాలో ఉండటమే నయం. అక్కడే పోటీ తక్కువ.

# కృష్ణకు గోదావరి నీటి మళ్లింపు యొక్క ఖ్యాతికి అర్హులెవరు?



భారతదేశంలో నదుల అనుసంధాన గంగా కావేరి పథకంను 1964–65 లోనే అప్పటి కేంద్ర జల వనరుల శాఖామా త్యులుగానుండిన శ్రీ డా.కెల్.రావుగారిచే ప్రతిపాదింపబడి విషయం సర్వజన విదితము.

హైదరాబాద్ మలక్‌పేటలో సలీంనగర్ కాలనీలో ఏర్పాటు గావింపబడిన C.W.P.C.\A.E. (ప్రస్తుత DEE) ఆఫీసునందు 1968 వ సంవత్సరంకే కృష్ణకు గోదావరి నీటి మళ్లింపు పథకంకు సర్వే పూర్తయ్యి, సవివర డిజైన్లతో కూడిన సర్వే C.M & C.D ఉపపనులతో కూడ ప్లానులు పూర్తి కావించబడియుండినవి. దానితో అంచనాలు తయారు చేసి టెండర్లు పిలిచుకొని పని మొదలు చేసికొనుటకు వీలుగా అవి అట్లు త్వరితగతిన కేంద్ర జల వనరుల మంత్రి శ్రీ రావుగారి స్వీయ పర్యవేక్షణలోనే జరిగిందట. కృష్ణాపై ప్రకాశం బ్యారేజి నాగార్జున సాగర్ ఆయుకట్టకు వలయు నీటి లభ్యతలోని తరుగు భర్తీకిగా రావుగారు సుదూర దృష్టితో రూపకల్పన చేయించిన సదురు థకం ఎవరెవరి నిర్లక్ష్య దుష్ట రాజకీయ క్రీడల వల్ల సాకారం కాకుండగ ఆచూకి లేకుండా పోయినదో, నేతాజీ అదృశ్యం లాంటి మిష్టరీల గుట్టులను విప్పే నేటి మోదీజీగారే దీనిని శోధించి ఓటు బ్యాంకు కులగజ్జిల వలయంలో చిక్కుకొనియున్న ఆంధ్రులకు విశద పరచులెనని మనవి.

పరిమిత ప్రయోజన కారియగు ఈ పట్టి సీమతో బాబుగారు ఆశించినంతగా పొంగి పోవలసినదేమియు లేదు. పైగా కొంతమంది తమ్ముళ్లు అత్యుత్సాహంగా దీని సాధన ఘనతను అన్న శ్రీ యన్.టి.ఆర్‌కు ఆపాదించుచుంటిరి. కనుకే ప్రపంచ ప్రఖ్యాత ఇంజనీరు శ్రీ రావుగారి కృషి మరుగున పడియుండక వెలుగు చూడవలసిన ఆవశ్యకత కలదు.

భారతరత్న ఇవ్వజూపిన పండిట్‌జీతో ప్రధానిగ మీ నిర్ణయంలోని లోపములు ఎత్తి చూపే నా పౌర స్వేచ్ఛకు ఈ అవార్డు నాకు అవరోధం కాకుండుగాక, అనే షరతుతోనే స్వీకరించితిరట, శ్రీ విశ్వేశ్వరయ్యగారు శ్రీ రావు గార్ని నైతికత విషయంలో శ్రీ విశ్వేశ్వరయ్య గారితో పోల్చితిమేమోగాని సాంకేతికతో శ్రీ రావు గారు కుడిగానే భావించనగును. ఎట్లనే---

విజయవాడ, సత్యనారాయణపురం రైల్వేస్టేషన్ సమీపాన సువిశాల స్థలంలోని శ్రీరావుగారి భవనంలోని ఒక పెద్ద గదిలో 8 టేకు బీరువాలలో నిండుగా వివిధ దేశములందు రూపకల్పన గావించిన పెద్ద నదీ జల ప్రాజెక్టుల పూర్తి ప్లానులతో కూడిన డిజైన్ రిపోర్టు బైండు పుస్తకములు కలవు. అవి అన్నియూ శ్రీ రావుగారి సమీక్ష సహిత సలహాలు కోరి వచ్చినవే. వాటి నన్నింటిలో మొదట శ్రీ రావు గారి స్వదస్తూరి సంతకంతో సమీక్ష సూచనల వివరంలు అంటించబడియుండినవి.

విదేశీయులివ్వ జూపిన ధనము నాశపడక, సదరు అమూల్య సాంకేతిక సమాచార సంపదను బీరువాలతో సహా అచట మన గ్రంథాలయ స్థానిక సంస్థకు యివ్వజూపితే స్థలభావ సాకుతో ఉచితంగా స్వీకరింపనూ, నిరాకరించుచున్నారని శ్రీరావుగారు వాపోయేవారట. అట్టి గ్రంధములను ఆసక్తితో చూస్తున్న నన్ను ఏ ఇగా తెల్సుకొని వచ్చి భుజం తట్టి, మా కుర్ర ఇంజనీర్లందరు వీటిని చదవవలె అని అనగా, నేను కేవలం డిప్లమో ఇంజనీరును అని అన్న నాతో, నీవట్లు న్యూనత ఆపాదించుకొన నేల, ప్రపంచ ప్రఖ్యాత భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారునూ డిప్లొమో ఇంజనీరే అనిరి.

శ్రీ రావు గారి ఆవరణలో ఆర్.ఎస్.ఎస్. శిక్షణతో పాటు ఒక పాఠశాలయూ ఉండినది. బ్రహ్మచర్య నిష్ఠలోని విశ్వేశ్వరయ్యగారు, రైల్లో ప్రయాణించి వంతెన కూలనున్నట్లు తన మేధసహితిన్ట్యూషన్‌తో గ్రహించినందుననే వారి మేథ వెలుగున కొచ్చినది అందురు. 1964లో కేంద్ర మంత్రిగా శ్రీ రావు గారు నాగార్జున సాగర్ డ్యాం నిర్మాణంను తనిఖీ చేసిన సందర్భంలో దాని ఛీఫ్ ఇంజనీరుకు డ్యాం నిర్మాణంకు ఏర్పాటు కావించిన సారవను (స్కెఫోల్డింగ్‌ను) తక్షణం తొలగించ వలసినదిగా చేసిన శ్రీ రావు గారి సూచనపై ఏర్పడ్డ అలసత్వంతో కూడిన జాప్యం కారణంగా అది కూలి అనేకులు విగత జీవులగుటయూ, పలువురు గాయాల పాలగుటయూ సంభవించింది. బ్రిటన్ ప్రొఫెసర్‌గా యున్న రావు గార్ని తెచ్చి అనతి కాలంలో భాక్రానంగల్ వగైరాల రూపకల్పన చేయించుకొన్న పండిట్‌జీ గారు రావు గార్ని కేంద్రమంత్రిగ చేసితిరయరు. ఆపై వారి మేథను ఉపయోగించుకొనుటలో కేంద్ర రాష్ట్రాలు ఎలా విఫలమైందీ మోదీ గారి ప్రభుత్వం ఆంధ్ర ప్రజలకు విశదం చేయనగును. పై వారి సాంకేతిక గ్రంధ సంపదను సేకరించి కేంద్ర ప్రభుత్వం భారత జాతి సంపదగా భద్ర పరచవలె. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మితమయ్యే పోలవరంకు గాని, దాని కుడికాల్వకు గానీ శ్రీ డా.కానూరు లక్ష్మణరావు (కె.ఎల్.రావు)గారి పేరును పెట్టుట సమంజసం కాగలదు.

- శ్రీజి.ఆర్.ఎస్.శర్మ,నెల్లూరు,సెల్:8142231442.

నీకు అత్యంత ఆనందాన్నిచ్చే ఉద్యోగం లేదా ఉపాధిని ఎన్నుకో, జీవితంలో ఒక్కరోజు కూడా నీకు పని చెయ్యాల్సిన అవసరం రాదు.

# సనాతన సాంప్రదాయమా?రాజ్యాంగమా?

***ఈ విషయంపై దేశ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఇది. సనాతన సాంప్రదాయాలలో రాజ్యాంగము నిర్ధేసించిన కోర్టుల జోక్యం ఎంత వరకు సమంజసమైనదని ఆస్తికులందరూ బాహాటంగానే చర్చించుకుంటున్నారు.***

సనాతన సాంప్రదాయాలుకొన్నివందల సంవత్సరాలుగ,భారతీయ సంస్కృతిలో భాగంగా హిందువుల నరనరాల్లో జీర్ణించుకున్నది కాగా,

ఇపుడు వీటిపై రాజ్యాంగబద్ధమైన కోర్టు జోక్యం కలుగజేసుకోవడాన్ని హిందువులు ముక్తకంఠంతో ధిక్కరిస్తున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న హిందూదేవాలయాల్లో కేవలం మూడు దేవాలయాల్లో మహిళలకు ప్రవేశంలేదు.వాటిలో ముఖ్యంగా కేరళాలోని శబరిమల,మహారాష్ట్రలోని శనిసింగాపూర్ దేవాలయాలు వున్నాయి. అత్యంత నిష్ఠతో కూడిన ఈ దేవాలయాల్లో మహిళలకు ప్రవేశం కల్పించలేదు.ఇది ఎన్నో వందల సంవత్సరాలుగా జరుగుతున్న ఆచారం.దీనిపై ఇంత వరకు చర్చ జరగలేదు.

పెద్దలు పోగూడదు అంటే పోగూడదు అనే ఆచారాన్ని పాటిస్తున్నారు. ఇటీవల ఎందుకు పోకూడదు అంటూ,ఏం మేము పోతే ఏమవుతుంది?అంటూ కొందరు మహిళలు వితండ వాదశుతో దేవాలయాల వద్ద మహిళలు గుంపులుగా వెళ్ళి నిషేదిత ఆలయాలవద్ద గొడవలు చేయడం ప్రారంభించారు. దీంతో ఆలయ సంప్రదాయాలు పాటించే ఆలయ అర్చకులు,ఆలయ అధికారులు మహిళలకు ప్రవేశం లేదని చెప్పడంతో మహిళలు కోర్టులకు వెళ్లడం జరిగింది.

కోర్టులు సాంప్రదాయాలపై మా జోక్యం ఉండదని వ్యాజ్యాన్ని తిరస్కరించకుండా వాటిపై వాదోపవాదాలు వినడం,మహిళలకు కూడా ప్రవేశం కలిగించాలని తీర్పునివ్వడం జరిగింది.

మహిళలు ఆయా దేవాలయాలవద్ద ప్రవేశంకోరుతూ దర్నాలు,రాజకీయ జోక్యం చేస్తూ గంరగోళం జరుగుతన్నది.

ఈనేపథ్యంలో సాంప్రదాయ విషయాలపై కోర్టు జోక్యం తగదని బాహాటంగానే విమర్శిస్తున్నారు. రాజ్యాంగాన్ని రూపొందించింది ఇప్పటి సమాజం. ఎన్నో వేల,వందల సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయాన్ని అవహేళన దిశగా సాగుతున్న కుట్రగా హిందువులు భావిస్తున్నారు.ఆస్తికులైన వారి మనోభావాలు దెబ్బతీయడమేనని వారు ఆక్రోశం వ్యక్త పరుస్తున్నారు.

హిందువులు లోకువైపోయినట్లుగా సాగుతున్న సంఘటన ఇది.ముస్లీము మహిళలు దేశంలో వున్న ఏ ఒక్క మసీదులోకి ప్రవేశం వున్నదా?లేదే! వారు కోర్టును ఆశ్రయించగలరా? అథవా వారు కోర్టును ఆశ్రయిస్తే ఇదే రకమైన తీర్పును కోర్టులు ఇవ్వగలవా? మానవులందరూ ఒకటే అంటూ, ఎవరి సాంప్రదాయాలను వారు పాటించుకునే స్వేచ్ఛ వుంటే ఇదేమిటి?

మహిళా వస్త్రధారణపై కళాశాలలో క్రమబద్దీకరించే యత్నం చేయగా, మా స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని మహిళలు రోడ్ల పై గంధరగోళం చేశారే మరి ఇది ఇంకా వేల సంవత్సరాల సాంప్రదాయాన్ని కాలరాచి నడవడం ఎంత వరకు సబబో మేధావులు ఆలోచించాలి.

భారతదేశానికి ప్రపంచదేశాల్లో వున్న మంచి పేరు వీరి చర్యవల్ల నాశనమయ్యిందనే చెప్పాలి. భారతదేశ సాంప్రదాయాలపై,సంస్కృతిపై ఎనలేని గౌరవం ప్రపంచవ్యాప్తంగా వుంది. లాంటి ఘటనలవల్ల మన పరువును మనం కాలరాస్తున్నాం.

హిందువులైన మేధావులు ఈ విషయంపై మిన్నకుండా తగు చర్చ జరిపి,రాజ్యాంగము,కోర్టులు సనాతన సాంప్రదాయాలపై జోక్యం చేసుకోకూడదని పార్లమెంటు,రాజ్యసభల్లోనైనా బిల్లుపెట్టి ఆమోదింప జేయాలి. అలాగాక, దీన్ని కూడా రాజకీయం చేస్తే భావి భారత పౌరులకు మనం ద్రోహం చేయడమే కాదు.వారు మనల్ని క్షమించరాని దిశగా పరిగణిస్తారు.

ఇపుడు కేంద్రంలో వున్న భారతీయ జనతాపార్టీ వారు ధైర్యంగా భారతదేశ సనాతన సాంప్రదాయాలపై కోర్టుల జోక్యాన్ని అరికట్టగలిగేలా చర్యలు చేపట్టాలి. అలాకాకపోతే వారికి భవిష్యత్తు వుండదని చెప్పక తప్పదు.

భారతదేశ భక్తిపై,సాంప్రదాయాలపై,ఆస్థికత్వంపై ఎనలేని భక్తి శ్రద్ధలున్నట్లు ప్రసంగాలు,పబ్లిసిటీ చేసుకుంటున్న భారతీయ జనతాపార్టీ ఇక ఆలశ్యంచేయక మీ వెంట మేమున్నామని హిందువులవైపు వుండి తగు చురుకైన చర్యలు తీసుకోవాలని హిందువులు,ఆస్థికులు,దేవాలయ అర్చక,అధికారులు కోరుతున్నారు.

**- ఓరుగంటి మల్లిక్,సంపాదకులు.**

# మీరు చదవతగిన పుస్తకాలు!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు రూ.30/

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి + సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిస్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**

**యజ్ఞోపవీతం**
శివాలయం వీధి,
మార్కాపురం-523316,
ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.
సెల్: 9966250595/9440458966

## విద్యా,ఉద్యోగ సమాచారం

### తెలంగాణాలో...

గురుకులాల్లో 2వేల444పోస్టుల

వైద్యశాఖలో 5వేల196 ఖాళీలు-

త్వరలో భర్తీకి సన్నాహాలు

గ్రూప్-2 కు మరో 400పోస్టులు చేరిక

### ఆంధ్రప్రదేశ్‌లో...

21వేల ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్

### కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

ఇండియన్ ఆర్మీలో 635 హవల్దార్ ఎడ్యుకేషన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది.

నేవల్ డాక్ యార్డ్‌లో చార్ట్‌మన్ పోస్టులు విశాఖపట్నంలో 102 చార్ట్‌మన్-2 పోస్టులకు నోటిఫికేషన్

సి.ఐ.ఎస్.ఎఫ్‌లో 137 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది.

కోఆపరేటివ్ ల్యాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకులో 100ఫీల్డ్ ఆఫీసరు పోస్టులకు నోటిఫికేషన్ విడుదలయ్యింది.

### ఇమామ్‌లకు గౌరవ వేతన పథకం ప్రారంభం!

తెలంగాణాలోని మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్‌లకు,మౌజన్‌లకు గౌరవ వేతన పథకాన్ని ఏప్రిల్ 25న ప్రారంభించారు.తొలిదశ కింద 551మంది ఇమామ్‌లు,మౌజన్‌లకు నెలకు రూ.9వేల చొప్పున విడుదల చేసారు.మన ఆంధ్రాలో అర్చకులకు కనీస వేతనాలు లేవు. ఇదీ మన రాజ్యపాలకుల వైనం.

### యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.

వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-

*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*



### స్మార్త పాఠశాలకు గురువు(అధ్యాపకుడు) కావలెను.

ప్రకాశంజిల్లా త్రిపురాంతక క్షేత్రంలో స్మార్తం బోధించుటకు గురువుగారు కావలెను. వారికి ఉచిత భోజనవసతి కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరాలకు: 9966250595 ను సంప్రదించవచ్చు.

మహిళా పేజి

# బ్రాహ్మణత్వంను కాపాడగలిగేది బ్రాహ్మణ మహిళలే !!

బ్రాహ్మణులు మంచితేజస్సుతో,మంచి సాంప్రదాయమైన వస్త్రధారణతో కనిపిస్తే ఎవరైనా గౌరవించి సత్కరిస్తారు. అయితే దీన్ని పాటించడానికి పురోహిత, అర్చకులు సైతం అంగీకరించలేకపోతున్నారు. కారణం ప్రాశ్చాత్యమోజులో తమకు తామే న్యూనతా భావంతో మెలగడమే .

మొక్కై వంగనిది మ్రానై వంగగలదా? అని సహజంగా మనవారు చెప్పే సామెత ఇది.ఇది అక్షరాలా నిజం. పిన్నవయసు నుండే వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. అదీ తల్లియైతేనే న్యాయం జరుగగలదు. శిశువునుండి తొలి మాట అమ్మా అని అనడంలో ఆప్యాయతను పొంది, గోరుముద్దలు తినిపించేటప్పటి నుండి మన బ్రాహ్మణ స్త్రీలు పిల్లలకు సాంప్రదాయాలు,అలవాట్లు నేర్పాలి. అలా తల్లి అయితేనే చేయగలదు.

కానీ మన బ్రాహ్మణ స్త్రీలు ప్రాశ్చాత్య పోకడలకు ఆకర్షితులై మన సాంప్రదాయాలను పాటించకపోవడంతో బ్రాహ్మణులు సనాతన సాంప్రదాయాలను, మన ఆచారాలను నిర్వహించలేక పోతున్నారు.

నుదుట బొట్టు,ఆడైనా,మగవారైనా పాటించవలసి వుంది.ఇది మనవారు ఎంతమంది చేయగలుగుతున్నాం.అదే చిన్నప్పటి నుండి తల్లి నుదుట బొట్టుపెడుతూవుంటే ఒక రోజు తల్లి నుదుట కుంకుమ పెట్టకపోతే, వారే వెతుకుకొని బొట్టు పెట్టుకుంటారు. ఇదే మనం చేయవలసింది.

వస్త్రధారణ రెండవది.ఇది కూడా తల్లే నేర్పాలి.తల్లి మంచి వస్త్రధారణ చేయకపోతే పిల్లలు మంచి సాంప్రదాయ దుస్తుల్లో ఎలా వుండగలరు?అతి పలుచని దుస్తులు స్త్రీలు ధరించి,జుట్టు విరబోసుకుని, నుదుట బొట్టుపెట్టుకోకుండా వున్న తల్లిని చూచిన పిల్లలకు మంచి వస్త్రధారణంటే ఇదే కాబోలు అని అనుకుంటారు.

ఇక మూడవది దైవ ప్రార్ధన. ఇది 100మంది కుటుంబాల్లో 10శాతం మంది కూడా ఆచరించని స్థితి. ఇది చిన్నప్పటి నుండి అలవాటు చేస్తే పిల్లలు స్నానం చేయగానే నేరుగా దేవుని పటం ముందైనా నిలబడి ప్రార్ధన చేస్తారు.

భావి భవిష్యత్తుకు మూల స్థంభం మన మహిళలే.బ్రాహ్మణత్వం కాపాడటమనేది మన మహిళల ఆస్థి.దీనితోనే మనకు సంఘంలో గౌరవం లభిస్తుంది.విద్యపై ఆశక్తి కనపర్చేలా తల్లులే తగిన శిక్షణ ఇవ్వాలి. చదువుకుంటే భావి భవిష్యత్తు గురించి తెలియజెప్పాలి.

నేటి తరం బ్రాహ్మణ యువతీ యువకులు వారి తల్లుల నుండి శిక్షణ లేకపోవడంతో నేడు వారు వారికుటుంబానికి మచ్చగాను, దేశానికి బరువుగాను తయారవుతున్నారు.

ముఖ్యంగా మగపిల్లల కంటే ఆడపిల్లల విషయంతో వారి తల్లులు ఎంతో జాగరూకులై వ్యవహరించాలి. మేథస్సును పెంచుకున్న నేటి యువతులు వక్రమార్గానికి ఆకర్షితులు అనేకమంది భ్రష్టుపడుతున్న స్థితి ఇపుడు ఎక్కువగా ఏర్పడింది.

బ్రాహ్మణ యువతులను ఆకర్షించి,వారిని వక్రమార్గం వైపు పయనించేలా చేసి బ్రాహ్మణ వ్యవస్థనే దెబ్బతీయాలన్నది అన్య కులస్థులు,అన్యమతస్థుల ధ్యేయం. ఇది తెలియని అమాయకత్వంతో నేటి బ్రాహ్మణ యువతులు ప్రేమ అంటూ ఆకర్షితులై కుల భ్రష్టులవుతున్నవారు అనేకులు. దీన్ని అరికట్టాలంటే బ్రాహ్మణ మహిళలు తమ పిల్లలతో చనువుగా వుండి,వారి వయసు వారిని ఒకచోట చేర్చి వారి భవిష్యత్తుపై తగు సూచనలు,సలహాలు ఇవ్వాలి. తల్లితోనే పిల్లలు ఎక్కువగా మమేక మవుతారు.

భావితరాల భవిష్యత్తుకు మూలం. మన ఆడపిల్లలే.మగపిల్లల కంటే ఆడపిల్లల విషయంలో జాగరూకత వహించాలి. వారికి మంచి అలవాట్లు, సాంప్రదాయాలు,వస్త్రధారణను నేర్పాలి. ఇది తల్లివల్లే అవుతుంది.స్వేచ్ఛకు వదిలితే మన చేతులు దాటిపోయి అనర్ధానికి హేతువుగా మారుతుంది.

తల్లి బాగుంటే పిల్లా బాగుంటుంది. ఇందులో అందమే కాదు.సాంప్రదాయాలను,నడత,వస్త్రధారణ అన్నీ వున్నాయి. అందుకే బ్రాహ్మణ మహిళలు “బ్రాహ్మణత్వాన్ని”కాపాడమని వేడుకొంటున్నాం.

బలహీనులే అదృష్టాన్ని నమ్ముతారు. చీమలెప్పుడూ కార్యాచరణ సంబంధాన్నే విశ్వసిస్తాయి.

# వార్తలు

## మే 21వ తేదీన ఏ.ఐ.బి.యఫ్ కార్యవర్గసమావేశం

ఈనెల 21వతేదీన ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశంవిజయవాడలోని హనుమాన్ పేటలోగలచల్లపల్లి మారుతి ప్రసన్న ఏ.సి కళ్యాణమండపంలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మసేవా సంఘ అధ్యక్షులు జ్వాలా శ్రీకాంత్ శర్మ తెలిపారు. సెల్:9440505477.

## చీరాలలో ఘనంగా జరిగిన శ్రీముత్తుస్వామి దీక్షితుల పంగీత-సాహిత్యవైభవము

చీరాల అప్పాజ్యోస్యుల ఛారిటబుల్ ట్రస్ట్ వారు "నెలనెలా వెన్నెల" పేరుతో ఏప్రిల్ 24వతేదీన శ్రీవేణుగోపాలస్వామి వారి దేవస్థాన ప్రాంగణములో ఘనంగా జరిగింది. డా॥యనమండ్ర శ్రీనివాస శర్మ (కొవ్వూరు),గానం,వ్యాఖ్యానం చేయగావీణను శ్రీమతి యనమండ్ర లలితా సరస్వతి,వాయులీనంచావలి శ్రీనివాస్(విజయవాడ), మృదంగం కానూరి వేంకటరామకృష్ణ(తెనాలి),నిర్వహించి శ్రోతలను అలరించారు.

## హైదరాబాద్‌లో వేసవి శిక్షణాశిబిరం

హైదరాబాద్‌లో శ్రీజనార్ధన సరస్వతీస్వామి సంస్కృతి ట్రస్ట్ వారు హైదరాబాద్‌లోని దిల్‌కుష్‌నగర్ దగ్గర వాపవీకాలనీగల అష్టలక్ష్మీదేవాలయంలో బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది నిత్యర్యానుష్ఠాన శిక్షణ మూ నెల 18నుండి 29వ తేదీ వరకు "వేసవి శిక్షణా శిబిరము" ఏర్పాటు చేశారు.ఆశక్తిగలవారు సెల్:9704706667,9246332784,9849011009, 9492925133 లను సంప్రదించ వచ్చు.

## మే 15వ తేదీలోగా మీ కార్యవర్గ జాబితాలను తెలపండి

త్వరలో ప్రకాశంజిల్లాలోని బ్రాహ్మణ సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నామని, ఈనెల 15వతేదీలోగా జిల్లాలోని ప్రతి సంఘంవారు వారి నూతన కార్యవర్గ ఎన్నిక వివరాలు తెలుపవలసిందిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలమర్రి వెంకట సుబ్బారావు కోరుతున్నారు.

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..............................................................

ఊరు:..............................................................

మీప్రశ్న:..........................................................

....................................................................

....................................................................

పంపినవారి సంతకము.


## మీకు తెలుసా?



రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరైన అంబేద్కర్ అసలు పేరు భీమ్‌రావ్ రామ్‌జీ అంబవాడగేకర్ తనకు ఇష్టమైన మహదేవ్ అంబేద్కర్ అనే మాస్టారి ఇంటిపేరే తన పేరుగా మార్చుకున్నారాయన. **ఆ మాస్టారు ఓ బ్రాహ్మణుడు. అంబేద్కర్ భార్య శారద కూడా బ్రాహ్మణ స్త్రీనే.** ఈ రెండు ఉదాహరణలు చాలు ఆయన పోరాటం విపక్ష మీద కాదు అనడానికి.

# 9రైల్వేస్టేషన్లలో ఉచిత వైఫై సేవలు

కాచిగూడ: (దోర్భుల కాశీనాథ్ శర్మ) దేశంలోని 9రైల్వే స్టేషన్లలో వైఫై సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో హైదరాబాద్ (కాచీగూడ), విజయవాడ, విశాఖపట్నం, పూణే, భువనేశ్వర్,భోపాల్, రాంచి, రాయపూర్, యర్నాకులం రైల్వేస్టేషన్లు వున్నాయి. భారత రైల్వేల టెలికాం విభాగమైన రైల్‌టెల్ గూగుల్ సంస్థలు సంయుక్తంగా ఈ సదుపాయాన్ని అందిస్తున్నాయి. గూగుల్ ఇండియా అధికార ప్రతినిధి గుల్జార్ అజాద్ ఈ విషయాన్ని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి మొత్తం 100స్టేషన్లలో ఉచిత వైఫై సేవలు అందించే ప్రయత్నంలో వున్నామని అన్నారు. ముంబయి సెంట్రల్‌లో ఉచిత వైఫై సేవలు జనవరిలోనే ప్రారంభమయ్యాయి. దీనితో కలుపుకుని 10స్టేషన్లలతో రోజుకు 15లక్షల మందికి పైగా హైస్పీడ్ ఇంటర్‌నెట్‌లు వాడుకోనున్నారు. వచ్చే వారం నుండి జైపూర్, అలహాబాద్,ఉజ్జయినీ స్టేషన్లలోను ఇవి అందుబాటులోకి రానున్నాయి. రైల్వే ట్రాక్‌ల గుండా రైల్‌టెల్ దేశమంతా కలిగియున్న ఆప్‌టిక్‌ఫైబర్ నెట్ వర్కును వాడుకుని గూగుల్ ఈ సదుపాయాన్ని అందిస్తున్నది.



**శ్రీహనుమద్ జయంతి శుభాకాంక్షలు!**

**గౌ॥శ్రీ ఐ.వై.ఆర్,కృష్ణారావు గారికి**

శ్రీహనుమద్ జయంతి సందర్భంగా . . .



ఆయురారోగ్యఐశ్వర్యాలు పొందాలని కోరుతూ . . .
బ్రాహ్మణ కార్పోరేషన్ ద్వారా బ్రాహ్మణులు ఉన్నతి చెందాలని కోరుకుంటూ . . .
శుభాకాంక్షలతో . . .



**శివానంద స్వామి,**
పాకాల,
సెల్: 9494807544.

రెగ్యులర్

చిన్నారుల పేజి

# పద్మపాద బయన్న కథ



జగద్గురువైన ఆదిశంకరాచార్యులవారికి సనందుడనే శిష్యుడు వుండేవాడు. ఆ సనందుడికి మిక్కిలి గురుభక్తి,విద్యలపై ఆశక్తి కలవాడు. తన ఏకాగ్రత,వినయవిధేయతల వలన కొద్ది కాలములోనే విద్యలు నేర్చి,శంకరభగవద్పాదులకు ప్రియశిష్యుడయ్యాడు పద్మపాదుడు. ఏ కారణంగా సనందుడు గురువు గారికి ఇంత ప్రియుడైనాడో అని చర్చించుకుంటున్న తన శిష్యులను విన్నారు శంకరులు. వారికి సనందుని అపారమైన గురుభక్తిని చూపాలని నిశ్చయించు కున్నారు.

ఒకసారి ఆదిశంకరులు తమ శిష్యసమేతంగా గంగాతీరమునకు వెళ్ళినపుడు ఆవలి గట్టునున్న సనందుని చూచి,నాయనా! సనందా.శ్రీఘ్నముగా ఇటురా! అని పిలిచినారు. గురువు యాజ్ఞయే తప్ప ఇతరము గూర్చి ఆలోచించని సనందుడు వెంటనే కళ్ళు మూసుకుని అనణ్యమైన గురుభక్తితో ఇవతలి గట్టుకి నీటిమీద నడిచి వచ్చాడు. అపుడు సనందుడు నీటిలో మునిగిపోకుండా అతని పాదాల క్రింద పద్మాలను మొలిపించింది గంగాభవాని. ఆ ఆశ్చర్యకర సంఘటన చూచి,ముగ్ధులైన శిష్యులు సనంందుని గురుభక్తిని తెలుసుఉన్నారు. అప్పటి నుండి సనందుడు పద్మపాదులనే పేరుతో ప్రసిద్ధుడైనాడు.

చోళ దేశము పుట్టినపద్మపాదుడు బాల్యం నుంచి అఖండ నృశింహ భక్తుడు. స్వామి సాక్షాత్కారం కోసం పవిత్రమైన అహోబిల అడవులలో ఎన్నో ఏళ్ళు తీవ్ర తపస్సు చేసినాడు. కానీ నరహరి కరుణించ లేదు. శిష్యుని భక్తి పరిపక్వమైనది గ్రహించిన ఆదిశంరులు ఒకనాడు పద్మపాదులను పిలిచి,దగ్గరలో వున్న చెంచుగూడెంలోని కొండ గృహలో నృశింహ స్వామికై తపస్సు చేయమని ఆజ్ఞాపించాడు. గురువు ఆజ్ఞపై కొండ గృహపై చేరి ఘోర తపస్సు ప్రారంభించారు.

తాపసి వచ్చాడని తెలియగానే పరుగు పరుగు సాదు సేవ చేద్దామని వచ్చాడు చెంచు గూడెం దొర బయన్న. స్వామి నేను బయన్నను. ఈనేల ఏలికను. దేనికోసం నీవు ఇక్కడకు వచ్చావు దొరా!అని అడిగాడు. సింహం ముఖముతో మనిషి శరీరంతో వుండే దేవుడ్ని వెతుకుతున్నా అన్నాడు పద్మపాదుడు. అడవినంతా ఎరిగిన బయన్న తానెన్నడు ఆ వింత జంతువును చూడలేదన్నాడు. బయన్న మూఢ భక్తుడు. వుంది అని రూఢీగా చెప్పిన పద్మపాదుని మాటలు విని,ఆ ముఖము నిజంగా వుంటే కట్టేసి తెస్తా.లేకుంటే ప్రాణాలు వదిలేస్తా అని నృశింహంంను వెతుక బయలు దేరాడు బయన్న.

పద్మపాదుడు వర్ణించిన అద్భుత రూపాన్ని మనసులో ముద్రించుకున్నాడు బయన్న.ఏకాగ్ర చిత్తముతో నిద్రాహారాలు మాని అడవంతా తిరిగాడు బయన్న. ఎంత శ్రమించినా, అణువణువు పరీక్షగా చూచిన ఎక్కడా కన్పడలేదు స్వామి. నీవు కనిపించని ప్రాణమెందులకు అని బయన్న ప్రాణ త్యాగం చేయబోయాడు. బయన్న నిస్వార్ధ ,నిష్కల్మష,మూఢభక్తికి మెచ్చి నృశింహుడు ప్రత్యక్ష మయ్యాడు. వెంటనే ప్వామిని తీగలతో కట్టేషిఘద్మనాభుని ముందర నిలబెట్టాడు బయన్న.

కళ్ళముందరే కనబడుతున్న నృశింహుడు పద్మనాభునికి కన్పడలేదు. స్వామి ఏమి నా పాపం అని ఆక్రోసించాడు పద్మపాదుడు. నాయనా! పద్మపాదా, కోటి సంవత్సరములు ధ్యానము చేసిన అలవడని ఏకాగ్రత భక్తి ఈ బయన్న ఒక్క రోజులో సాధించాడు. ఈ సత్పురుషుని సాంగత్యం వలనే నీకు నామాటలు వినపడుచున్నాయి నీవు విచారించకు నీ అఖండ గురుభక్తికి మెచ్చాను. అవసరమైనప్పుడు నేనే నీకు దర్శనమిచ్చి నిన్ను కాపాడెదను అని ఆశీర్వదించి అదృశ్యమయ్యాడు స్వామి.

**పిల్లలూ ఈ కథలోని నీతిని ఒకసారి చూద్దాం!**

**1.** పద్మపాదుని గురుభక్తి అనన్యము.గురుకృపలేని ఏ విద్యా రాణించదు. ఇహపర సాధనకి గురైన గురువుని అత్యాదరముతో చూపించాలి.

**2.** ఏకాగ్రత నిశ్చల భక్తియొక్క గొప్పతనము మనకి ఈ కథలో బయన్న ద్వారా తెలసినది. ఏకాగ్రత చిత్తముతో స్వామిని వెతకిన బయన్నను కరుణించాడు నృశింహుడు.

# ఆరోగ్య చిట్కాలు

## ఆరోగ్య యజ్ఞం

-అల్లం తింటే ఎక్కిళ్ళు తగ్గుతాయి.
-కరివేపాకు రక్తహీనతను తగ్గిస్తుంది.
-నేరేడు పండ్ల గింజల్లో ఉండే జంబోలిన్ అనే గ్లూకొసైట్, మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.
-గుమ్మడికాయ మూత్ర సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది.
-అవకాడో ఫలాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి తరచుగా తింటే మల బద్దకం పోతుంది.
-జామపళ్ళు హార్మోన్ల హెచ్చుతగ్గులను నివారిస్తాయి.
-బ్లాక్ టీ మధుమేహాన్ని దూరంగా ఉంచుతుంది.
-సజ్జల్ని ఎక్కువగా తీసుకుంటే, పైల్స్ భాధ నుంచి ఉపశమనం లభిస్తుంది.
-మామిడిపండుకి మూత్రపిండాల్లోని రాళ్ళను కరిగించే శక్తి ఉంది.
-బీట్‌రూట్.. బీపిని క్రమబద్దీకరిస్తుంది.
-మునగాకు తింటే గ్యాస్టిక్ సమస్యల నుండి విముక్తి లభిస్తుంది.
-దానిమ్మరసం కామెర్లకు మంచి మందుగా పనిచేస్తుంది.
-ఆవాల్ని క్రమం తప్పకుండా తీసుకుంటే ఇన్సులిన్ వృద్ది చెందుతుంది.
-అల్లం కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.మలబద్దకాన్ని కూడా వదిలిస్తుంది.
-కీరదోసలో ఉండే సిలికాన్, సల్ఫర్ లు శిరోజాలకు మేలు చేస్తాయి.
-మునగాకు గ్యాస్టిక్ అల్సర్‌ని దరికి చేరనివ్వదు.
-ద్రాక్షలోఅధికపాళ్లలో ఉండే బోరాన్...ఆస్టియో పొరాసిస్ రాకుండా కాపాడుతుంది.
-బీట్‌రూట్ రసంలో బీపీ సమస్య నుంచి గట్టేక్కిస్తుంది.
-క్యారెట్ జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.
-మూత్రపిండాల వ్యాధులున్నవారికి మొక్కజొన్న మంచి ఔషదం.
-ఉల్లిపాయ శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి.
-అనాసపళ్ళలో బ్రోమిలిన్ అనే ఎంజైమ్ ఉంటుంది.వాపుల్ని తగ్గిస్తుంది.
-పుచ్చకాయలో ఉండే లైకోపీన్... గుండె, చర్మసంబంధిత వ్యాధుల నుంచి కాపాడుతుంది.
-సపోటాపళ్ళు మలబద్దకాన్ని నివారిస్తాయి.
-దాల్చిన చెక్కకు పంటి నొప్పిని తగ్గించే శక్తి ఉంది.
-ఆవాలు అజీర్తిని తగ్గిస్తాయి.
-చేపలు తింటే రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.
-కమలాఫలాలు న్యుమోనియాకు చక్కని మందు.
-క్యారెట్లు నరాల బలహీనత నుండి కాపాడుతాయి.
-యాపిల్ తింటే నిద్ర బాగా పడుతుందని పరిశోధనలో తెలింది.
-వాము దంత వ్యాధులను తగ్గిస్తుంది.
-పచ్చి జామకాయలో ఉండే టానిస్ మాలిక్, ఆక్సాలిన్ ఆమ్లాలు నోటి దుర్వాసనను పోగొడుతాయి.
-ఉలవలు ఊభకాయాన్ని తగ్గిస్తాయి.
-ఖర్జూరం మూత్ర సంబంధిత వ్యాధుల్ని తగ్గించి, మూత్రం సాఫీగా అయ్యేలా చేస్తుంది.
-ద్రాక్షలో ఉండే పైటోకెమికల్స్..కొలెస్ట్రాల్ ని దరి చేరనివ్వవు.
-జామపళ్ళు ఎక్కువగా తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
-ప్రోస్ట్రేట్ క్యాన్సర్ సోకకుండా అడ్డుకునే శక్తి టొమాటోలకు ఉంది.
-నేరేడు పళ్ళు తింటే కడుపులో పురుగులు చచ్చిపోతాయి.
-మొలల వ్యాధికి బొప్పాయి మంచి మందు.
-మునగ కాయలు ఆకలిని పెంచుతాయి.

నిందకు గురైనప్పుడు ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆ తరువాత సమాధానమివ్వాలి.



# మే నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త :

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : **9848520336.**

## మేషం :



ఆరోగ్యస్థితి బాగుంటుంది. అయితే కుటుంబంలోని పెద్దల ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. మీ కార్యక్రమములో అన్ని మంచి ఫలితాలు ఇస్తాయి. మధ్య మధ్య బుద్ధివైకల్యము,నిత్యం అకాల భోజనాలు వున్ననూ మంచి కాలక్షేపం చేస్తారు. వాదనలలో కుదురుగా వుండండి. ఉష్ణప్రకోపము అధికము. వృత్తిరీత్యా అనుకూల స్థితి వుంటుంది. నిరుద్యోగులకు మంచి వార్తలు అందే కాలం.వ్యాపారం బాగుంటుంది. ఆర్థిక విషయాల అవసరములకు తగిన ఆదాయం అందుతుంది. ఋణాలు చక్కగా అందుతాయి. ఖర్చులు అధికము. విద్యార్థులకు గురు,శుక్ర బలం వలన మంచి ఫలితము.ఈనెల గ్రహశాంతి కోసం రోజూ ఆదిత్య హృదయం పారాయణంచేయండి.

## వృషభం:




ప్రతి పనిలోనూ ఓర్పు అవసరం.ఆరోగ్యవిషయంగా చిన్న చిన్న చికాకులు రాగలవు. ఇంటిలోనూ, వృత్తిలోనూ వర్కర్లతో బహు జాగ్రత్తలు పాటించాలి. కార్యాల ఆలశ్యం ఎక్కువ. సాంఘీకంగా గౌరవమర్యాదలకు ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకోండి. ప్రతి పనిలోనూ విచిత్రమైన చికాకులు వుంటాయి.ప్రత్యే జాగ్రత్తలు అవసరం. వృత్తిరీత్యా రవి,బుధ సంచారం,కుజ,శని జంచారం బాగుండలేదు. ఆశించిన ఫలితాలు అందవనే చెప్పాలి.ఆర్థిక విషయాల ఆదాయం మందంగా,ఖర్చులు అధికంగా వుంటాయి. ఋణ ప్రతిబంధకములు అధికమనే చెప్పాలి. విద్యార్థులకు 19వతేదీ నుండి బహు అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం రోజూ సుబ్రహ్మణ్య ఆరాధన చేయాలి.

## మిధునం:



సుభకార్యప్రయత్నాలు,పుణ్యకార్య ప్రయత్నాలు వేగవంతమవుతాయి. ఆరోగ్యం అనుకూలం. ఓర్పు,మితభాష మీకు శ్రీరామ రక్ష.15వతేదీ తరువాత గాయములకు అవకాశం వుంటుంది. బంధువులతో మైత్రీ బంధాలు పెరుగుతాయి. కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి.వస్తువుల కొనుగోలు ఆలోచనలు అమలు ఎక్కువ. వృత్తిరీత్యా 15వ తేదీ తరువాత సమస్యలు పెరుగుతాయి. వ్యాపారులకు అసౌకర్యస్థితి ఎక్కువగా వుంటుంది. ఆర్థిక విషయాలయందు లావాదేవీలు చాలా బాగుంటాయి. 15నుండి ఖర్చులు నియంత్రించ లేని పరిస్థితి అవుతుంది.విద్యార్థులకు 19వ తీదీ వరకు అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం రోజూ లక్ష్మీనృశింహస్తోత్ర పారాయణ చేయండి.

## కర్కాటకం:



ఎవరినీ నమ్మి ఏకార్యం చేపట్టవద్దు. పనులు వేగంగానే అవుతాయి. శుభకార్య,పుణ్యకార్యములు మీకు చాలా వేగంగా పూర్తవుతాయి. కోర్టు లావాదేవీలు,స్థిరాస్థి లావాదేవీలు,షేర్ వ్యాపారములు బహు అనుకూలం. ఆరోగ్యం బాగా అనుకూలంగా వుంటుంది. మంచి ప్రణాళికలు భవిష్యత్తుకు ఉపయోగించేలాగా చేస్తారు. వృత్తిరీత్యా మంచి ఫలితాలు వుంటాయి. ప్రమోషన్,స్థాన చలన ప్రయత్నాలు చాల మంచి ఫలితాలను సూచిస్తాయి. ఆర్థిక విషయాల ఆదాయం,వ్యయం బాగానే వుంటాయి. ఋణ సౌకర్య చాలా బాగుంటుంది. అలంకరణ వస్తువులు కొనుగోలు చేస్తారు. విద్యార్థులకు కాలం అనుకూలం. ఈనెల గ్రహశాంతికోసం దక్షిణామూర్తి పారాయణం చాలా విశేషం.

## సింహం :



అంతా బాగుంటుంది. కుజ,రాహు. కేతు దోషం వెంబడిస్తుంది.ఆరోగ్యం సాధారణస్థాయిలో వుం టుంది.దైనందిన కార్యక్రమాలు సరిగా సాగవు.ఏపనిమీదా దృష్టి వుంచరు.నదీస్నానం,సముద్ర స్నానంచేయు అవకాశమున్నది.శుభకార్యం.పుణ్యకార్య విజ్ఞాన కార్యక్రమములలో ఎక్కువ పాల్గొంటారు. వృత్తిరీత్యా ఎవరినీ నమ్మవద్దు. మీకు 15వ తేదీ నుండి ఉద్యోగ,వ్యాపార విషయములలో మంచి ఫలితాలు వుంటాయి. ఆర్థిక విషయాలయందు కర్చు అదుపుచేయలేని స్థితి వుంటుంది. ఆదాయం తగు మాత్రమే.ఋణములు అసౌ కర్యం అవుతాయి. విద్యార్థులకు కాలం అనుకూలంగా వున్నది.ఈనెల గ్రహశాంతి కోసం దుర్గా పూజలు చేయండి.


మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



వైద్యసంబంధంగా ముందు జాగ్రత్తలు పాటించవలసిన కాలం. మితభాషణ,ఓర్పు చాలా అవసరం. అతిగా ఎవరి విషయములయందు ప్రవర్తించ వద్దు. మీకు ప్రమేయం లేకుండా వచ్చే సమస్యలకు మీరు ఎక్కువ ఇబ్బంది పడతారు. సాంఘీక విషయాలలో,గౌరవ మర్యాదలకు ఇబ్బంది రాకుండా చూసు కోండి.కుటుంబ కర్చులు ఎక్కువ. వృత్తిరీత్యా అనుకూల స్థితి తక్కువ. వర్కర్లమీద ఆధారపడవద్దు. స్థానచలన ప్రయత్నాలు సానుకూలమవుతాయి. ఆర్థిక విషయాల యందు చికాకులు తప్పవు.ఋణ బాధ,శత్రు బాధ,నేత్ర బాధలు పెరగకుండా జాగ్రత్త పడండి. విద్యార్థులకు,షేర్ వ్యాపారులకు జాగ్రత్తలు అవసరం.ఈనెల గ్రహ శాంతికోసం రోజూ నవగ్రహ స్తోత్ర పారాయణ చేయండి.

**తుల :**



అభివృద్ధి నిరోధక కార్యక్రమాలు ఎక్కువగా వుంటాయి. భాగస్వామ్య వ్యాపారాలు, వ్యవహారాలయందు ఎంతో జాగ్రత్త అవసరం. ఎవరినీ నమ్మవద్దు. ఆరోగ్య జాగ్రత్తలు అధికంగా పాటించండి. ఉన్నత వ్యక్తులను కలవాలి అనే కోరికలు సిద్ధించగలవు. కొన్ని సందర్భాలు మీకు ఆశ్చర్యం కలిగించేలా జరుగుతూ వుంటాయి. వృత్తిరీత్యా అన్న కోణాలలోనూ జాగ్రత్తలు పాటించాలి. ఎంతో శ్రద్ధా జాగ్రత్తలు అవసరం. వర్కర్సుతో జాగ్రత్త పడండి. ఆర్థిక విషయాల యందు ఆదాయం,వ్యయం,ఋణం అసౌకర్యాదులు ఇస్తాయి.ప్రయాణాలు తగ్గిం చండి. విద్యార్థులకు గురు బలం వలన లాభదాయకం.ఈనెల గ్రహశాంతి కోసం రోజూ సుదర్శన కవచం పారాయణ చేయండి.

**వృశ్చికం:**



మీకు అనుకూలించే పనులు మాత్రమే చేసుకుంటూ ముందుకు వెళతారు. మీకు ప్రతికూలంగా వుండే పనులకు దూరంగా వుంటూ సుఖపడతారు. షేర్ వ్యాపారులు,ఫైనాన్స్ వ్యాపారులు,రైతులు జాగ్రత్తపడవలసిన కాలము.శుభకార్య,పుణ్యకార్య ప్రయత్నాలలో చికాకులు వుంటాయి. వృత్తిరీత్యా అన్నిరంగాల వారికి అధిక జాగ్రత్తలు పాటించవలసిన కాలము.అధికారులతో చాలా జాగ్రత్తగా వుండాలి. ఆర్థిక విషయాల యందు ఆదాయం తక్కువ. ఋణ బాధలు వుంటాయి. ఆరోగ్య విషయంగా జాగ్రత్తలు అవసరం. విద్యార్థులకు గురుబలం బాగున్నా శ్రమ ఎక్కువ. ఈనెల గ్రహశాంతికోసం సుబ్రహ్మణ్య ఆరాధన అవసరం.

**ధనుస్సు :**



అందరితో స్నేహంగా వుండడం చాలా అవసరం. చివరి వారంలో మిశ్రమ ఫలితాలు వుంటాయి. బంధు మిత్రులతోనూ,మీ పిల్లలతోనూ కూడా  చాలా జాగ్రత్త అవసరం. ఆరోగ్యం జాగ్రత్త. మతి స్థిమితం లేని పనులు చాలా చేస్తారు. ప్రతి పనీ స్వయంగా చేసుకోండి.వృత్తిరీత్యా ఎవరి సలహాలు,సంప్రదింపులు చేయవద్దు. అందరితో స్నేహంగా వుండండి. 15వ తేదీ నుండి కొంత మార్పు రావచ్చు. ఆర్థిక విషయాల యందు విచిత్ర కాలం. ఎపుడు డబ్బు సర్దుబాటు అవుతుందో,ఎపుడు కాదో చెప్పలేని స్థితి అవుతుంది. విద్యార్థులకు,షేర్ వ్యాపారస్థులకు అనుకూలమే. ఈనెల గ్రహశాంతి కోసం ఆంజనేయ స్వామిని ఆరాధించండి..

**మకరం :**



అంత అనుకూల ఫలితాలు అందవుకానీ, తెలివిగా సమస్యా పరిష్కారం చేస్తారు.సకాలంలో ఏ పనీ పూర్తి అవదు. అయితే నష్టాలు రాకుండా జాగ్రత్త పడతారు. కుటుంబంలో పెద్దల ఆరోగ్యస్థితి చాలావరకు అనుకూలంగానే వుంటుంది. స్వబుద్ధితో చేయు కార్యాచరణ పనులు విజయవంతం అవుతాయి. షేర్ వ్యాపారులకు అనుకూలం.వృత్తిరీత్యా ఇబ్బందులు రాగలవు. అయితే తెలివిగా దాటవేస్తారు. స్థాన చలన ప్రయత్నాలు సానుకూలం. ఆర్థిక విషయాలయందు ఆదాయం బాగానే అందుతుంది. కర్చులు నియంత్రిస్తారు. ఋణ ఇబ్బంది వుండదు. విద్యార్థులకు కాలం అనుకూలంగా వున్నది. ఈనెల గ్రహశాంతి కోసం చండీ అమ్మవారి ఆరాధన మంచిది.

**కుంభం :**



మంచి ప్రణాళికలు చేస్తారు. వాటి ప్రకారంగా మాసాంతంలో సుఖ పడతారు. రాహుకాల దోషం నెలంతా వుంటుంది. ఉష్ణ సంబంధ అనారోగ్యములు రాగలవు. తరచుగా బుద్ధిమాంద్యం గురిఅయ్యే అంశాలు కూడా వుంటాయి. కొత్త ప్రయోగాల జోలికి పోవద్దు. కుటుంబ విషయాలు చాలా అనుకూలం. వృత్తిరీత్యా అధికారుల నుండి తోటివారి నుండి మంచి ప్రోత్సాహకరంగా వుండే కాలం నడచును. సుఖ పడతారు. ఆర్థిక విషయాలలో అనవసర కర్చులు ఎక్కువ. ఆదాయం,ఋణం విషయాలు ఇబ్బంది కాదు. విద్యార్థులకు కాలం అనుకూలంగా లేదు. ఈనెల గ్రహశాంతి కోసం లలితా పూజ చేయండి.

**మీనం :**



అనుకోకుండా ప్రతి పనిలోనూ విజయం సాధిస్తారు. మొండి ధైర్యం బాగా వుంటుంది. కుటుంబ వ్యవహారంలో చాలా బాగుంటుంది. పుణ్యక్షేత్ర సందర్శన గురువులను సందర్శించడం వుంటుంది. సమస్యలు సరి చేసుకుంటూ మంచి జీవనమే చేస్తారు. ఆరోగ్య అన్ని విషయాలలోనూ పూర్తి సహకారంలో వుంటుంది. వృత్తిరీత్యా మీకు మంచి ఫలితాలు వున్నా,ద్వితీయార్థంలో కొత్త పెట్టుబడులు పెట్టవద్దని సూచన. ఆర్థిక విషయాలయందు చాలా మంచి కాలం నడవ బోతున్నది. ఋణ ప్రతిబంధకాలు వుండవు. విద్యార్థులకు కాలం అనుకూలం లేదు. ఈనెల గ్రహశాంతి కోసం హయగ్రీవారాధన చేయండి.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** అనుముల భరద్వాజ శర్మ,వైదీకి,తెలగాణ్యులు,భరద్వాజస,పునర్వసు-3వ పాదం,5.4",యం.కామ్.,యం.బి.ఏ.,సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,నెలకు. రూ.55 వేలు, **కా.వి:**యం.కామ్/ఉద్యోగస్తురాలు,శాఖాభేదం లేదు, **వివరాలకు:** అనుముల వెంకట సుబ్బయ్య,కె.అగ్రహారం-గ్రామం,ఆర్.కె.పల్లి-పోస్టు,సి.యస్.పురం మండలం,ప్రకాశంజిల్లా, సెల్:9491123174.

**2.** కుప్పా శ్రీకాంత్ కృష్ణచైతన్య,వైదీకి,ములకనాడు,8-4-1983,కౌండిణ్యస,ధనిష్ఠ-1వ పాదం,బి.ఏ.,యం.బి.ఏ.,,511" చామనఛాయ,టెక్నికలర్స్,బెంగళూరు,నెలకు రూ.50వేలు,**కా.వి:**ఏదైనా డిగ్రి చదివి ఉద్యోగం చేయాలి,5.4-5.7"ల ఎత్తు వుండాలి,శాఖాభేదం లేదు,**వివరాలకు:** కుప్పారామకృష్ణశాస్త్రి,ప్రశాంతి రెసిడెన్సి,ఫ్లాట్:154,ప్లాట్ -2,దేవిమెట్ట, కోవల్లడి, మధురవాడ, విశాఖపట్నం-48,సెల్:9912290763.



**3.** యస్.ప్రాణేష్‌రావు,మధ్వ,,శ్రీవత్సస,3-10-1980,సాయంత్రం:6.30,పుష్యమి-4వ పాదం,గూడూరు, యం.ఏ., బి.ఇ.డి., 5.5",గూడూరు మునిసిఫల్ హైస్కూలులో స్కూలు అసిస్టెంట్,నెలకు: రు.42,000, **కా.వి:**డిగ్రి/బి.ఇ.డి,**వివరాలకు:** యస్.శ్రీనివాసులు,రిటైర్డ్ హిందీ పండిట్,ఇం.నెం.1-3-1, బ్రాహ్మణ వీధి,నాయుడుపేట-524126, నెల్లూరుజిల్లా,సెల్: 9949527128,9849705443.(2-3)

**4.** ఈవని సాయి శివరామ్,వైదీకి,వెలనాడు,15-11-1973,గం॥.1.21ఏ.యం.,విజయవాడ,హరితస,పునర్వసు-2వ పాదం,5.7",బి.కామ్.,యం.బి.ఏ.,బ్రాంచిమేనేజరు,యస్.బి.ఐ.క్యాప్ సెక్యూరిటీస్,బెంగళూరు,వార్షికంగా.రూ6లక్షలు, **కా.వి:**సాంప్రదాయమైన కుటుంబం,వైదీకి,వెలనాడు శాఖ,**వివరాలకు:** ఈ.వెంకటప్పయ్య,ఇం.నెం.16-3-26,కౌతావారి వీధి,పూర్ణానందం పేట,విజయవాడ-520003,సెల్:9393868693,ఫోన్:0866-2573566,(5-1)


**యజ్ఞోపవీతం జీవితచందా రూ.2,000/- చెల్లించి,బ్రాహ్మణ అభ్యున్నతికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణుని హృదయస్పందన.**
**వివరాలకు: 9966250595.**


**జ్యోతిష పుస్తకములు లభించును !**
విజయవాడలో జ్యోతిష మరియు ఇతర పుస్తకములు సగము ధరకు లభించును.
వివరాలకు:సెల్:**9849994324**,సంప్రదించగలరు.

**కొద్ది కాపీలే ఉన్నాయి!**
**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**
500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా
వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.
**వివరాలకు:**
యజ్ఞోపవీతం,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను సంప్రదించండి!




**వరసిద్ధి వినాయక మెగా బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదిక**



తల్లిదండ్రులు శాఖాబేధం లేకుండా, మితి మీరిన కోరికల్ని మంచి మనసుతో సద్దుబాటు చేసుకున్న అతిత్వరితగతిన వివాహం జరిపించేందుకు మెగా పరిచయ వేదికను <u>7మరియు 8వతేదీ-5(మేనెల) -2016</u> నుండి నిర్వహిస్తున్నాం.వధూవరులు మేనెల 1వతేదీలోగా తమ పూర్తివివరాలను డి.టి.డి.సిద్వారా పంపుతూ రూ. 500/-లతో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.ముగ్గురికి ఉచిత భోజనవసతి కల్పించబడును. **వేదిక:** డి.యస్.ఆర్. కళ్యాణమండపం,శోధననగర్,ఆర్.టి.సి యక్స్‌రోడ్‌ప్రక్కన నెల్లూరు.**వివరాలకు:** కె.వి.రాఘవయ్య, సెల్: **9346222218.**


చదవండి! **సాయిసన్నిధి**


**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**

# రాగిపాత్ర వలన ఉపయోగం?

రాగి పాత్రలోని మంచినీళ్ళను త్రాగితే ఆరోగ్యానికి మంచి మేలు కలుగుతుందని ఆయుర్వేదం నుండి ఆధునిక విజ్ఞానం వరకు ఎంతోమంది చెబుతూనే వచ్చారు. కానీ దానివల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు వుంటాయి. అలా చేయడం వలన మనకు తెలియని హాని జరుగుతుందా? ఇది పూర్వీకుల కనుగొన్న ఆరోగ్య రహస్యమా? లేక మన పెద్దలు గ్రుడ్డిగా నమ్ముతూ వచ్చిన మూఢనమ్మకమా? ఇలాంటి సందేహాలు మనల్ని రోజూ వెంటాడుతూనే వుంటాయి. నీకు ఉప యోగకరమయ్యేవిధంగా,నీకు లాభదాయకమయ్యేటట్లు ఇలాంటి సమాచారాన్ని అందించడంలో మన "యజ్ఞోపవీతం"మీ ముందుంటుంది. నూతన పరిశోధకులు రాచ్‌రీడ్ అనే మైక్రో బయాలజిస్ట్ ప్యాస్టిక్,మట్టి మరియు రాగి పాత్రలో విరోచనాకారి అయిన బ్యాక్టీరియాతో కూడిన నీటిని వాటిలో వుంచి 48గంటల తరువాత ఆ నీటిపై చేసిన పరిశీనతో తేలినది ఏమిటంటే- రాగిపాత్రలో వున్న నీటిలో బ్యాక్టీరియా శాతం తగ్గింది. కానీ ప్లాస్టిక్ మరియు మట్టి పాత్రలో వున్న బ్యాక్టీరియా శాతం రెండింతలయ్యింది. రాగి పాత్రలోని మంచినీటి గురించి అమోఘమైన విషయాలు మీ కోసం -



ఇదిజీర్ణవ్యవస్థకు మంచిది. రాగిపాత్రలో నీరు త్రాగడం వలన అసిడిటీ,గ్యాస్,అజీర్ణం వంటివి తగ్గడం కాకుండా నీ కడుపుకి హాయిని కలిగించి, ప్రాణాంతకమైన బాక్టీరియాను కూడా నిర్మూలిస్తుంది. కిడ్నీ, ఇంకా లివర్ చురుకుగా పనిచేయుటకు తోడ్పడుతుంది. బరువు తగ్గిస్తుంది. మన మధిక బరువు తగ్గించడానికి రక రకాల పళ్ళు,కూరగాయలు తింటూ వుంటాం. కానీ వాటివల్ల వచ్చే ప్రయోజనాల కన్నా, వాటికి ఖర్చుఅయ్యే డబ్బు వ్యర్థమయ్యిందన్న దిగులే ఎక్కువ. రాగి పాత్రలో నీళ్ళు త్రాగడం వలన జీర్ణవ్యవస్థను సరైన మార్గంలో నడిచేలా చేసి కొవ్వు మరియు ఇతర బ్యాక్టీరియాను శరీరమునుండి తీసివేస్తుంది. గాయాలను త్వరగా నయం చేస్తుంది. రాగిలో వుంటే యాంటీ బాక్టీరియా తత్వం గాయాలను వేగంగా నయం చేయడంతోపాటు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపర్చి,శరీరంపై వుండే గాయాలనే కాకుండా,లోపల వుండే గాయాలను ముఖ్యంగా కడుపులో వుండే గాయాలను కూడా తగ్గించడానికి సహాయం చేస్తుంది. మీ వయసును దాచేస్తుంది. కొంతమంది ఆరోగ్యపరంగా ఎంత చురుగ్గావున్నా వారి వయస్సుకు మించి కనిపిస్తూ వుంటారు. ఈ సమస్యనుండి బాధపడేవారు చాలా మందే వున్నారు. ఇలాంటివారు రాగి నుండి ఉత్పత్తి అయ్యే ప్రయోజనాలతో వారి సమస్యలనుండ విముక్తి కాగలరు. ముఖంపై వుండే ముడతలు,మచ్చలు వంటివి తగ్గిస్తుంది. క్యాన్సర్ వ్యాధినుండి పోరాడుతుంది. రాగిలోవుండే అమ్ల జనకాలు (యాంటీ యాక్సిడెంట్) క్యాన్సర్‌వంటి ప్రాణాంతకరోగాలనుండి కాపాడుతుంది. అమెరికన్ క్యాన్సర్ సొసైటీవారు చేసిన పరిశోధనల ప్రకారం రాగి క్యాన్సర్‌ను ఎలా రానివ్వకుండా చేస్తుందో కనుగొనలేకపోయారు. కానీ రాగి నిరంతరం క్యాన్సర్‌ను వ్యాపింపచేసే వైరస్‌ను అడ్డుకొనడంలో తోడ్పడుతుందని ఆ పరిశోధనలో తేలింది. మెదడును మెరుగు పరుస్తుంది. మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలలో ఒకటి మెదడు ఒకటి. మనిషి శరీరంలో ప్రతి ఒక్కభాగానికి మెదడుతో సంబంధాలు కలిగివుంటాయి. ఆ మెదడు నుండి ఆయా భాగాలకు నరాల ద్వారా సంకేతాలు అందుతాయి. ఆ నరాలను మైలిన్ తొడుగు కాపాడుతుంది. రాగిలో వుండే విలువైన పదార్థాలు ఈ మైలిన్ తొడుగును కాపాడడంతోపాటు మెదడును చురుకుగా,యవ్వనంగా తయారు చేస్తుంది. ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం రోజుకు 12మిల్లీగ్రాములకన్నా ఎక్కువ తీసుకొనే అవసరం లేదు. అంటే రాగిపాత్రలో కనీసం 8గంటలు వుంచిన మంచినీటిని రోజుకు మూడు నుంచి నాల్గుసార్లు తీసుకుంటే సరిపోతుంది. రాగి సర్వరోగ నివారిణిగా పనిచేసే మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ, డాక్టర్లకు పెట్టే లక్షల ఖర్చును మిగిలిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాగి పాత్రను సబ్బుతో కాకుండా,సగంకోసిన నిమ్మచెక్కతో లేదా వంట షోడాతో రుద్ది,నీటితో కడిగితే సరిపోతుంది.


## ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాఅఉ ఉంచడమేగాక,3నెలల పాటు యజ్ఞోపవీతం పత్రికలో ఫోటోతో ఉచితంగా ప్రచురింస్తూ,3నెలలు పత్రికను ఉచితంగా మీకు పంపబడుతుంది.కేవలం రూ.1050/ -మాత్రమే.వివరాలకు: సెల్:9966250595

## ఉగాది

ఉగాది శుభాకాంక్షలు అందరికి
యుగారంభానికి నాంది ఉగాది
శుభాశీస్సులు కలిగించును ఈ ఉగాది అందరికీ
నూతన సంవత్సరానికి ఆది ఈ ఉగాది
నూతన జీవితాలకు,ఆశయాలకు పునాది ఉగాది
ఆమని వచ్చింది– నవ సౌదామనిని తెచ్చింది
శుక పికమ్ములకు సుస్వరమును యిచ్చింది
నిత్యనూతన వసంతం– సుమధుర భావాల రసవంతం
శృంగార రస రాజానికి సింగారం తెచ్చిందీ వసంతం
ఓ దుర్ముఖి నామ సంవత్సరమా! స్వాగతం!
దుర్ముఖగా మారి దుష్టలను దూరం చేయ్
మనసులను మథనం చేసిన "మన్మధ"కు వీడ్కోలు
భయంకర ముఖముత్యోవున్నా –
భయంకరివి నీవే,అభయంకరివి నీవే
శత్రువులను తొలగించి శుభంకరివిగా
మాజీవితాలను సంతోషమయం చేయాలి
దుర్+ముఖివిగా,దుర్గామాతగా
మమ్ములనను గహించు
జై దుర్ముఖి **-శ్రీమతి శంకరమంచి సుజాత,తిరుపతి**

**విరాళాలుపంపినవారికి విజ్ఞప్తి:–**
మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ద్వారా పంపిన త్రిపురాంతక క్షేత్ర మహాశివరాత్రి అన్నదానానికి పంపిన 10రశీదులుగల పుస్తకం వసూలు చేసినా చేయకపోయానా తిరిగి ఆరశీదు పుస్తకం పంపగలరు. ఆడిట్‌కు అవసరం.రశీదుకు సీరియల్ నెంబరు,సంవత్సరం వేయబడింది.కొందరు డబ్బు పంపి రశీదు పుస్తకం పంపనివారు కూడా వున్నారు. వారు కూడా రశీదు పుస్తకం తిరగి మాకార్యాలయానికి పంపగలరు. –సంపాదకులు

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంవేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**
**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తి పేరు:........................................................................................
పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................
శాఖ................................. గోత్రం:............................. నక్షత్రం:.................................
చదువు:.......................................
ఎత్తు:..................................రంగు:............................
ఉద్యోగ వివరాలు:.....................................................జీతం వివరాలు (నెలకు)రూ..................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...............................................................
.............................................................................................................................
పూర్తి చిరునామా:: –..........................................................................................
.............................................................................................................................
ఫోన్:............................. సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేది:.................

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**
**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై**

సంబంధిత వ్యక్తి సంతకం


Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**




# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

2016 సం॥రంలో విడుదలయ్యింది !

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు,
వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక మీ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును.
ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

**యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకోండి.**



యజ్ఞోపవీతం వివాహ బంధం ద్వారా మా వివాహం జరిగింది.

## యజ్ఞోపవీతం వివాహ బంధం రిజిస్ట్రేషన్ వివరాలు

బయోడేటా + మంచి కార్డు సైజు ఫోటో + మీకు కావలసిన అబ్బాయి / అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ ఈ క్రింది కేటగిరిలో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

1) క్లాసిక్ - 90 రోజులు రు. 1050/- చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు+ ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాస పత్రికలో మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

2) క్లాసిక్ ప్లస్ - 120 రోజులు రు. 1550/- చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు+ ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును 4 నెలల పాటు పత్రిక ఉచితంగా పంపబడును.

3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/- లు చెల్లించిన మీ అబ్బాయి / అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించబడును. + 6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ పైకం SBI అకౌంట్ నెం. 30186257961 లేదా సిండికేట్ బ్యాంక్ అకౌంట్ నెం. 36673070001720 కు జమ చేసి yagnopaveetham@gmail.com కు ఫోటో + వివరములు పంపగలరు. లేదా వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచినవారు యజ్ఞోపవీతం మార్కాపురం పేరుతో డి.డి. తీసి యజ్ఞోపవీతం, 8/51, శివాలయం వీధి, మార్కాపురం- 523 316, ప్రకాశం జిల్లా చిరునామాకు పంపగలరు.

[illegible] Despatch Date : every Month 4th
May 2016 YAGNOPAVEETAM [illegible] Postal Licence No. [illegible]

ఓం

"Loka Samastha Sukhino Bhavanthu"

# తెలుగు బ్రాహ్మణ మహాసభ

# TELUGU BRAHMANA MAHASABHA

కంచి శంకర మఠం, 33, ఈశ్వరన్ కోయిల్ వీధి, వెస్ట్ మాంబళం, చెన్నై - 600 033.

Kanchi Sankara Mutt, 33, Eswaran Koil Street, West Mambalam, Chennai - 600 033.

33 TBM

## ఉగాది పురస్కారం

తెలుగు బ్రాహ్మణ మహాసభ సభ్యుల తరుపు

"శ్రీ దుర్ముఖి నామ సంవత్సర ఉగాది మహోత్సవం" సందర్భంగా

**శ్రీ ఒరుగంటి మల్లిక్** గారికి

'సమాజ సేవా రత్న'



[illegible]

*We the members of Telugu Brahmana Mahasabha*
*takes immense pride in honouring*

**Sri. Oruganti Mallik**

*Conferring on him the title*

**"SAMAJA SEVA RATNA"**

*in recognition of his distinctive Service in the field of Journalism and his devotion and dedicated service to Brahmana Samajam*

*His devotion and dedication will inspire a whole new generation of Telugu Brahmins, in their pursuit of value-based, successful and meaningful life.*

| | | |
|---|---|---|
| గోటేటి వెంకటేశ్వరరావు | ఎస్.జయరామన్ | ఆర్. శంకరన్ |
| GOTETI VENKATESWARA RAO | S.JEYARAMAN | R. SANKARAN |
| [illegible] | [illegible] | [illegible] |
| General Secretary | Treasurer | President |

UGADHI PURASKAR - DURMUKHI NAMA SAMVATSARAM - 8TH APRIL 2016

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur

Edited, Printed, Published & Owned by: Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440459986,
Printed at Sai sannidhi offset , 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325. Editor : ORUGANTI MALLIK